DD9 వార్త
తెలుగు దినపత్రిక

www.dd9vaartha.com | సంపుటి : 01 సంచిక : 31 | శనివారం, సెప్టెంబర్ 06, 2025, | పేజీలు - 12 | వెల : 3/-


## భద్రాచలంలో దారుణం పాయిజన్ తాగి ప్రేమజంట ఆత్మహత్య

**భద్రాచలం,సెప్టెంబర్5,(డిడి9 వార్త):** పట్టణంలో శుక్రవారం ఉదయం జరిగిన విషాద ఘటన స్థానికులను కలచివేసింది. పట్టణంలోని కరకట్ట ప్రాంతం సమీపంలోని ఒక లాడ్జిలో ప్రేమజంట పాయిజన్ తీసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించగా, యువకుడిది ఆంధ్ర లోని కుక్కునూరు మండలం రావిగూడెం గ్రామానికి చెందిన రవిగ గుర్తించారు,రవి అక్కడికక్కడే మృతి చెందాడు. యువతిని అత్యవసరంగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించినా, చికిత్స ఫలించక మృతిచెందింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతిచెందిన యువకుడు పేరు రవి (34) కుక్కునూరు మండల వాసి కాగా, అతనికి ఇప్పటికే వివాహం జరిగి ముగ్గురు పిల్లలు ఉన్నట్లు సమాచారం. మరోవైపు మృతిచెందిన యువతి (16) అశ్వాపురం మండలానికి చెందినదని పోలీసులు గుర్తించారు.ఈ సంఘటన భద్రాచలంలో సంచలనం రేపింది. ప్రేమలో విఫలమై ఇద్దరూ ఈ దారుణ నిర్ణయం తీసుకున్నారా? లేక వేరే కారణాలున్నాయా అన్న కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.




## రెండోసారి ముఖ్యమంత్రి
# కావాలనుకుంటున్నా!
### గురుపూజోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్

- తెలంగాణకు నూతన విద్యావిధానం కావాలి
- ఎన్నో సంస్కరణలు తీసుకుని రావాలి
- ప్రపంచ దేశాలతో విద్యలో తెలంగాణ పోటీ పడాలి
- కేజ్రీవాల్ సంస్కరణ వల్లనే మూడోమారు సిఎం అయ్యారు
- గత పాలకులు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేశారు



**హైదరాబాద్,సెప్టెంబర్5:** తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలని,రావాల్సిన అసవరం ఉందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని, విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతిసమస్యను పరిష్కరిస్తున్నానని చెప్పారు. విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరముందని అన్నారు. విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. గత ప్రభుత్వంలో నూతన నియామకాలు లేవని ఆరోపించారు. గొప్ప చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ– మూతపడే పరిస్థితికి వచ్చిందన్నారు. మిగతా 2లో...

## జిఎస్టీ పరిధిలోకి పెట్రోల్,డీజిల్‌లను
# తీసుకు రాలేం

- ఏకరూప పన్ను విధానం మనదేశంలో అసాధ్యం
- కేంద్ర అర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్5:** మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితమైనదని, ఇలాంటి సమయంలో ఒకే పన్ను విధానాన్ని తీసుకురావడం అసాధ్యమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) స్వరూపంలో కేంద్రం తీసుకొచ్చిన సంస్కరణలపై ఆమె మాట్లాడారు. తమ ప్రభుత్వానికి పౌరుల అవసరాలే ప్రథమ ప్రాధాన్యమని, ఆ తర్వాతే ఆదాయం గురించి ఆలోచిస్తామని పేర్కొన్నారు. టారిఫ్‌ల వల్ల ఎగుమతిదారులకు ఎదురయ్యే సమస్యల పరిష్కారంపైనా కేంద్రం దృష్టిపెట్టినట్లు– తెలిపారు. ప్రస్తుతానికి పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చే ప్రతిపాదనేదీ లేదని మరోసారి స్పష్టం చేశారు మిగతా 2లో...



## సిఎం రేవంత్‌తో జర్మన్ ఫార్మా ప్రతినిధుల భేటీ
### తెలంగాణలో మెడికల్ ఈక్విప్‌మెంట్ యూనిట్ ఏర్పాటుకు ఆసక్తి



**హైదరాబాద్,సెప్టెంబర్5:** జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జర్మనీకి చెందిన బెబిగ్ మెడికల్ సీఈవో జార్జ్ చాన్ ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. తెలంగాణలో మెడికల్ ఎక్విప్ మెంట్ ఉత్పత్తి యూనిట్ ను ప్రారంభించడానికి ఆసక్తి చూపుతున్నట్లు జర్మన్ కంపెనీ తెలిపింది. తెలంగాణలో మెడికల్ ఎక్విప్ మెంట్ ఉత్పత్తి యూనిట్‌ను ఏర్పాటు– చేసేందుకు అవసరమైన సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ తెలిపారు..అనువైన స్థలం, ఇతర అంశాలకు సంబంధించి అధ్యయనం చేసి రిపోర్టు అందించాలని అధికారులకు సిఎం ఈ సందర్భంగా సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెడికల్ ఎక్విప్ మెంట్ తో పాటు–, క్యాన్సర్ చికిత్సకు ఉపయోగపడే రేడియేషన్ సెంటర్స్‌ను ఏర్పాటు– చేయాలని కంపెనీ ప్రతినిధులను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# నేడే నిమజ్జనం

- నేటి నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు
- ట్యాం బండ్ పరిసరాల్లో భారీగా బందోబస్తు
- విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు
- ఉదయం ఆరు నుంచి నిమజ్జనం ప్రారంభం
- ప్రధాన రూట్లలో ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగింపు
- చివరి రోజు ఖైరతాబాద్‌కు పోటెత్తిన జనం
- ఖైరతాబాద్ గణపతికి రేవంత్ ప్రత్యేక పూజలు
- 71 ఏళ్లుగా ఉత్సవాల నిర్వహణపై అభినందనలు



**హైదరాబాద్,సెప్టెంబర్5:** వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పక్కాగా ఏర్పాట్లు చేపట్టారు. ట్యాం బండ్ పరిసరాల్లో క్రేన్లు సిద్దంగా ఉన్నాయి. పోలీసులు బందోబస్తు కోసం రంగంలోకి దిగారు మిగతా 2లో...

## పెట్టుబడుల ఆకర్షణకు సహకరించండి
### ప్రధాని మోడీతో లోకేశ్ భేటీ
### ఎపి ప్రాజెక్టులపై మరోమారు చర్చ


2లో

## భారత్‌తో సంబంధాలు దిగజారాయి
### ట్రూత్‌లో ట్రంప్ వెల్లడి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్5:** భారత్– అమెరికా సంబంధాలపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు దిగజారాయనే భావంలో మాట్లాడారు. తాము భారత్, రష్యాలకు దూరమైనట్లే అని వ్యాఖ్యానించారు. షాంఘై సహకార సంస్థ సదస్సులో మోదీ, పుతిన్, జిన్‌పింగ్‌లు కలిసి ఉన్న ఫొటోను షేర్ చేసిన ట్రంప్.. ఆ మూడు దేశాలకు ఉజ్వల భవిష్యత్తు కలిగి ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.



## బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతం



కామారెడ్డి సభకు భారీగా ఏర్పాట్లు
ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంతే సిఎం
పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

2లో

## భూభారతతితో ధరణి దుర్మార్గాలకు పాతరేశాం

- ధరణి బాగోతాలు బయటకు రాకుడదనే దుర్మార్గం
- విఎవో, విఆర్‌వోల రద్దు వెనక అతిపెద్ద కుట్ర
- జీపీవోలకు నియామక పత్రాలు అందించిన సిఎం రేవంత్ రెడ్డి



2లో

## కెసిఆరే సుప్రీం

- ఏడాదన్నరగా తిరోగమన దిశలో పాలన
- కాళేశ్వరంపై విమర్శలతో గోదావరి జలాలు వృధా
- దెబ్బతిన్నరాష్ట్రప్రయోజనాలు, రైతు ప్రయోజనాలు
- లంబన్ బిఆర్‌ఎస్ సమావేశంలో ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్,సెప్టెంబర్5:** బిఆర్‌ఎస్ పార్టీకి కెసిఆరే సుప్రీం అని బిఆర్‌ఎస్ నేత హరీష్ రావు ప్రశంసించారు. లండన్ లో బిఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..

# రెండోసారి ముఖ్యమంత్రి కావాలనుకుంటున్నా!

(మొదటి పేజి తరువాయి)

హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పకళావేదికలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలతో విద్యలో తెలంగాణ పోటీ- పడాలని సీఎం అన్నారు. తెలంగాణకు ఎడ్యుకేషన్ పాలసి కావాలని స్పష్టం చేశారు. ఆ పాలసీ పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని సూచించారు. ఢిల్లీ మాజీ సీఎం కేజీవ్రాల్ మూడో సారి సీఎం కావడానికి కారణం విద్యా రంగంలో ఆయన తెచ్చిన మార్పులే అని గుర్తు చేశారు. తాను కూడా అలా కావాలని అనుకుంటున్నట్లు- సీఎం చెప్పారు. తనకు కూడా రెండో సారి, మూడో సారి సీఎం కావాలని ఉంటుంది అన్నారు. తాను ఫార్మ్ హౌస్‌లో పడుకుని మిమ్మల్ని పని చేయమని చెప్పానని, డీజిల్ మెకానిక్ నేర్చుకుంటే ఉపయోగం ఏంటని, బెంజ్ కార్ల కాలంలో అని సీఎం ప్రశ్నించారు. అంబాసడర్ కారు కావాలంటే ఫార్మ్ హౌస్‌కు వెళ్ళాలని అన్నారు. విద్యార్థుల జీవితాల్లో మార్పులు తీసుకురావాలని యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు ఏర్పాటు- చేశామన్నారు. విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ బారిన పడుతున్నారు. డ్రగ్స్ మహమ్మారి తాలూకా స్థాయికి చేరిందని అన్నారు. దీనిని అరికట్టడానికి ఈగల్ ఫోర్స్ ఏర్పాటు- చేశామని చెప్పారు. అందరం కలసి అద్భుతమైన తెలంగాణను నిర్మిద్దామని పిలుపునిచ్చారు. కేజీ టు- పీజీ అంటే గతంలో ఉన్న ప్రభుత్వానికి మీరు సంపూర్ణ మద్దతు అందించారు. కేజీ 2 పీజీ ఉచిత నిర్బంధ విద్య అందిందా అని సీఎం ప్రశ్నించారు. మారుమూల ప్రాంతాల్లో స్కూల్స్ మూత పడ్డాయో లేదో ఆలోచించాలని అన్నారు. తెలంగాణ నినాదాన్ని, ఉద్యమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్లింది టీచర్‌లని గుర్తు చేశారు. తెలంగాణ సాధనలో క్రియాశీలకంగా వ్యవహరించిన టీచర్‌లు గత పదేళ్లలో ఎన్ని సమస్యలను పరిష్కరించుకున్నారని సీఎం ప్రశ్నించారు. గత పాలకులకు ఉపాధ్యాయుల సమస్యలను ప్రరిష్కరించాలనే ఆలోచన రాలేదు... తమ ప్రభుత్వం వచ్చాకే వారి సమస్యలు పరిష్కారం అయ్యాయని చెప్పారు. ప్రజా ప్రతినిధుల ప్రైవేట్ వర్సిటీ-లు పెట్టు-కొని వ్యాపారం చేశారని, ప్రభుత్వ వర్సిటీల్లో గత ప్రభుత్వం నియామకాలు చేపట్టలేదని విమర్శించారు. ఓయూ మూత పడే పరిస్థితికి వచ్చిందని అన్నారు. గురుపూజోత్సవ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు బోధిస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ల కంటే నాణ్యమైన విద్య



అందిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ఏటా 200 మంది టీచర్లను విదేశాలకు పంపి.. అక్కడి విద్యా విధానం అధ్యయనం చేసేలా ప్రోత్సహిస్తాం. దిల్లీలో కేజీవ్రాల్ రెండోసారి సీఎం కావడానికి ఆయన చేసిన విద్యాభివృద్ధే కారణం. నాకూ స్వార్థం ఉంది. టీ-చర్లు బాగా పని చేస్తే నేనూ రెండోసారి సీఎం అవ్వాలనుకుంటు-న్నా. మీతోపాటే నేనూ కష్టపడతా. నేను ఫామ్ హౌస్‌లో పడుకుంటా.. మళ్లీ సీఎంను చేయండి అని అనట్లేదు. విద్యాభివృద్ధి కోసం టీచర్లు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తా. ఐటీఐలు అప్‌డేట్ చేసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌గా మార్చాం. ఏటీసీలో టాటా కంపెనీ కల్పించిన సదుపాయాలు చూస్తే నాకే మతిపోయింది. 140 కోట్ల మంది జనాభా ఉన్న భారత్.. ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణం సాధించలేదు. దక్షిణ కొరియాలో ఒక్క యూనివర్సిటీకి చెందిన వారే 16 స్వర్ణపతకాలు సాధించారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయండి. వారికి ప్రభుత్వమే అన్ని సదుపాయాలు కల్పిస్తుంది. క్రీడల్లో రాణించిన క్రికెటర్ సిరాజ్, బాక్సర్ నిఖత్ జరీన్ డీఎస్పీ అయ్యారని రేవంత్ తెలిపారు. చాలా చోట్ల కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య అందడం లేదు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయులు క్రియాశీలక పాత్ర పోషించారు. ప్రతి గ్రామానికి జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులే. జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించేలా చేశారు. రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులు తమ సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకున్నారు? నేనూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే ఈ స్థాయికి వచ్చాను. గతంలో గురుపూజోత్సవం ఎప్పుడైనా జరిగిందా..? అందులో సీఎం పాల్గొన్నారా? తెలంగాణ పునర్నిర్మాణంలో టీ-చర్ల సహకారం కావాలి. పిల్లలు ఎక్కువ సమయం టీచర్ల వద్దే ఉంటారు. పిల్లలతో కలిసే టీచర్ల మధ్యాహ్న భోజనం చేయాలి. వర్సిటీలకు వీసీలను నియమించడానికి గత ప్రభుత్వానికి తీరిక లేదు. ప్రస్తుతం ప్రభుత్వం, టీ-చర్ల చొరవతో కొత్తగా 3 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. ప్రైవేట్ స్కూళ్ల టీ-చర్ల కంటే.. ప్రభుత్వ టీచర్లకు నైపుణ్యం ఎక్కువ. వివాదాస్పదమైన విద్యాశాఖ తీసుకోవద్దని నాకు కొందరు సూచించారు. అయినా వినకుండా ఈ శాఖను నా వద్దే ఉంచుకున్నా అని రేవంత్‌రెడ్డి అన్నారు. చాలా మంది ముఖ్యమంత్రులు ఫైనాన్స్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖలను తమ దగ్గర పెట్టు-కుంటారు. కానీ తాను విద్యాశాఖను తన దగ్గర పెట్టు-కున్నట్లు- తెలిపారు. అత్యంత వివాదాస్పద శాఖ విద్యా శాఖ.. అది తనకు వద్దని పలువురు చెప్పారు... కానీ వివాదాస్పదం సంగతి చూద్దామనే తన దగ్గర పెట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి విద్యాశాఖ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమైన శాఖ అని.. అందుకే దానిని తాను పర్యవేక్షిస్తున్నట్లు- చెప్పారు. కొంత మంది అవగాహన రాహిత్యంతో ఈ శాఖకు మంత్రిని పెట్టమని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. విమర్శలకు ఒకటే మాట చెప్తున్నా... ఈ శాఖలో ఉన్న సమస్యల పరిష్కారం కోసమే దీనిని తన దగ్గర పెట్టుకున్నట్లు- స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో గురుపూజోత్సవం జరిగిందా.. ఆ కార్యక్రమానికి అప్పటి ముఖ్యమంత్రి వచ్చారా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మీ లాంటి టీ-చర్‌లు చెప్పిన చదువు నేర్చుకునే ఈ స్థాయికి వచ్చానని ఆయన అన్నారు. ఉపాధ్యాయులను చిన్నచూపు చూసే ఆలోచన ప్రజాప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు ఎక్కువగా ఉన్న, తక్కువగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నారని, దీనికి కారణం అయితే తాను కావాలి లేదంటే ఉపాధ్యాయులు అయ్యి ఉండాలని అన్నారు. ప్రైవేట్ స్కూల్స్‌లో కన్నా ప్రభుత్వ స్కూల్ టీ-చర్‌లు అధికంగా చదువుకున్నవారు.. ఇకపై సర్కార్ స్కూల్స్‌లో పిల్లల నమోదు సంఖ్య పెరగాలని అన్నారు. స్కూల్స్‌లో మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని అందుకే ప్రతి ఏడాది రూ.130 కోట్ల సీఎస్ఆర్ నిధులు పాఠశాలలో క్లీనింగ్‌కు కేటాయించినట్లు- పేర్కొన్నారు. ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు అస్వస్థతకు గురవడం తనకు బాధ కలిగిందని సీఎం అన్నారు.

# పెట్టుబడుల ఆకర్షణకు సహకరించండి

## ప్రధాని మోడీతో లోకేశ్ భేటీ

## ఎపి ప్రాజెక్టులపై మరోమారు చర్చ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్5:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ- శాఖల మంత్రి నారా లోకేష్ ప్రధానమంత్రి నరేంద్రమోదీతో శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. 45 నిమిషాలపాటు ఈ భేటీ- కొనసాగింది. ఈ సందర్భంగా యోగాంధ్ర టేబుల్ బుక్‌ను ఆవిష్కరించారు ప్రధానమంత్రి మోదీ. ఏపీకి కేంద్ర ప్రభుత్వ సాయం, పెండింగ్ ప్రాజెక్టులు, కేంద్ర పథకాల అమలు, తాజా రాజకీయ పరిస్థితులపై ప్రధానితో చర్చించారు లోకేష్. జీఎస్టీ స్లాబ్‌ల హేతుబద్ధీకరణ, సంస్కరణల అమలుపై ప్రధాని మోదీకి లోకేష్ అభినందనలు తెలిపారు. ప్రత్యేకించి విద్యారంగంలో ఉపయోగించే పలు రకాల వస్తువులపై పన్ను తగ్గించినందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు మంత్రి లోకేష్. ఏపీలో



పెట్టు-బడులు, పరిశ్రమల స్థాపన, సింగపూర్‌లో ఏపీ బృందం పర్యటన వివరాలను ప్రధానికి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో సెమీకండక్టర్ యూనిట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు సహకారం అందించాలని ప్రధానిని లోకేశ్ కోరారు. రాష్ట్రంలో ఐటీ-, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల స్థాపనకు చేయూత అందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యాప్రమాణాల మెరుగుదలకు రాష్ట్ర విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేస్తున్నామని.. ఉన్నతవిద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు సహకారం అందించాలని కోరారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 15నెలలుగా కేంద్రం సహకారంతో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తున్నామని చెప్పారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశంలోని కోట్లాది పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించిన ప్రధాని మోదీకి మంత్రి లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో గత కొంతకాలంగా నెలకొన్న వివిధ పరిణామాలను ఆయన వివరించారు. ప్రధాని స్పందిస్తూ.. రాష్ట్రాభివృద్ధికి అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు. యోగాంధ్ర నిర్వహణపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను ఈ సందర్భంగా ప్రధానికి లోకేశ్ బహుకరించారు. మే 17న తన సతీమణి నారా బ్రాహ్మణి, కుమారుడు దేవాంశ్‌లతో మోదీని కలిసిన లోకేశ్.. నాలుగు నెలల వ్యవధిలో మళ్లీ ప్రధానమంత్రిని కలవడం విశేషం.

# జిఎస్టీ పరిధిలోకి పెట్రోల్,డీజిల్‌లను తీసుకు రాలేం

(మొదటి పేజి తరువాయి)

సామాన్యులపై పన్ను భారం తగ్గించేందుకే జీఎస్టీ విధానంలో ఈ సవరణలు చేసినట్లు తెలిపారు. జాతీయ మీడియా సంస్థ 'ఇండియాటు-డే'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నిర్మల ఈ వ్యాఖ్యలు చేశారు. వన్ నేషన్- వన్ ట్యాక్స్ మంచి ఆలోచనే కానీ.. ఆచరణలో అది సాధ్యం కాదు. అభివృద్ధిలో వైవిధ్యాలు ఉన్నప్పుడు ఏకరూప జీఎస్టీ రేటును అమలు చేయడం అన్యాయమవుతుంది. మెర్సిడెస్ బెంజ్ కారు, హవాయి చెప్పులకు ఒకే పన్ను రేటు- విధించగలమా? అని ప్రశ్నించారు. ప్రస్తుతం మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితంగా ఉంది. అభివృద్ధి చెందిన రంగాలు అధిక పన్నులను కట్టగలుగుతాయి. అభివృద్ధి చెందని రంగాలకు అది భారమవుతుంది. ఒకవేళ భారత్ అన్ని రంగాల్లో సంపూర్ణంగా అభివృద్ధి చెందితే అప్పుడు ఒకే పన్ను విధానం సాధ్యమవుతుందని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఈ సందర్భంగా విపక్ష కాంగ్రెస్ పార్టీపై ఆర్థిక మంత్రి విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు జీఎస్టీని గబ్బర్ సింగ్ ట్యాక్స్ అంటూ ఎగతాళి చేసిన వారే.. ఇప్పుడు పన్ను సంస్కరణలు చేయగానే క్రెడిట్ తీసుకునేందుకు ఆరాటపడుతున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో 91శాతం వరకు ఆదాయపు పన్ను విధించిన రోజులు ఉన్నాయని దుయ్యబట్టారు. జీఎస్టీలో సంస్కరణ వల్ల రాష్ట్రాలతో పాటు- కేంద్రానికి కూడా ఆదాయంలో కొంత కోత ఉంటుందని నిర్మలాసీతారామన్ తెలిపారు.

# బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతం

## పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

**హైదరాబాద్,సెప్టెంబర్5:** బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్నట్లు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. కార్యకర్తలను కూడా పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కామారెడ్డిలో బహిరంగ సభ ఏర్పాటుకు సీఎం ఆదేశాలతో సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోనే ముందుకు వెళ్తాం. ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్‌రెడ్డే మళ్లీ సీఎం అవుతారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలుపుకొని వెళ్తున్నాం. క్రమశిక్షణ విషయంలోనూ ఎక్కడా రాజీపడటం లేదు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ నిష్పక్షపాతంగా నిర్వహించాలి. సీబీఐలో కొంత లొసుగులు ఉన్నాయి. అది వాస్తవం అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఈ నెల 15 వ తేదీకి పిసిసి పగ్గాలు చేపట్టి ఏడాది పూర్తి అయిందని, క్రమశిక్షణ విషయంలో కూడా ఎక్కడా రాజీపడలేదని తెలియజేశారు. బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్నామని, కార్యకర్తలను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నామని పేర్కొన్నారు. కాళేశ్వరంపై సిబిఐ విచారణ నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. సిబిఐలో కొంత లొసుగులు ఉన్నాయని అది వాస్తవం అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు వెళతామని, ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్ రెడ్డే మళ్లీ సిఎం అవుతారని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# నేడే నిమజ్జనం

(మొదటి పేజి తరువాయి)

శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 10 గంటల వరకు హైదరాబాద్‌లో నిమజ్జన కార్యక్రమం జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. నగరవాసులు.. పోలీసులకు సహకరించి, ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. నిమజ్జనం కోసం 10 బేబీ పాండ్లు, 8 పోర్టబుల్ వాటర్ ట్యాంక్‌లు, 8 ఎక్స్కవేషన్ పాండ్లను ప్రభుత్వం ఏర్పాటు- చేసింది. నిమజ్జనం సమయం లో కరెంట్ పోకుండా, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ శాఖ పకడ్బందీ చర్యలు చేపట్టింది. 10 అడుగుల కంటే ఎక్కువ ఎత్తున్న విగ్రహాల వెంట ఒక విద్యుత్ శాఖ అధికారి ఉండనున్నారు. వినాయక నిమజ్జనం పోలీసులకు ఛాలెంజింగ్ అని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ అన్నారు. నిమజ్జనం ఏర్పాట్లపై ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ చాలా కీలకమని, అందుకే నెల ముందు నుంచే ఏర్పాట్లు- చేసినట్టు చెప్పారు. ఆర్‌అండ్‌బీ, సమాచారశాఖ, జీహెచ్‌ఎంసీ, ఆర్టీసీ, రవాణా, విద్యుత్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటున్నామని తెలిపారు. శనివారం ఉదయం 6గంటలకు ఖైరతాబాద్ గణేశ్ నిమజ్జనం ప్రారంభమై.. మధ్యాహ్నం 2గంటలకు పూర్తయ్యే అవకాశముంది. నిమజ్జన కార్యక్రమంలో సుమారు 10లక్షల మంది పాల్గొంటారని అంచనా. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు- చేశాం. 3,200 మంది ట్రాఫిక్ పోలీసులు రెండు షిఫ్టుల్లో పనిచేస్తున్నారు. నిమజ్జనంలో పాల్గొనే భక్తులు ప్రజారవాణాను ఎక్కువగా ఉపయోగించు కోవాలని సీపీ తెలిపారు. గణేష్ నిమజ్జనాల కోసం నెల రోజుల ముందునుంచే రూట్ సర్వే చేసి ఆయా విభాగాలకు అవసరమైన సూచనలు ముందుగానే చేశామని తెలిపారు

### ఖైరతాబాద్ గణపతికి రేవంత్ ప్రత్యేక పూజలు

ఖైరతాబాద్ మహాగణపతిని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. స్వామివారికి సీఎం ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 71ఏళ్ల క్రితం గణేశ్ ఉత్సవ



సమితి ఒకే ఒక్క అడుగు గణేశుడిని ప్రతిష్ఠించుకుని ఉత్సవాలను ప్రారంభించింది. దేశంలోనే గణేశ్ ఉత్సవాలకు ఖైరతాబాద్ ప్రసిద్ధి చెందింది. ఒక్కసారి నిర్వహణే కష్టమైన ఈరోజుల్లో ఎన్ని ఇబ్బందులు వచ్చినా వాటిని తట్టు-కుంటూ ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ సమితి ఉత్సవాలను కొనసాగిస్తోంది. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా, ఇప్పుడు సీఎంగా ఈ ఉత్సవాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. రాష్ట్రంలో గణేశ్ మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందించింది. ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో ఎక్కడా సమస్యలు లేకుండా ఉత్సవాలను పూర్తిచేసుకున్నాం. ఉత్సవాలను విజయవంతంగా ముగించిన గణేశ్ ఉత్సవ సమితి సభ్యులను అభినందిస్తున్నా. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఉత్సవ సమితికి అన్ని విధాలుగా సహకారం అందిస్తాం అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# భారత్‌తో సంబంధాలు దిగజారాయి

**(మొదటి పేజి తరువాయి)** భారత్, రష్యాలను చైనాకు కోల్పోయినట్లు- కనిపిస్తోంది. ఆ మూడు దేశాలకు ఉజ్వల, సుసంపన్నమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నానని ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో వ్యంగ్యంగా పోస్టు పెట్టారు. ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలపై ట్రంప్ విరుచుకుపడుతున్న వేళ.. తియాన్‌జిన్ వేదికగా జరిగిన ఎస్‌సీవో సదస్సులో రష్యా, చైనా, భారత్ అధినేతలు ఒకే వేదికపై కనిపించారు. అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లపై చర్చించిన వీరు.. తామంతా ఏకతాటిపై ఉన్నట్లు- సంకేతాలిచ్చారు. వీరి సమావేశంపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరిగింది.

# భూభారతితో ధరణి దుర్మార్గాలకు పాతరేశాం

## జీపీవోలకు నియామక పత్రాలు అందించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,సెప్టెంబర్5 :** ధరణి వివరాలు ప్రజలకు తెలియకూడదని గత ప్రభుత్వం వీఆర్వో, వీఆర్ఏలను తొలగించిందని సిఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే ధరణి తప్పులను భూభారతితో సరిచేశామని అన్నారు. లేకు ంటే వారి దుర్మార్గాలు తెలిసేవి కావని అన్నారు. ధన, భూదాహంతో భూమిని చెరబట్టాలని ధరణి తీసుకొచ్చారు. వారి దోపిడీకి అడ్డుగా ఉన్నారని వీఆర్వో, వీఆర్ఏలను తొలగించారు. నిజానికి తెలంగాణలో అన్ని పోరాటాలు భూమి చుట్టూనే తిరిగాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొమురంభీమ్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, రావి నారాయణరెడ్డి తదితరులు భూమి కోసమే పోరాడారని తెలిపారు. భూమికి, తెలంగాణ ప్రజలకు మధ్య ఉన్న బంధం.. తల్లీబిడ్డకు ఉన్న సంబంధమన్న ఆయన.. భూమిని ఆక్రమించుకోవాలని చూసిన వారిని తెలంగాణ ప్రజలు తరిమికొట్టారన్నారు. గ్రామ పరిపాలన అధికారు లకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సీఎం చేతులమీదుగా జీపీవోలకు నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమంలో రెవెన్యూ సిబ్బంది ఉవ్వెత్తున పాల్గొన్నారని అన్నారు. రాష్ట్ర సాధనలో రెవెన్యూశాఖ సిబ్బంది కీలకపాత్ర పోషించారని చెప్పారు. ఉద్యమంలో పాల్గొన్న సిబ్బందికి గత సీఎం మేలు చేస్తారని అందరూ ఆశించారని, కానీ ఆరోపణలు తట్టుకోలేక సిబ్బంది ఆత్మహత్య చేసుకున్నా గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు.

# కెసిఆరే సుప్రీం

(మొదటి పేజి తరువాయి)

మేడిగడ్డ 3 పిల్లర్లు కుంగితే రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాదిన్నర నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఆ సమయంలో బాహుబలి మోటార్లతో నీటిని ఎత్తిపోసుకోవచ్చు అని తెలియజేశారు. హైడ్రాతో హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని ఎన్నారైలు పెట్టుబడులు పెట్టడం లేదని హరీష్ రావు విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల ప్రయోజనాలు దెబ్బ తినే విధంగా రాజకీయాలు చేయకూడదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేయడంపై దృష్టి సాధించకుండా గూగుల్ ప్రచారంపై దృష్టిపెట్టడం దురదృష్టకరమని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించిందని తెలిపారు. పాలకులే నెగెటివ్ మైండ్ సెట్‌తో ఉంటే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. లండన్ పర్యటనలో భాగంగా మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించింది. ఒకప్పుడు బెంగాల్ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది అనే నానుడి ఉండేది. కానీ కేసీఆర్ పాలనతో 'తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది' అనే కాడికి తెచ్చాం. గత 10 ఏండ్లలో తలసరి ఆదాయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రగామిగా ఉంది. తలసరి విద్యుత్ వినియోగంలో కూడా దేశంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. జీఎస్‌డీపీ గ్రోత్‌లో తెలంగాణకు దరిదాపులో కూడా ఏ రాష్ట్రం లేదు. నల్లా ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని కేసీఆర్ అందించారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం .



**వెంకటాపురం సెప్టెంబర్ 5(డిడి9 వార్త)** మండలంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజల శ్రేయస్సు కోసం అనేక నిత్యవసర వస్తువులు సిమెంటు టీవీ ఇన్సూరెన్స్ మెడిసిన్ తదితర వస్తువులు జిఎస్టి శతాన్ని చాలావరకు తగ్గించి ప్రజలు సంతోషంగా జీవించే విధంగా తీసుకున్న నిర్ణయానికి మద్దతుగా శుక్రవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద వెంకటాపురం మండల అధ్యక్షులు రామెల్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో మోడీ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బొల్లె సునీల్ మండల ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ కుమార్ మండల ఉపాధ్యక్షులు తోట సతీష్ ట్రెజరర్ చిట్టెం ఈశ్వరరావు మండల కార్యదర్శి నోముల శ్రీ కిషన్ మండల సెక్రెటరీ కోకిల శ్రీను మహిళా మోర్చా అంకాదుర్గ రామెల్ల రాజు కుంజ నరేంద్ర నవీను కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి, ప్రత్యేక శ్రద్ధ గిరిజన విద్యాలయాల బలోపేతానికి ఉపకరిస్తుందని ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి రాహుల్ ఐఏఎస్.











**భద్రాచలం సెప్టెంబర్ 5 (డిడి9 వార్త)** ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, గిరిజన విద్యార్థినీ విద్యార్థులను మట్టిలో మాణిక్యాలను వెలికి తీసే గురుతర బాధ్యత మీపై ఉందని, మీరిచ్చే సలహాలు, సూచనలు, మీ యొక్క ప్రత్యేక శ్రద్ధ గిరిజన విద్యాలయాల బలోపేతానికి ఉపకరిస్తుందని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గిరిజన భవన్లో నిర్వహించిన గురుపూజోత్సవ వేడుకలో పిఓ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి, రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యకు సంబంధించిన అంశాలను కవిత రూపంలో తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నా వంశం అమ్మమ్మ తాతయ్య,తన తల్లిదండ్రులు ఇరువురు ఉపాధ్యాయులేనని, మా సొంత అక్క లెక్చరర్ మరియు నాసాధర్మచారిని ఉపాధ్యాయురాలేనని పూర్తిగా ఉపాధ్యాయ వృత్తిపై చిన్ననాటి నుంచే తనకు పూర్తి అవగాహన ఉందని అన్నారు. గతంలో ట్రైనింగ్ పిరియడ్ సమయంలో విద్య, వైద్యంపై పరిశీలన చేయడం జరిగిందని, తాను జాయింట్ కలెక్టర్ గా ఉన్న సమయంలో పలుచోట్ల విద్యా ప్రగతికి సంబంధించి ప్రయోగాలు కూడా చేశానని తెలిపారు. ఐటీడీఏ పీవో గా పని చేస్తే, అనేక అంశాలు తెలుసుకునే అవకాశం ఉందని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, జిపిఎస్ పాఠశాలల్లో గురుకుల కాలేజీలను కలిపి 35వేల మంది పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారని, గిరిజన విద్య బలోపేతం కావడానికి మీ అందరి సహకారంతోటే ఏ ప్రోగ్రాం చేసిన అది మీ ద్వారానే పోవాలి అది తప్పనిసరిగా పిల్లలకు అందే విధంగా ఉద్దీపకం ప్రవేశపెట్టడం జరిగిందని దాని ద్వారా మంచి రిజల్ట్స్ వచ్చాయని,ప్రాథమిక విద్యలో పునాది గట్టిగా పడితేనే అది హై స్కూల్ లెవెల్లో గాని పై చదువులో కూడా తీసుకెళ్లేది ప్రైమరీ ఎడ్యుకేషన్ కాబట్టి అది మనం బాగు చేసుకుంటే మనకు మంచి రిజల్ట్ వస్తాయని ఉద్దేశంతో క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్పిస్తే మన పిల్లలకు కూడా మంచిగా ఉంటుందని అన్నారు. హై స్కూల్ లెవెల్ లో చదివే విద్యార్థులకు విద్య అనేది బలోపేతం అవుతుందని అది దృష్టిలో పెట్టుకొని ఇటువంటి కార్యక్రమాలు చేయడం జరిగిందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో నమ్మకముతో బడులకు పంపిస్తారని, అక్కడున్న టీచర్స్, సిబ్బంది వారిని తమ సొంత పిల్లల వలె కంటికి రెప్పలా కాపాడుతూ చూసుకోవాలని అన్నారు.పదవ తరగతి నూటికి నూరు శాతం పరీక్షా ఫలితాలు సాధించిన ఆయా పాఠశాలల హెడ్మాస్టర్ లను, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఉత్తమ టీచర్లుగా ఎంపికైన వారికి పురస్కారాలు అందజేశారు. అదేవిధంగా టీచర్స్ డే సందర్భంగా ఉద్దీపకం టు రూపకల్పనలో సహాయ సహకారాలు వార్డెన్లకు ప్రత్యేకంగా పురస్కారాలను అందజేశారు. బిఈడి కళాశాల మరియు డి ఈ డి కళాశాలలో 100% ర్యాంకులు సాధించినందుకు లెక్చరర్లకు మెమొంటో శాలువాలతో సత్కరించారు. రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో టీచర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహణ.బాలయోగికి ఉత్తమ లెక్చరర్ అవార్డు.ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం తోటమల్ల బాలయోగికి ఉత్తమ లెక్చరర్ పురస్కారాన్ని అందజేసింది.

స్థానిక టీఎస్ టూరిజం కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు బాలయోగిని రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీమతి వరలక్ష్మి గారి ఆధ్వర్యంలో రోటరీ కార్యవర్గం ఘనంగా సన్మానించింది. బాలయోగి ప్రస్తుతం భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో హిస్టరీ లెక్చరర్ గా పనిచేస్తున్నారు. గతంలో చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 10 ఏళ్ల పాటు హిస్టరీ / సివిక్స్ లెక్చరర్ గా, భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 5 ఏళ్ల పాటు హిస్టరీ లెక్చరర్ గా, భద్రాచలం మదర్ థెరిస్సా డిగ్రీ కళాశాలలో ఐదేళ్లపాటు లెక్చరర్ గా, ప్రిన్సిపాల్ గా పని చేశారు. దాదాపు పాతికేళ్ల పాటు విద్యారంగంలో విశిష్టమైన సేవలు అందించినందుకు గాను తోటమల్ల బాలయోగికి ఈ పురస్కారం లభించింది. తన అపార అనుభవంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు విద్యాలయాల ప్రగతికి కూడా బాలయోగి విశేషమైన సేవలు అందించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల నుండి చిలకమారి శ్రీనివాసరావు గారు, జి. పద్మజ గారు, రథిగడప రామదేవి గారు, లవుడియా సింధు గారు, కె. వి. వి. ఎస్. మూర్తి గారు, ఎన్. పవన్ కుమార్ గారు, రోటరీన్ అవుటూరి శ్రీనివాసరెడ్డి గారు, తొటపల్లి వెంకట బాలయోగి గారు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అలాగే ప్రైవేట్ పాఠశాలల నుండి కె. నాగమణి గారు, ఉమా మహేశ్వరి గారు, యు. వెంకటేశ్వరరావు గారు, ఆర్. రేవతి గారు, మోతుకూరి సుధాకర్ గారు, కె. మంగా తాయారు గారు, లింగం హిందు ప్రియా గారు, కొళ్ళు సరిత గారు, టీ. చంద్రశేఖర్ రాజు గారు ఉపాధ్యాయులను సత్కరించారుఈ కార్యక్రమానికి ప్రెసిడెంట్ శ్రీమతి వి. వరలక్ష్మి గారు, ఇమెడియట్ పాస్ట్ ప్రెసిడెంట్ శ్రీ దారా బాలాజీ రావు గారు,అసిస్టెంట్ గవర్నర్ శ్రీమతి పి. శ్రీమహాలక్ష్మి గారు, ప్రోగ్రాం చైర్మన్ రోటరీన్ పలివెల రవి కుమార్ గారు, ప్రెసిడెంట్ ఎలెక్ట్ అజీమ్ గారు, సెక్రటరీ %జూ% పి. బాల శ్రీ కృష్ణ మహేంద్ర గారు, కోశాధికారి పి. హరి ప్రసన్న కుమార్ గారు నాయకత్వం వహించారు.

# చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం.

### అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సీఐ ముత్యం రమేష్

**ములుగు జిల్లా వెంకటాపురం సెప్టెంబరు 5 ( డిడి 9 వార్త)**
ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని శివాలయం వీధిలో గల వరసిద్ధి విఘ్నేశ్వర స్వామి వారి మండపం వద్ద శుక్రవారం మధ్యాహ్నం శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన వితరణ కార్యక్రమం స్థానిక సీఐ ముత్యం రమేష్ గారు మరియు స్థానిక ఎస్సై కొప్పుల తిరుపతిరావు గారి చేతులమీదుగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి భారీగా భక్తులు తరలివచ్చి స్వామివారి



తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు



మరియు చత్రపతి శివాజీ యూత్ సభ్యులు పాల్గొన్నారు

# ఘనంగా గురుపూజోత్సవం.

**- విద్యార్థులను తీర్చిదిద్దే క్రమంలో ఉపాధ్యాయుల త్యాగాలు వెలకట్టలేనివి - శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు**

**భద్రాచలం సెప్టెంబర్ 5 (డిడి 9 వార్త)**
నేడు ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ గారి జయంతిని పురస్కరించుకొని గురుపూజోత్సవ వేడుకలు మండల విద్యావనరుల కేంద్రం, భద్రాచలం మండలం నందు మండల విద్యాశాఖ అధికారి %ు%. రమ గారి అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గౌరవ భద్రాచల శాసనసభ్యులు శ్రీ %ణతీ% తెల్ల%శీ% వెంకట్రావు మాట్లాడుతూ పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తికి వన్నె తీసుకు వచ్చిన మహనీయుడు సర్వేపల్లి అని కొనియాడారు. సాధారణ ఉపాధ్యాయుని స్థానం నుండి అత్యున్నతమైనటువంటి రాష్ట్రపతి స్థాయి వరకు ఎదిగిన మహనీయుడు సర్వేపల్లి అని ఉపాధ్యాయులందరూ వీరిని ఆదర్శంగా తీసుకుని విద్యాభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశారు. తను డాక్టర్ గా ఉన్నత స్థితిలోకి రావడానికి తనకు చిన్ననాటి నుండి చదువు చెప్పిన ఉపాధ్యాయులని గుర్తుచేసుకొని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశిష్ఠ అతిథిగా పాల్గొన్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి నారాయణ గారు మాట్లాడుతూ గురువును మించిన దైవం లేదని, తల్లిదండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయులు మాత్రమే జ్ఞానాన్ని ఇవ్వగలిగిన స్థాయి కలిగిన వారని



కొనియాడారు. భద్రాచలం మండలం విద్యాభివృద్ధిలో ముందు ఉంచడానికి ప్రయత్నిస్తున్న మండల విద్యాశాఖ అధికారి రమ గారి యొక్క సేవలను కొనియాడారు. మండల విద్యాశాఖ అధికారి రమ మాట్లాడుతూ భద్రాచలం మండలం అన్ని విద్యాపరమైన విషయాలలో ముందు ఉంచడానికి ప్రయత్నం చేస్తున్నామని అభివృద్ధికి సహకరిస్తున్న గౌరవ శాసనసభ్యులు మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో పనిచేయడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే భద్రాచలం మండలాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించబడిన ఏడుగురు ఉపాధ్యాయులు శ్రీమతి బి.రమాదేవి, శ్రీ కె. పాపయ్య, శ్రీ ఏ. బ్రహ్మేశ్వర రావు, శ్రీ కె. కరుణ్



కుమార్, శ్రీ టి, ఏడుకొండలు, శ్రీ కె వి ఎస్ మూర్తి, శ్రీ జి జాన్సన్. లను గౌరవ శాసనసభ్యులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల విద్యాశాఖ అధికారి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పద్మజ, శ్రీనివాసరావు, %ూఖఖీ% జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్ కుమార్ , %ూ=ఖ% రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ధనుకొండ శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు మేరి శ్రీ గారు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కాంతారావు గారు, శ్రీనివాస్ రావు గారు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండలంలోని ఉపాధ్యాయులు, సీసీఓ బేబీ కుమారి, సిఆర్పిలు రామకృష్ణ,గోపి గార్లు పాల్గొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాతోను మరియు షీల్డ్ తోను ఘనంగా సత్కరించడం జరిగింది.

# ప్రయివేటు లాడ్జిలో ఇద్దరు ఆత్మహత్యాయత్నం

### -చికిత్స పొందుతూ మృతి

**భద్రాచలం, సెప్టెంబరు 5 (డిడి 9 వార్త):**
భద్రాచలం పట్టణంలో ఓ ప్రయివేటు లాడ్జిలో ఇద్దరు ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా ఇద్దరు చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.ఏపీలోని ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం రావిగూడెంకు చెందిన రవి(36), మైనర్ బాలికతో కలిసి భద్రాచలంలోని గోదావరి స్నానఘట్టాల వద్ద ఉన్న ఓ ప్రయివేటు లాడ్జిలో అద్దెకు దిగారు. రాత్రంతా గదిలో ఉన్న వారు శుక్రవారం వారి వెంట తెచ్చుకున్న పురుగుమందును సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఇది గమనించిన సిబ్బంది వారిని చికిత్స నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి



తరలించగా అప్పటికే రవి మృతిచెందినట్లు, మైనర్ బాలిక చికిత్స పొందుతూ మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఇదిలా ఉండగా లాడ్జిలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వీరి ఇద్దరి మధ్య చిగురించిన ప్రేమ కారణమని ఎవరికీ తెలియకుండా లాడ్జికి వచ్చి ఈ సంఘటనకు పాల్పడినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా మృతుడు రవిపై మైనర్ బాలిక తండ్రి గతంలోనే పోక్సో కేసు పెట్టినట్లు తెలిసింది. అయినా అతని పద్ధతి మార్చుకోకుండా మైనర్ బాలికను భద్రాచలం లాడ్జికి తీసుకువచ్చి ఈ సంఘటనకు పాల్పడినట్లు తెలిసింది. రవికి గతంలోనే వివాహం జరిగి ముగ్గురు పిల్లలు ఉన్నారని తెలిసింది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్చురీ తరలించగా అక్కడ ఇరువర్గాల కుటుంబాల మధ్య మనస్పర్థలు బహిర్గతమై గొడవకు దారితీశాయి. పోలీసులు ఇరుకుటుంబాలకు సర్ధిచెప్పడంతో సమస్య సద్దుమణిగింది. ఈ సంఘటనపై సీఐ నాగరాజు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రోడ్డు నిర్మాణానికి రూ.100 కోట్ల కేటాయించాలి

**- సిపిఎం మండల కార్యదర్శి గ్యానం వాసు**
**- యాకన్న గూడెం నుంచి -వెంకటాపురం వరకు సిపిఐ(ఎం ) పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర**
**- జయప్రదం చేయాలని పిలుపు**

**వెంకటాపురం,సెప్టెంబర్ 5, ( డిడి9 వార్త )**
దరిద్రంగా తయారైన భద్రాచలం వెంకటాపురం ప్రధాన రహదారిపై ఏకన్నగూడెం నుంచి వెంకటాపురం వరకురూ. 100 కోట్లు కేటాయించి నిర్మాణ పనులు చేపట్టాలని మనం చేస్తూ నేడు రేపు మండల కేంద్రంలో సిపిఐఎం ఆధ్వర్యంలో పాదయాత్రలు చేయనున్నట్లు ఈ పాదయాత్రలకు రాజకీయాలకు




అతీతంగా పార్టీ నాయకులు పాల్గొని సహకరించాలని సిపిఎం మండల కార్యదర్శి గ్యానం వాసు కోరారు. శనివారం మండల కేంద్రంలోని యాకన్నగూడెం వద్ద ప్రారంభమైన ఈ పాదయాత్రకు సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ హాజరవుతారన్నారు. యాకన్నగూడెంలో ప్రారంభమైన ఈ పాదయాతత్ర మధ్యాహ్నం కి సూరవేడు చేరుకుంటుందన్నారు. సాయంత్రం ఆలుబాక కు చేరుకుంటుంది. ఆదివారం ఆల్బాక నుండి ప్రారంభమైన పాదయాత్ర సాయంత్రం వెంకటాపురం మండల కేంద్రంలో ముగుస్తుంది. ఈ ముగింపు సభలో మాజీ ఎమ్మెల్యే సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరవుతారు. పాదయాత్ర లో రాజకీయాలకతీతంగా రాజకీయ నాయకులు పాల్గొనాలని కోరారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లపై బండి రమేష్ సమీక్ష



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 5,(డిడి9 వార్త):**
తెలంగాణ రాష్ట్రంలో తొలి పెద్ద పండుగగా జరుపుకునే వినాయక చవితి సందర్భంగా విగ్రహాల నిమజ్జనానికి రాష్ట్ర ప్రభుత్వం అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసిందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ మరియు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ తెలిపారు.రేపు జరగనున్న భారీ



వినాయక విగ్రహాల నిమజ్జనాల నేపథ్యంలో కూకట్పల్లి ఐడియల్ చెరువు వద్ద జరుగుతున్న ఏర్పాట్లను ఆయన ఈరోజు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జన ఏర్పాట్ల తీరును స్థానిక మున్సిపల్ అధికారులతో చర్చించిన రమేష్ గారు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.నిమజ్జన సమయంలో ట్రాఫిక్ నియంత్రణ, భక్తులకు అవసరమైన సౌకర్యాలు, భద్రతా చర్యలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రమేష్ తెలిపారు.కూకట్పల్లి ప్రాంతంలో భారీ సంఖ్యలో జరిగే నిమజ్జనాల దృష్ట్యా ప్రజలు సహకరించి శాంతియుత వాతావరణంలో పండుగను విజయవంతం చేయాలని రమేష్ ప్రజలకు పిలుపునిచ్చారు.

## గణేష్ ఉత్సవాల్లో రాజకీయ రగడ
## మంత్రి కోమటిరెడ్డిని అడ్డుకున్న బీజేపీ నేతలు



నల్లగొండ, సెప్టెంబరు5: నల్లగొండ పాతబస్తీ ఒకటో నంబర్ వినాయకుడి వద్ద శుక్రవారం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రసంగిస్తుండగా బీజేపీ నేతలు అడ్డుకు న్నారు. గణేష్ ఉత్సవాల్లో రాజకీయాలు మాట్లాడటమేంటని బీజేపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంఘటనతో కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య తోపులాట జరిగింది. ఈ క్రమంలో పోలీసు లు జోక్యం చేసుకున్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్‌కి వర్షిత్ రెడ్డిని తరలిస్తుండగా పోలీసులను బీజేపీ కార్యకర్తలు, నేతలు అడ్డుకు న్నారు. దీంతో పోలీసులకు, బీజేపీ నేతలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యం లో వారిని అక్కడి నుంచి పోలీసులు పంపించి వేస్తున్నారు. అన్యాయంగా బీజేపీ నేతలను అరెస్ట్ చేస్తే హెచ్చరించారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహారిస్తున్నారని బీజేపీ నేతలు ధ్వజమెత్తారు.

## దేవుడి దగ్గర రాజకీయాలా



రామగిరి, సెప్టెంబర్ 05 : నల్లగొండ జిల్లా కేంద్రలోని పాతబస్తీ హనుమాన్ నగర్‌లో ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నంబర్-01 వినాయక విగ్రహం వద్ద ఎప్పుడూ లేని విధంగా ఈసారి తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. సాధారణంగా ఈ విగ్రహం వద్ద గణేష్ ఉత్సవ కమిటీ ప్రజా ప్రతినిధులను, వివిధ పార్టీల అధ్యక్షులను, పుర ప్రముఖులను, ఆధ్యాత్మికవేత్తలను వేదికపై ఆహ్వానించి వారితో శాంతి సందేశం ఇప్పించే ఆనవాయితీ కొనసాగుతుంది. అయితే ఈసారి బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డిని వేదిక పైకి పిలవకపోవడం, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రసంగిస్తూ లతీఫ్ సాబ్ గుట్టపై ఘాట్ రోడ్డు పనులు, పలు రాజకీయ విషయాలను ప్రస్తావించడంతో సమస్య ఉత్పన్నమైంది. కోపోద్రిక్తులైన పలువురు నాయకులు, భక్తులు, ప్రజలు గొడవకు దిగడంతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఇదే క్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి సహితం మంత్రి మాట్లాడిన తీరును తప్పుబట్టారు. దీంతో కాంగ్రెస్, బీజేపీ నాయకులకు వాగ్వివాదంతో పాటు తోపులాట జరగడంతో పోలీసులు జోక్యం చేసుకుని నాగం వర్షిత్ రెడ్డిని బలవంతంగా లాక్కెళ్లి పోలీస్ కారులో వేసి తీసుకెళ్లారు. అదే సమయంలో నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తన అనుచరులు, బీఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులతో పెద్ద ఎత్తున రావడంతో పోలీసులు అడ్డుకుని కంచర్లను లోనికి వెళ్లనీయలేదు. బీఆర్ఎస్ నాయకులకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈలోగా పోలీసులు మంత్రిని అక్కడి నుండి పంపించడంతో లోపలికి వెళ్లిన కంచర్ల జరిగిన విషయం తెలుసుకున్నారు. దీంతో పోలీసుల తీరుపై మండిపడ్డారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవుడి దగ్గర రాజకీయాలు కూడదన్నారు. తాము పదేండ్లు అధికారంలో ఉన్నా ఏనాడు ఇటువంటి సంఘటనలు జరగని విషయాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. నాగం వర్షిత్ రెడ్డి పట్ల పోలీసుల ప్రవర్తన ఎవరి మెప్పు కోసమని ప్రశ్నించారు. దగ్గర రాజకీయాలు చేసిన మంత్రి కోమటిరెడ్డి వైఖరిని ఆయన తీవ్రంగా ఖండించారు.

## ముఖ్యమంత్రి మాటలు రైతులను మరింత రెచ్చగొట్టేలా ఉన్నాయి




సూర్యాపేట : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాటలు రైతులను మరింత రెచ్చగొట్టేలా ఉన్నాయని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క రంగం సరిగా లేదు.. సీఎం సమీక్షలు నిర్వహించడమే మరిచాడు అని మండిపడ్డారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. హాస్టళ్లలో పరిస్థితి దయనీయంగా ఉంది. విద్యార్థులకు హాస్టల్ వార్డెన్లు తమ సొంత ఖర్చులతో భోజనం పెట్టించే పరిస్థితి నెలకొంది. కోడిగుడ్లు, కిరాణా దుకాణాలకు బిల్లులు రాక వారి దయ దక్షిణాయాలపై హాస్టల్లో నడుస్తున్నాయి. పొద్దున లేస్తే కేటీఆర్, కేసీఆర్‌ను తిట్టడమే తప్ప శాఖలపై రివ్యూ నిర్వహించే ఆలోచన ముఖ్యమంత్రికి లేదు. రాష్ట్రంలో ఏ ఒక్క రంగం సక్కగా లేదు అని జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రభుత్వాసుపత్రికి వెళితే బయటకు వచ్చేదాకా నమ్మకం లేదు. కరోనా సమయంలో దేశానికే గర్వకారణంగా సేవలందించిన సూర్యాపేట ఏరియా ఆసుపత్రిలో మందులు లేక వైద్యానికి ఇబ్బంది నెలకొన్న పరిస్థితి ఏర్పడింది. వ్యవసాయ రంగం, విద్యారంగం, వైద్యరంగం ఏ ఒక్కరంగం కూడా రాష్ట్రంలో సక్కగా లేదు ఇంత మాత్రం దానికి రివ్యూలు ఎందుకు..? రైతు భరోసా 12 వేల కోట్లకు 6000 కోట్లు మాత్రమే ఇచ్చారు. ముఖ్యమంత్రి, మంత్రులు పోటీలు పడి సంపాదించుకుంటున్నారు అని ఆరోపించారు. రాష్ట్రంలో అన్ని శాఖలు పనిచేయడం లేదని పనిచేసే శాఖ ఏదైనా ఉందంటే అది పోలీస్ శాఖనే. సూర్యాపేట, నల్లగొండ ఎస్పీలు జాగ్రత్తగా పని చేయాలి. ఎస్సై, సీఐలను మీరు కంట్రోల్ చేయాలి తప్ప కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు కాదు. పెద్దాపురం నుంచి మేళ్లచెరువు, డిండి వరకు ఫిర్యాదులు వస్తున్నాయని ప్రతిపక్ష నాయకుల మాటలను ఫార్వర్డ్ చేసిన పోలీస్ స్టేషన్‌కు పిలిపించి బెదిరిస్తున్నారట. పోలీసులు ప్రజల కోసం పనిచేస్తూ బాధ్యతగా వ్యవహరించుకుంటే మంచిది అని జగదీశ్ రెడ్డి హెచ్చరించారు.

## రాజగోపాల్‌రెడ్డిపై టీపీసీసీ చీఫ్ ఆసక్తికర వ్యాఖ్యలు



హైదరాబాద్, సెప్టెంబర్ 5 : మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి వ్యవహారం అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. స్వంత పార్టీ ఎమ్మెల్యే అయి ఉండీకూడా ఏకంగా ముఖ్యమంత్రి మీదే వ్యాఖ్యలు చేశారాయన. తనకు మంత్రి పదవి ఇవ్వాల్సిందేనంటూ రాజగోపాల్ రెడ్డి డిమాండ్ చేస్తూ వస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మీద కూడా రాజగోపాల్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ తనకు మంత్రి పదవి ఇవ్వడం లేదని మండిపడ్డారు. అలాంటి ఎమ్మెల్యే మీద కాంగ్రెస్ పార్టీ ఎలాంటి క్రమశిక్షణా చర్యలు తీసుకుంటుందనేది అందర్నీ ఆకర్షించింది. అటు, తెలంగాణ రాజకీయ వర్గాల్లో కూడా రాజగోపాల్ రెడ్డి మీద ఏమైనా చర్యలుంటాయా.. ఉండవా? అనే చర్చకూడా నడిచింది.. ఇప్పటికీ నడుస్తోంది. తాజాగా రాజగోపాల్ రెడ్డి అంశం మీద టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అన్నదమ్ములిద్దరూ(కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి) ముక్కుసూటిగా మాట్లాడుతారని చెప్పుకొచ్చారు. రాజగోపాల్‌రెడ్డి అంశాన్ని పరిశీలిస్తోందని చెప్పారు. మంత్రి పదవుల విషయంలో జిల్లాను యూనిట్‌గా చూడలేమని, రాష్ట్రాన్ని యూనిట్‌గా చూస్తారని టీపీసీసీ చీఫ్ స్పష్టతనిచ్చారు. ఇక రాజగోపాల్ రెడ్డి అధిష్టానం ఎలాంటి చర్య తీసుకుంటుందనేది తేలాలంటే, మరికొంత కాలం పట్టే అవకాశం ఉంది.

## కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ వనరులను దోచుకుంది: కడియం శ్రీహరి



జనగామ, సెప్టెంబరు5 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిహాట్ కామెంట్స్ చేశారు. కల్వకుంట్ల కుటుంబంలో జరుగుతున్న గొడవలు ఆస్తికి సంబంధించినవేనని ఆరోపించారు.(శుక్రవారం) జనగామ జిల్లాలోని లింగాల గణపురం మండలం నవాబుపేట రిజర్వాయర్ నుంచి సాగునీటిని విడుదల చేశారు. అనంతరం కడియం శ్రీహరి మీడియాతో మాట్లాడారు. పదేళ్ల అధికారంలో కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ వనరులను దోచుకుందని విమర్శించారు. ధరణిని అడ్డుపెట్టుకొని వేల ఎకరాల భూములు కబ్జా చేశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టునుఅడ్డు పెట్టుకొని కేసీఆర్ కుటుంబం వేల కోట్ల రూపాయలు సంపాదించిందని ఆక్షేపించారు. వేల ఎకరాల భూములు, వేలకోట్ల రూపాయలు పంచుకునే క్రమంలో కేసీఆర్ కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు కడియం శ్రీహరి. కేసీఆర్ కుటుంబ గొడవలతో తెలంగాణ ప్రజలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. తాను బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడానికి ప్రధాన కారణం కేసీఆర్ బిడ్డ లిక్కర్ కేసులో ఇన్వాల్వ్ అయినందుకేనని షాకింగ్ కామెంట్స్ చేశారు. కవిత లిక్కర్ కేసులో విచారణను ఎదుర్కోవడం అనేక రోజులు జైల్లో ఉండటం సరైన పద్ధతి కాదని తాను బయటకు వచ్చానని చెప్పుకొచ్చారు. అవినీతి డబ్బులను పంచుకోవడంలో వారి మధ్య జరిగిన గొడవే తప్పా.. మరి ఇంకా ఏం లేదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు.

## పాలకులే నెగెటివ్ మైండ్‌సెట్‌తో ఉంటే అభివృద్ధి ఎలా సాధ్యం



హైదరాబాద్: రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల ప్రయోజనాలు దెబ్బ తినే విధంగా రాజకీయాలు చేయకూడదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేయడంపై దృష్టి సాధించకుండా గూగుల్ ప్రచారంపై దృష్టిపెట్టడం దురదృష్టకరమని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించిందని తెలిపారు. పాలకులే నెగెటివ్ మైండ్ సెట్‌తో ఉంటే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. లండన్ పర్యటనలో భాగంగా మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించింది. ఒకప్పుడు బెంగాల్ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది అనే నానుడి ఉండేది. కానీ కేసీఆర్ పాలనతో 'తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది' అనే కాడికి తెచ్చాం. గత 10 ఏండ్లలో తలసరి ఆదాయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రగామిగా ఉంది. తలసరి విద్యుత్ వినియోగంలో కూడా దేశంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. జీఎస్‌డీపీ గ్రోత్‌లో తెలంగాణకు దరిదాపుల్లో కూడా ఏ రాష్ట్రం లేదు. నల్లా ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని కేసీఆర్ అందించారు. మ్యానిఫెస్టోలో పెట్టుకోకపోయినా ఇంటింటికీ తాగునీరు అందించిన గొప్ప నాయకుడు కేసీఆర్. అసెంబ్లీలో వచ్చే ఎన్నికల నాటికి ప్రతి ఇంటికి నల్ల ద్వార నీళ్లియ్యకపోతే ఓట్లు అడుగను అని చెప్పిన గొప్ప నాయకుడు. మిషన్ భగీరథ కార్యక్రమంతో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించి చూపించారు. తెలంగాణ రాకముందు హైదరాబాద్‌లో పరిశ్రమలకు పవర్ హాలిడేస్ ఇచ్చేవారు. 4 గంటలకు కరెంటు కట్టు ఉండేది. గ్రామీణ ప్రాంతాల్లో 6 గంటల నుంచి 8 గంటల పవర్ కట్ ఉండేది. 60 ఏండ్లలో కాని పనిని కేసీఆర్ ఒక్క సంవత్సరంలో సాధించి 24 గంటల నాణ్యమైన కరెంటును అందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కేసీఆర్ ప్రతీ ఉదయం విద్యుత్‌పై సమీక్ష చేసి, పవర్ కొనుగోలు టైమ్స్‌ని చూసేవారు. తర్వాత మిషన్ భగీరథ ప్రోగ్రెస్ చూసేవారు. అంకితభావంతో పనిచేసేవారు. అందుకే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది. మిషన్ భగీరథను ఆదర్శంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం కూడా మంచినీటి సరఫరా కార్యక్రమాన్ని చేపట్టింది. పదేండ్లయినా కూడా భారతదేశంలో 'హర్ ఘర్ జల్' పూర్తికాలేదు. కానీ తెలంగాణలో మూడేండ్లలోనే మిషన్ భగీరథను పూర్తి చేసుకున్నాం. ఉమ్మడి పాలనలో ఊర్లలోని చెరువులు నిర్లక్ష్యానికి గురయ్యాయి. చెరువుల్లో నీళ్లు బాగుంటే భూగర్భ జలాలు పెరుగుతాయి. వ్యవసాయానికి సాగునీరు, తాగునీరు అందుతాయి. మిషన్ కాకతీయ ద్వారా మూడేండ్లలో దాదాపు 30 వేల చెరువులను పునరుద్ధరించాం. ఈ కార్యక్రమం మొత్తం దేశం దృష్టినే ఆకర్షించింది. దీనిని ఆదర్శం తీసుకుని అమృత సరోవర్ కార్యక్రమాన్ని చేపట్టిన కేంద్రం.. అధ్యయనం చేయడానికి రాష్ట్రానికి అధికారులను పంపించింది. రైతుల కోసం దేశంలోనే నేరుగా నగదు బదిలీ చేసిన ఒకే ఒక కార్యక్రమం రైతుబంధు. తెలంగాణ దేశానికి ఆదర్శం. వాచ్‌మెన్ జాబ్ చేసినా పిల్లని ఇస్తారు. కానీ రైతు అని అంటే పిల్లని ఇచ్చే పరిస్థితి ఉండేది కాదు. వ్యవసాయం అంటే చిన్నచూపు అయింది. అలాంటి పరిస్థితుల నుంచి కేసీఆర్ రైతుబంధు అని ఒక కార్యక్రమం చేపట్టి.. ప్రతి ఏడాది రూ.10 వేలు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేవారు. వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంటు అందించారు. సాగునీటిని అందించాం. తద్వారా వ్యవసాయం లాభసాటిగా మారింది. 2014కి ముందు ఎక్కడ చూసినా ఎకరాకు రూ.2, రూ.3 లక్షలకు మించి ఉండేది కాదు. ఇప్పుడు తెలంగాణలో రూ.30 నుంచి 50 లక్షలకు తక్కువ లేదు. ఈ కార్యక్రమాన్ని కాపీ కొట్టిన కేంద్ర ప్రభుత్వం 'పీఎం కిసాన్' అని చేపట్టింది. విద్యుత్ వినియోగం అయినా, రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అయినా, కార్యక్రమమైనా తెలంగాణ దేశానికి ఆదర్శం.

## ఆడబిడ్డలకు దసరా కానుక రూ.1600 విలువైన ఇందిరమ్మ చీరలు పంచనున్న రేవంత్ సర్కార్




హైదరాబాద్ : తెలంగాణలో దసరా పెద్ద పండుగకాగా.. ఇక బతుకమ్మ వేడుక తెలంగాణకే హైలెట్‌గా నిలుస్తుంది. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఎక్కడెక్కడికో వెళ్లిన వారు సైతం దసరా పండుగకు సొంత ఊళ్లకు చేరుకుంటారు. ఇదిలా చిన్నది, పెద్దది అనే తేడా లేకుండా.. పండుగ పూట కొత్త చీర కట్టుకోవాలని ప్రతి ఆడబిడ్డ ఆశపడుతుంది. అయితే ఆర్థిక పరిస్థితి అనుకూలిస్తే.. కుటుంబం అంతా దసరా పండుగకు కొత్త బట్టలు తీసుకుంటారు. లేదంటే తల్లిదండ్రులు ఊరుకుని పిల్లలకు కొత్త బట్టలు కొంటారు. కానీ పండుగ నాడు ఆడబిడ్డ కొత్త చీర కట్టుకుంటేనే అందం. దీన్ని దృష్టిలో పెట్టుకుని తెలంగాణలో ప్రభుత్వాలు బతుకమ్మ పండగకు ఉచితంగా చీరలు పంపిణీ చేసేవి. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆడబిడ్డలకు బతుకమ్మ సందర్భంగా చీరలు పంచేందుకు రెడీ అయ్యింది. ఈసారి బతుకమ్మ పండుగ సందర్భంగా రేవంత్ సర్కార్ తెలంగాణ ఆడబిడ్డలకు రూ.1600 రూపాయల ఖరీదు చేసే.. రెండు అందమైన చీరలను ఉచితంగా పంచేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద తెలంగాణలోని మహిళలకు వీటిని పంచనుంది. బతుకమ్మ పండుగ సందర్భంగా ఒక్కో మహిళకు రెండు చీరలు పంపిణీ చేయనుంది. ఒక్కో చీర ఖరీదు రూ.800. ఇప్పటికే వీటికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా మహిళలకు బతుకమ్మ చీరల పేరుతో ప్రభుత్వం చీరలు పంపిణీ చేసింది. అయితే ఆ చీరలు చాలా నాసిరకంగా ఉండేవి. దీంతో చాలా మంది వాటిని తీసుకోవడానికి ఇష్టపడేవారు కాదు. ఒకవేళ తీసుకున్నా.. వినియోగించేవారు కాదు. పండుగ కానుక పేరు చెప్పి ఇంత నాసిరకం చీరలు పంపిణీ చేయడం ఎందుకు అనే విమర్శలు కూడా వచ్చాయి.

## గణేశ్ నిమజ్జనాలు హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు లారీలకు నో ఎంట్రీ




హైదరాబాద్ : వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఈ నెల 6వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 7న ఉదయం 10 గంటల వరకు హైదరాబాద్ నగరంలో గణేశ్ విగ్రహాల నిమజ్జనం జరగనుంది. ఈ సందర్భంగా ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు హైదరాబాద్?లోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ప్రతీ ఒక్కరు పోలీసులకు సహకరించి, ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని కోరారు. బాలాపూర్ నుంచి వచ్చే ప్రధాన శోభాయాత్ర చార్మినార్, అబిడ్స్, లిబర్టీ, ట్యాంక్‌బండ్ మీదుగా నెక్లెస్ రోడ్ వైపు వస్తుంది. సికింద్రాబాద్ నుంచి వచ్చే విగ్రహాలు ప్యారడైజ్, ప్యాట్నీ, రాణిగంజ్, కర్బలామైదాన్ నుంచి ట్యాంక్‌బండ్ వద్దకు వస్తాయి. మెహిదీపట్నం, టోలిచౌకీ నుంచి వచ్చేవి ఖైరతాబాద్ మీదుగా నెక్లెస్ రోడ్ చేరుకుంటాయి. ఆసిఫ్‌నగర్, టపాచబుత్ర నుంచి వచ్చే విగ్రహాలకు ఎంజే మార్కెట్‌లోకి మాత్రమే అనుమతి ఉంటుంది. ప్రధాన నిమజ్జన రూట్లలో సాధారణ వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేస్తారు. ఆ జంక్షన్లలో వాహనాలను అనుమతించరు : చాంద్రాయణగుట్ట, సౌత్ ఈస్ట్ జోన్ కేశవగిరి, చంచల్‌గూడ, మూసారాంబాగ్ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు మళ్లింపులు ఉంటాయి. మదీనా, అలియాబాద్, నయాపూల్, ఎంజే మార్కెట్, దరుశ్శిఫా ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను మళ్లిస్తారు. పుత్లిబౌలి, హిమాయత్‌నగర్, శివాజీ బ్రిడ్జ్, వైఎంసీఏ ప్రాంతాల్లో ఆంక్షలు అమలులో ఉంటాయి. అబిడ్స్, లిబర్టీ, ట్యాంక్‌బండ్, ఖైరతాబాద్, బుద్ధభవన్ జంక్షన్లలో వాహనాలను అనుమతించరు. నార్త్ జోన్ : పరడైజ్, పాట్నీ, రాణిగంజ్ ప్రాంతాలలో ట్రాఫిక్?ను మళ్లిస్తారు. లారీలకు నో ఎంట్రీ : నిమజ్జనానికి వచ్చే వాహనాల కోసం కట్టమైసమ్మ దేవాలయం, ఎన్టీఆర్ స్టేడియం, పబ్లిక్ గార్డెన్స్, ఆదర్శనగర్, బుద్ధభవన్ వెనుక, బీఆర్‌కే భవన్, ఖైరతాబాద్ ఎంఎంటీఎస్ స్టేషన్ వద్ద పార్కింగ్ ప్రదేశాలను అధికారులు ఏర్పాటు చేశారు. నిమజ్జనం పూర్తైన తర్వాత లారీలు హైదరాబాద్? నగరంలోకి రాకుండా ఔటర్ రింగ్ రోడ్ మీదుగా మాత్రమే అనుమతిస్తారు. ఈ నెల 6న ఉదయం 8 నుంచి ఈ నెల 7 రాత్రి 11 వరకు సిటీలోకి లారీల ప్రవేశం ఉండదు. రద్దీ టైంలో మెహిదీపట్నం, సికింద్రాబాద్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్, ఉప్పల్, నారాయణగూడ వరకు మాత్రమే ఆర్టీసీ బస్సులకు అనుమతి ఉంది. అంతర్ రాష్ట్ర, జిల్లా బస్సులను చాదర్‌ఘాట్ వైపు మాత్రమే దారి మళ్లిస్తారు. నిమజ్జనం కోసం ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం : ఖైరతాబాద్, ఎంజే మార్కెట్, లిబర్టీ, అబిడ్స్, తెలుగు తల్లి చౌరస్తా, రాణిగంజ్, నెక్లెస్ రోడ్, ట్యాంక్‌బండ్, పీపుల్స్ ప్లాజా జంక్షన్లను దాటకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలి. ఎయిర్ పోర్ట్?కు వెళ్లేవారు పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే లేదా ఔటర్ రింగ్ రోడ్ మాత్రమే ఉపయోగించాలని పోలీసులు తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వెళ్లేవారు బేగంపేట - పారడైజ్ మార్గాన్ని ఎంచుకోవాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిమజ్జనం కోసం 8 పోర్టబుల్ వాటర్ ట్యాంకులు, 10 బేబీ పాండ్లు, 8 ఎక్స్కవేషన్ పాండ్లను ఏర్పాటు చేసింది.

## పంట నష్టం జరిగిన ప్రాంతాల్లో సీఎం తిరగలేదు : మాజీ ఎమ్మెల్యే సురేందర్





హైదరాబాద్ : ఎల్లారెడ్డి నియోజకవర్గానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు విహారయాత్రకు వచ్చినట్టు వచ్చారని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్ విమర్శించారు. పంట నష్టం జరిగిన ప్రాంతాల్లో సీఎం రేవంత్ పర్యటించలేదని ఆయన మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో జాజుల సురేందర్ మీడియాతో మాట్లాడారు. నిన్న కామారెడ్డి జిల్లాలోని ఎలారెడ్డి నియోజకవర్గంలో సీఎం పర్యటించారు. సీఎం పర్యటనతో తమకు ఉపశమనం దొరుకుతుందని ప్రజలు, రైతులు ఆశించారు. సీఎం పర్యటనకు ముందే నాతో సహ బీఆర్ఎస్ నేతలను హౌజ్ అరెస్టు చేశారు. ఇదేనా ప్రజా పాలనా..? వరదలు వచ్చి తొమ్మిది రోజులు గడిచింది. ఎల్లారెడ్డి నియోజవర్గంలో కొండాపూర్‌లో రెండు చెరువులు తెగిపోయి అనేక తండాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. పోచారం డ్యామ్ బ్యాక్ వాటర్ తగ్గిపోయి నష్టం తగ్గింది కానీ ప్రభుత్వం చేసిందేమి లేదు. ఎల్లారెడ్డి నియోజకవర్గానికి సీఎం, మంత్రులు విహార యాత్రకు వచ్చినట్టు వచ్చారు. ఎల్లారెడ్డి నియోజక వర్గం రైతులంటే అంత చులకనా..? ఓ పది లక్షల నష్టం జరిగిన చిన్న బ్రిడ్జిని చూడటానికి సీఎం వచ్చారు. పంట నష్టం జరిగిన ప్రాంతాల్లో సీఎం పర్యటించలేదు. దాదాపు 20 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినా సీఎం సరిగా స్పందించలేదు. కేంద్ర నిధులపైనే సీఎం ఆధారపడ్డారు. ఇక్కడ వరదలు వచ్చి ప్రజలు అల్లాడుతుంటే సీఎం బీహార్ యాత్రలో మునిగి తేలారు. కేసీఆర్ హయాంలో గంటల్లో అధికారులు స్పందించే వారు.. కేసీఆర్ బాధితులకు ఉపశమనం కలిగించేవారు అని జాజుల సురేందర్ తెలిపారు. సీఎం ఫోటోలు దిగేందుకే వచ్చినట్టుంది. సమీక్షలు కాదు సత్వర చర్యలు కావాలి. దాదాపు 18 వేల మంది రైతులు ఎల్లారెడ్డి నియోజకవర్గంలో నష్టపోయారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు లక్ష రూపాయల పరిహారం ఇవ్వాలి. రబీ సీజన్‌లో రైతులకు ఉచిత ఎరువులు ఇవ్వాలి. సీఎం పర్యటనలో కాంగ్రెస్ నేతలు జిందాబాద్‌లు కొడుతున్నారు. సీఎం పరామర్శకు వచ్చారా..? ఏదైనా ప్రోగ్రామ్‌కు వచ్చారా? రైతులంటే రేవంత్ రెడ్డికి అంత నిర్లక్ష్యమా..? యూరియా కోసం లైన్లలో నిలబడ్డ రైతులను సీఎం సినిమా టికెట్లకు నిలబడ్డ వారితో సీఎం పోల్చడం సిగ్గు చేటు. సీఎం రైతులను కించపరిచారు. రైతులకు యూరియా బతుకు దెరువు.. ఇంత తీవ్ర మైన సమస్యపై సీఎం అంత అవమానంగా మాట్లాడుతారా..? రైతులు రేవంత్‌కు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో రైతులు ఓట్లేస్తేనే రేవంత్ అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు అదే రైతులు ఎపుడు ఎన్నికలు వస్తాయా కాంగ్రెస్‌కు గుణపాఠం ఎప్పుడు చెబుదామా అని ఆలోచిస్తున్నారు. రైతులను అపహాస్యం చేస్తే ఎవరైనా మూల్యం చెల్లించుకోవాల్సిందే. వరద బాధితులకు తగిన విధంగా సాయం అందకపోతే రైతులతో కలిసి బీఆర్ఎస్ ఉద్యమిస్తుంది అని జాజుల సురేందర్ హెచ్చరించారు.

# మరోసారి వైసీపీ ఫేక్ ప్రచారం అసలు విషయమిదే

**అమరావతి, సెప్టెంబరు5:** ఏపీ ప్రభుత్వ అద్దె హెలికాప్టర్‌పై వైసీపీ ఫేక్ ప్రచారానికి దిగింది. తప్పుడు ప్రచారంపై చర్యలు తప్పవని ఏపీ ప్రభుత్వ అధికారులు హెచ్చరించారు. అద్దె హెలికాప్టర్‌పై వైసీపీ ఫేక్ ప్రచారంపై ప్రభుత్వ అధికారులు అన్ని విషయాలను కూలంకషంగా వివరించారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వ అధికారులు ఓ ప్రకటన విడుదల చేశారు. ఏపీ ముఖ్యమంత్రికి గతంలో ఉన్న హెలికాప్టర్ స్థానంలోనే వేరే హెలికాప్టర్‌ను అద్దెకు తెప్పిస్తున్నారని వివరించారు ఏపీ ప్రభుత్వ అధికారులు. ఏపీ ప్రభుత్వం కొత్త హెలికాప్టర్ కొనుగోలు చేయలేదని, గతంలో ఎలాగైతే అద్దె చెల్లింపు ద్వారా హెలికాప్టర్ వాడుతున్నారో ఇప్పుడు కూడా అదే విధానాన్ని ఫాలో అవుతున్నారని స్పష్టం చేశారు. అద్దెకు తీసుకునే చాఫర్ మోడల్, కంపెనీ మార్చారు తప్పా.... కొత్తది కొనుగోలు చేయలేదని క్లారిటీ ఇచ్చారు. అయితే ఇప్పుడు అద్దెకు తీసుకునే చాఫర్ గతంలో వాడే దానికంటే కొంచెం అధునాతనమైనదని తెలిపారు ఏపీ ప్రభుత్వ అధికారులు. దీనిలో నేరుగా రాష్ట్రంలోని ఏ ప్రాంతానికి అయినా ప్రయాణం చేయొచ్చని వెల్లడించారు. భద్రత పరంగా కూడా గత హెలికాప్టర్ కంటే కొంచెం మెరుగైనదని చెప్పుకొచ్చారు. గతంలో విజయవాడ నుంచి సుదూర ప్రాంతాలకు, చిట్టచివరి జిల్లాలకు వెళ్లాలంటే.. కొంత



దూరం విమానం, తర్వాత హెలికాప్టర్ వాడే వాళ్లని వివరించారు ఏపీ ప్రభుత్వ అధికారులు. దీని వల్ల అదనంగా ఖర్చు అవ్వడంతో పాటు ఎక్కువ సమయం పట్టేదని వెల్లడించారు. గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి విమానంలో ముందుగా విశాఖపట్నం లేదా తిరుపతి లేదా కడప, కర్నూలు వెళ్లడం...అక్కడ నుంచి హెలికాప్టర్‌లో జిల్లాలకు, నియోజకవర్గాలకు వెళ్లాల్సి వచ్చేదని చెప్పుకొచ్చారు. అయితే ఇప్పుడు అద్దెకు తీసుకువచ్చిన వేరే కంపెనీ హెలికాప్టర్ ద్వారా అమరావతి నుంచి నేరుగా అటు శ్రీకాకుళం, ఇటు చిత్తూరు వరకు ప్రయాణం చేయొచ్చని వివరించారు. దీని వల్ల ప్రభుత్వ కాన్వాయ్‌లు, విమాన ఖర్చులు కూడా మిగులుతాయని తెలిపారు ఏపీ ప్రభుత్వ అధికారులు. ఎక్కడా ట్రాఫిక్ నిలిపివేతలు, బందోబస్తు డ్యూటీలు వంటివి కూడా అవసరం ఉండదని స్పష్టం చేశారు. నేరుగా ఎక్కడ మీటింగ్ ఉంటే అక్కడికే సీఎం అమరావతి నుంచి వెళ్లే అవకాశం ఉండటంతో సమయం కూడా కలిసి వస్తోందని తెలిపారు. భద్రత, ఖర్చు, సౌకర్యంతో పాటు ఇతర అన్ని అంశాలను పరిశీలించి ఈ హెలికాప్టర్‌ను అద్దెకు తీసుకున్నట్లు వివరించారు. అంతిమంగా ఏంటంటే...హెలికాప్టర్ కొత్తది కొనలేదని...అద్దెకు తీసుకునే చాఫర్ మోడల్ మాత్రమే మారిందని వెల్లడించారు. ఈ విషయంలో వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఏపీ ప్రభుత్వ అధికారులు హెచ్చరించారు..

# ఆలయంలో చోరీ నెల రోజుల తర్వాత ఊహించని ఘటన.

**అనంతపురం:** జిల్లాలో అత్యంత అరుదైన సంఘటన చోటుచేసుకుంది. ఓ ఆలయంలో హుండీ ఎత్తుకెళ్లిన దొంగలు దాన్ని తిరిగి తీసుకువచ్చారు. డబ్బులతో సహా ఆలయంలో వదిలేసి వెళ్లారు. బుక్కరాయసముద్రంలోని ముసలమ్మ దేవాలయంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఆ దొంగలు హుండీని ఎందుకు తిరిగి తీసుకువచ్చారో తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. జులై నెల చివర్లో ముసలమ్మ దేవాలయంలో దొంగలు పడ్డారు. డబ్బులు ఉన్న హుండీని ఎత్తుకెళ్లారు. ఆ సమయంలో హుండీలో సుమారు రూ.2లక్షల వరకూ ఉన్నట్లు తెలుస్తోంది.హుండీ చోరీపై పోలీసులకు ఆలయ కమిటీ ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దొంగల కోసం అన్వేషిస్తున్నారు. ఇలాంటి సమయంలో అనుకోని సంఘటన వారికి ఎదురైంది. దొంగతనం జరిగిన నెల రోజుల తర్వాత



దొంగలు ఎవ్వరూ ఊహించని పని చేశారు. రాత్రి ఆలయ ఆవరణలో హుండీని వదిలేసి వెళ్లిపోయారు. మరుసటి రోజు ఉదయం హుండీని గుర్తించారు ఆలయ కమిటీ సభ్యులు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు హుటాహుటిన గుడికి చేరుకున్నారు. పోలీసులు, ఆలయ ధర్మకర్త ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు జరిగింది. హుండీలో రూ.1.86 లక్షలు ఉన్నట్లు తేలింది. దొంగల లేఖగుడిలో చోరీకి పాల్పడ్డ దొంగలు ఆ హుండీలో ఒక లెటర్ కూడా వేశారు. ఆ లేఖలో.. 'హుండీ చోరీ చేసిన తర్వాత మా పిల్లలు అనారోగ్యం పాలయ్యారు. అమ్మవారి ఆగ్రహం కారణంగానే ఇలా జరిగిందని భావిస్తున్నాం. ఆ భయంతోనే డబ్బులు తిరిగి వదిలేస్తున్నాం. మా పిల్లల ఆసుపత్రి ఖర్చులకు కొంత డబ్బు వాడుకున్నాం. క్షమించండి అమ్మా..' అని రాసి ఉంది.

# రాజకీయ లబ్ధి కోసం టార్గెట్ చేస్తారా వైసీపీపై ఉపాధ్యాయ సంఘాల ధ్వజం

**అమరావతి, సెప్టెంబరు5:** వైసీపీ సోషల్ మీడియా హ్యాండిల్స్‌పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల నేతలుతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ దినోత్సవం రోజు తమను కించపరిచేలా ఎక్కడో పొరుగు రాష్ట్రంలో జరిగిన సంఘటన వీడియోలను వైసీపీ నేతలు తప్పుగా పోస్ట్ చేయడంపై ధ్వజమెత్తారు. సమాజ నిర్మాతలైన ఉపాధ్యాయులను ఉపాధ్యాయ దినోత్సవం రోజు అవమానించేలా పోస్ట్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్టీయూ ఏపీ అధ్యక్షుడు సాయి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.దుర్మార్గమైన వైసీపీ పోస్టును ఖండిస్తూ ఉపాధ్యాయుల పట్ల తనకున్న గౌరవాన్ని తెలియజేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ఉపాధ్యాయ సంఘాల నేతలు అభినందనలు తెలిపారు. సమాజ నిర్మాతల




పట్ల ఇంత అగౌరవంగా ప్రవర్తించిన వారు ఏ పార్టీ వారైనా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి సోషల్ మీడియా అకౌంట్‌ల ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపేందుకు ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టాన్ని తాము స్వాగతిస్తున్నట్లు వెల్లడించారు. విద్య నేర్పే గురువుల పట్ల అత్యంత నీచంగా ప్రవర్తించిన వారికి మద్దతు ఇస్తున్న పార్టీలను తుద ముట్టించాలని మందలించారు. ఓటు అనే ఆయుధంతో అలాంటి వారికి మద్దతు ఇస్తున్న వారికి బుద్ధి చెబుతామని ఉపాధ్యాయ సంఘాల నాయకులు హెచ్చరించారు.

# ఉపాధ్యాయులు విద్యార్థులకు నైతిక విలువలు బోధించాలి: పవన్ కల్యాణ్

**అమరావతి, సెప్టెంబరు5:** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ పోస్టు చేశారు. 'శిష్యుల ఉన్నతిలోనే తమ విజయాన్ని చూసుకొని ఉపాధ్యాయులు సంతోషిస్తారు. తల్లితండ్రులతోపాటు విద్యాబుద్ధులు నేర్పే గురువును దైవంతో సమానంగా పూజించే సంస్కృతి మనది. నేడు గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఆచార్యులకు శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. పాఠశాల దశ నుంచే విద్యార్థులకు అకడమిక్ సంబంధిత అంశాలతోపాటు నైతిక విలువలు కూడా నేర్పించాలని ఉపాధ్యాయులను కోరుతున్నాను. ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ నియామకం చేపట్టింది. డీఎస్సీ నియామకంతో విధుల్లోకి రాబోతున్న ఉపాధ్యాయులకు అభినందనలు తెలియచేస్తున్నాను'



అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.పవన్ కల్యాణ్ అల్లూరి జిల్లా పర్యటన రద్దు..అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వ్యాలీ మండలంలో గల మదగడ గిరిజన గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యటన రద్దు అయింది. ప్రభుత్వం పరంగా కార్యక్రమాలు, సమావేశాలతో బిజీగా ఉండటంతో తన పర్యటనను వాయిదా వేసుకున్నారు. మదగడ గిరిజన గ్రామాన్ని శుక్రవారం సందర్శిస్తానని ఇటీవల పవన్ కల్యాణ్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆదివాసీ సంప్రదాయ ఉత్సవం 'బలి పొరోబ్'లో ఆయన పాల్గొనాల్సి ఉంది. బిజీ షెడ్యూల్ కారణంగా తన పర్యటనను రద్దు చేసుకున్నారు. మరోసారి తప్పకుండా ఆ గ్రామానికి వెళ్లి ప్రజలను పవన్ కల్యాణ్ కలుస్తారని జనసేన నేతలు తెలిపారు. ఈ మేరకు జనసేన హై కమాండ్ ఓ ప్రకటన విడదల చేసింది.

# జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో అమరావతి నష్టపోయింది: పీవీఎన్ మాధవ్

**విజయవాడ, సెప్టెంబరు5:** జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో అమరావతి రాజధాని ప్రాంతం బాగా దెబ్బతిన్నదని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో అమరావతి రాజధాని ప్రాంతం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతోందని ఉద్ఘాటించారు. అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధి చెందుతుందని నొక్కిచెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతిలో వేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయని వివరించారు. త్వరలోనే ఏపీ అన్ని విధాలా అభివృద్ధి చెందడం అందరూ చూస్తారని చెప్పుకొచ్చారు. ప్రజలు కూడా ఆలోచనలు చేయాలని సూచించారు. అరాచక పాలన కావాలా.. అభివృద్ధి పాలన కావాలా అనే చర్చ పెట్టాలని కోరారు. ఎవరి హయాంలో ఈ దేశానికి, రాష్ట్రానికి మంచి జరిగిందో మీరే ఆలోచించాలని సూచించారు. ఆత్మ నిర్భర్ భారత్ కోసం అందరం కలిసి అడుగులు వేద్దామని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్.ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటున్నార(శుక్రవారం) కృష్ణలంక సత్యంగారి హోటల్ సెంటర్‌లో చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాధవ్ పాల్గొన్నారు. స్థానికంగా ఉన్న పలు సమస్యలను మాధవ్ దృష్టికి ప్రజలు



తీసుకువచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పని తీరుపై తమ సమస్యలను తెలుసుకునేందుకు తాము చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటున్నామని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్ప్రధాని మోదీ ప్రజల మనిషి..'ఆయా ప్రాంతాల్లో ఉన్న సమస్యలు, అక్కడి విశిష్టతను గుర్తించి వాటిని కాపాడేందుకు చర్యలు తీసుకుంటాం. టీ తాగుతూ... ప్రజల ఆలోచనలు, కూటమి ప్రభుత్వం ఏం చేస్తే బాగుంటుందనే అభిప్రాయాలను తెలుసుకుంటున్నాం. భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు చేస్తే ప్రజలకు మంచి అవకాశం ఉంటుంది. జీఎస్టీ పన్నులు తగ్గించి పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉపశమనం కలిగించారు. నిత్యావసర వస్తువుల ధరలు బాగా తగ్గడం ద్వారా ప్రజలకు కొనుగోలు శక్తి పెరుగుతుంది. సిగరేట్, గుట్కా వంటి మత్తుపదార్థాలకు, లగ్జరీ కార్లకు మాత్రం నలభై శాతం పన్ను పెంచారు. ప్రధాని మోదీ ప్రజల మనిషి... ప్రజల మేలు కోసం ఎప్పుడూ ఆలోచనలు చేస్తారు. గత ఏడాది ఏపీకి పది లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. జాతీయ రహదారుల కనెక్టివిటీ, రైలు మార్గాల పెంపుతో ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది. విజయవాడ, గుంటూరు, తెనాలి, అమరావతిలను కలుపుతూ ఓఆర్ఆర్ నిర్మాణం జరుగుతోంది. అన్ని రకాల పరిశ్రమలు ఏపీలో ఏర్పాటు అవుతున్నాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడం ద్వారా ప్రజల ఆదాయ వనరులు పెరుగుతున్నాయి. 75 వసంతాల స్వాతంత్ర్య కాలంలో ఎంతో పురోగతి సాధించాం. వచ్చే పాతికేళ్లల్లో ప్రపంచంలో మన భారతదేశం మొదటి స్థానంలో ఉండాలనేది మన లక్ష్యం. మన ప్రాంతాల్లో తయారయ్యే ఉత్పత్తులను కొనుగోలు చేయాలి. మళ్లీ దేశ వ్యాప్తంగా స్వదేశీ ఉద్యమం కావాలి' అని పీవీఎన్ మాధవ్ సూచించారు.

# జగన్ అసెంబ్లీకి రాకపోతే పులివెందులకు బై ఎలక్షన్ ఖాయం:రఘురామ



**పశ్చిమగోదావరి, సెప్టెంబరు5 :** ప్రతిపక్ష హోదా అడుగుతున్న వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘు రామ కృష్ణరాజు హాట్ కామెంట్స్ చేశారు. జగన్ చంటి పిల్లాడని.. చందమామా కోసం మారాం చేసినట్లుగా ఆయన చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. జగన్ 60 రోజులు అసెంబ్లీ సమావేశాలకు రాకపోతే ఆటోమేటిక్‌గా డిస్క్వాలిఫై అయిపోతారని ఎద్దేవా చేశారు రఘు రామఈసారి జరిగే అసెంబ్లీ సమావేశాలకు జగన్ రాకపోతే పులివెందుల అసెంబ్లీకి బై ఎలక్షన్ వచ్చే అవకాశం ఉండవచ్చని చెప్పుకొచ్చారు. శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లాలో రఘురామ పర్యటించారు. ఈ సందర్భంగా రఘురామ మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యేలు శాసనసభా సమావేశాలను బహిష్కరిస్తే ఆ పదవికి అర్హత లేనట్లుగానే భావించాలని పేర్కొన్నారు.వయసులో పెద్దవాడిగా, శాసనసభా ఉపసభాపతిగా సమావేశాలకు జగన్ రావాలని కోరుతున్నానని అన్నారు. ఈసారి జరిగే అసెంబ్లీ సమావేశాలకు రావడానికి జగన్ సిద్ధమా అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సవాల్ విసిరారని.. ఆ సవాల్‌ను జగన్ స్వీకరించాలని సూచించారు. వైసీపీ గెలిచిన 11 స్థానాలకు కూడా బై ఎలక్షన్ వచ్చే అవకాశాలు ఉన్నాయని రఘు రామ కృష్ణరాజు పేర్కొన్నారు

# ఈ నెల 18 నుంచి ఏపీ అసెంబ్లీ, గవర్నర్ గెజిట్ నోటిఫికేషన్




**అమరావతి, సెప్టెంబర్ 5 :** ఈ నెల 18వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు జరుగబోతున్నాయి. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాలు18వ తేదీ ఉదయం 9 గంటలకు, కౌన్సిల్ సమావేశాలు ఉదయం 10 గంటలకు మొదలవుతాయి. మొదటి రోజు సమావేశం అనంతరం రెండు సభల బిఏసి సమావేశాలు జరుగుతాయి. ఆ రోజు సమావేశాల ఏజెండా, ఎన్ని రోజులు సభలు జరగాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుంటారు.ఈ సారి కూడా అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాబోమని ఇప్పటికే వైసీపీ అధినేత జగన్ చెప్పారు. అయితే, వరుసగా 60 అసెంబ్లీ పని దినాలు హాజరుకానిపక్షంలో అనర్హత వేటు పడుతుందని ఇప్పటికే డిప్యూటి స్పీకర్ రఘురామకృష్ణంరాజు వైసీపీ నేతల్ని హెచ్చరించారు.

# సెప్టెంబర్ 6న తిరుమలలో అనంత పద్మనాభ వ్రతం

**తిరుమల :** ఉదయం 6 గంటలకు శ్రీవారి సుదర్శన చక్రత్తాళ్వారును ఆలయం నుంచి ఊరేగింపుగా శ్రీ భూవరాహస్వామి ఆలయం పక్కనున్న స్వామివారి పుష్కరిణి వద్దకు తీసుకువెళ్లి అర్చకులు ఆగమొక్తంగా పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆలయ అధికారులు వివరించారు. అనంతరం శ్రీవారి సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్వామి పుష్కరిణిలో అభిషేకాదులు నిర్వహించి తిరిగి ఆలయానికి వేంచేపు చేస్తారన్నారు. అనంతపద్మనాభస్వామివారి అవతారంలో ఉన్న



శ్రీమహావిష్ణువును ప్రార్థిస్తూ గృహస్థులు సౌభాగ్యంకోసం ఈ వ్రతాన్ని ఆచరిస్తారని తెలిపారు. ప్రతి ఏటా ఈ పర్వదినాన దేశవ్యాప్తంగా ఉన్న 108 శ్రీ వైష్ణవ దివ్యక్షేత్రాలలో అనంత పద్మనాభ వ్రతం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని వెల్లడించారు.తిరుమల శ్రీ వైష్ణవ దివ్య దేశాలలో ప్రధానమైనది కావడంతో అనంత పద్మనాభ వ్రతాన్ని అర్చకులు ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలలో చివరి రోజున, వైకుంఠ ద్వాదశి, రథసప్తమి, అనంత పద్మనాభవ్రతం పర్వదినాలలో మాత్రమే చక్రస్నానం నిర్వహిస్తారని వివరించారు.

# శ్రీశైలం జలాశయానికి తగ్గుతున్న వరద రెండు గేట్లు మూసివేత



**శ్రీశైలం :** వర్షాలు తగ్గుముఖం పట్టడంతో శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం క్రమంగా తగ్గుతుంది. జూరాల , సుంకేశుల ప్రాజెక్టుల నుంచి వరద తగ్గడంతో శ్రీశైలం ప్రాజెక్టు రెండు గేట్లను మూసివేశారు. ప్రస్తుతం ఒక గేటు ద్వారా నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. ఈ జలాశయానికి 1,35,511 క్యూసెక్కులు ఇన్ ఫ్లో వస్తుండగా 1,23,897 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30 వేల క్యూసెక్కులు , ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు , కూడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 31,012 క్యూసెక్కుల నీటిని, ఒక స్పిల్‌వే గేటును 10 అడుగులు ఎత్తి 27,570 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులకు గాను ప్రస్తుతం 883.90 అడుగుల వరకు నీరు ఉంది. ప్రస్తుత నీటి నిల్వ 209.15 టీఎంసీలకు ప్రస్తుతం 215.80 టీఎంసీల నీరు నిల్వ ఉందని సంబంధిత అధికారులు వెల్లడించారు.

## భారీ ఎన్ కౌంటర్.. మావోయిస్టులకు ఎదురుదెబ్బ.



**ఛత్తీస్‌గఢ్:** నారాయణపూర్ జిల్లాలో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. కాగా, ఈ ఘటన శుక్రవారం) ఉదయం దంతెవాడ- బీజాపూర్ సరిహద్దు అటవీ ప్రాంతంలో చోటుచేసుకుంది. దంతెవాడ- బీజాపూర్ సరిహద్దుల్లో మావోయిస్టుల కదలికలపై పోలీసులకు సమాచారం అందడంతో ప్రత్యేక దళాలు కూంబింగ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలో రెండు వర్గాలు ఎదురుపడ్డాయి. దీంతో ఇరువైపులా కాల్పులు ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మరణించారు. సంఘటనా స్థలంలో ఆయుధాలు, బుల్లెట్లు, పేలుడు పదార్థాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎన్‌కౌంటర్ తో ఆ ప్రాంతంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. కాగా, మృతి చెందిన మావోయిస్టులను గుర్తించే పనిలో భద్రత దళాలు ఉన్నాయి.

## 2 వేలు దాటిన ఆఫ్ఘాన్ భూకంపం మృతుల సంఖ్య



**ఆఫ్ఘానిస్థాన్ :** ఆఫ్ఘానిస్థాన్ ను భారీ భూకంపం వణికించిన విషయం తెలిసిందే. రిక్టరు స్కేలుపై 6 తీవ్రతతో సంభవించిన ఈ భూకంపం ధాటికి భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ఆదివారం రాత్రి సంభవించిన భూవిలయానికి అనేక ప్రాంతాలు శవాల దిబ్బగా మారాయి. ఈ విలయంలో మృతుల సంఖ్య 2 వేలు దాటింది. తాజా సమాచారం ప్రకారం ఈ ప్రకృతి విలయంలో మరణించిన వారి సంఖ్య 2,200కు చేరినట్లు అధికారులు తెలిపారు. మరో 3640 మంది గాయపడ్డారు.ఆదివారం రాత్రి సంభవించిన ఈ భూవిలయం నుంచి తేరుకోకక ముందే ఆఫ్ఘాన్‌లో మళ్లీ భూమి కపించింది. శుక్రవారం ఉదయం గంటల వ్యవధిలోనే మూడు సార్లు ప్రకంపణలు చోటుచేసుకున్నాయి. తొలుత తెల్లవారుజామున 3.16 గంటలకు 4.9 తీవ్రతతో భూమి కంపించింది. ఆ తర్వాత ఉదయం 7 గంటలకు 5.2 తీవ్రతతో, 7.46 గంటలకు మరోసారి 4.6 తీవ్రతతో భూకంపం వచ్చిందని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ తెలిపింది. మూడు భూకంపాలు రాజధాని కాబూల్‌కు 120 కిలోమీటర్ల దూరంలో సంభవించాయి. గురువారం రాత్రి కూడా రెండు సార్లు భూమి కంపించింది. తొలుత రాత్రి 10.26 గంటలకు 5.8 తీవ్రతతో భూమి కంపించగా, అనంతరం 11.58 గంటలకు 4.1 తీవ్రతతో ప్రకంపణలు వచ్చాయి.

## ముంబయిలో కోటి మందిని చంపుతాం'- నిమజ్జనం వేళ ఉగ్రవాదుల బెదిరింపు- హై అలర్ట్



**ముంబై:** వినాయక నిమజ్జనానికి ముందు ముంబయిలో మానవ బాంబులు ప్రవేశించారంటూ బెదిరింపు మెయిల్ రావటంతో పోలీసులు హై అలెర్ట్ ప్రకటించారు. ఈ మేరకు ముంబయి ట్రాఫిక్ కంట్రోల్ రూముకు బెదిరింపు మెయిల్ వచ్చినట్లు అధికారులు తెలిపారు. మహా నగరంలో 14మంది ఉగ్రవాదులు చొరబడ్డారని, 34వాహనాల్లో మానవ బాంబులు వేర్వేరు ప్రాంతాల్లో సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నట్లు చెప్పారు. 400కిలోల ఆర్డీఎక్స్‌తో పేలుళ్లు జరపనున్నట్లు బెదిరింపు మెయిల్ సారాంశమన్నారు. ఆర్డీఎక్స్‌తో కోటి మందిని చంపుతామని దుండగులు మెసేజ్?లో బెదిరించినట్లు చెప్పారు. ఈ-మెయిల్ 'లష్కర్-ఏ-జిహాదీ' అనే వాట్సాప్ ఖాతా నుంచి వచ్చినట్లు గుర్తించారు. పాకిస్థాన్‌కు చెందిన జిహాదీ గ్రూప్ సభ్యుడినంటూ మెయిల్ పంపిన వ్యక్తి పేర్కొన్నట్లు అధికారులు చెప్పారు. దీంతో హై అలర్ట్ ప్రకటించిన పోలీసులు ముంబయి మహానగరంలో బాంబు నిర్వీర్య బృందాలు, డాగ్ స్క్వాడ్‌లతో తనిఖీలు చేపట్టారు. ఇప్పటివరకు ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తిస్తే, వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని ముంబయి పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గణేశ్ ఉత్సవాల వేళ- బాంబు బెదిరింపులుముంబయిలో ఏటా అత్యంత వైభవోపేతంగా గణేశ్ ఉత్సవాలు జరుగుతుంటాయి. 10 రోజుల పూజ తరువాత స్వామి వారి నిమజ్జనం జరుగుతుంది. ఇందులో లక్షలాది మంది భక్తులు పాల్గొంటారు. కనుక వీధులన్నీ కిక్కిరిసిపోయి ఉంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో బాంబు బెదిరింపులు రావడంతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. హై అలర్ట్ ప్రకటించి ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. అలాగే ఎలాంటి వదంతులు, పుకార్లను నమ్మవద్దు అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మహిళా ఐపీఎస్‌తో వాగ్వాదంపై అజిత్ పవార్



**మహారాష్ట్ర :** ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ , ఐపీఎస్ అధికారిణి అంజనా కృష్ణ మధ్య జరిగిన వాగ్వాదం నెట్టింట వైరల్‌గా మారడంతో.. దీనిపై అజిత్ పవార్ స్పందించారు. చట్టపరమైన విషయాల్లో జోక్యం చేసుకునే ఉద్దేశం తనకు లేదని చెప్పారు. కేవలం అక్కడి పరిస్థితిని చక్కదిద్దేందుకే ఆమెకు ఫోన్ చేసినట్లు తెలిపారు.వివరాల్లోకి వెళ్తే.. ఇసుక అక్రమ తవ్వకాలపై చర్యలు చేపట్టిన ఐపీఎస్ అధికారిణి అంజనా కృష్ణతో అజిత్ పవార్ తాజాగా ఫోన్‌లో మాట్లాడారు. ఆ చర్యలను వెంటనే ఆపాలని ఆమెను ఆదేశించారు. దాంతో ఆ అధికారిణి వీడియో కాల్ చేయండని డిప్యూటీ సీఎంను కోరారు. దాంతో పవార్ ఆగ్రహంతో ఊగిపోయారు. 'నీకు ఎంత ధైర్యం? ఉపముఖ్యమంత్రి ఫోన్ చేస్తే నమ్మవా? నన్నే వీడియో కాల్ చేయమంటావా?' అని ఆమెపై మండిపడ్డారు.ఆ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అజిత్ పవార్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. దాంతో తాజాగా ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. 'సోలాపుర్‌లో పోలీసు అధికారులతో నా సంభాషణకు సంబంధించిన వీడియో వైరల్ అవడం నా దృష్టికి వచ్చింది. చట్టపరమైన విషయాల్లో జోక్యం చేసుకోవడం నా ఉద్దేశం కాదు. కేవలం అక్కడ పరిస్థితి మరింత తీవ్రంగా మారకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఫోన్‌లో మాట్లాడా. పోలీసు విభాగం, ముఖ్యంగా మహిళా అధికారులంటే నాకు చాలా గౌరవం ఉంది. చట్టానికి కట్టుబడి ఉంటా. ఇసుక అక్రమ మైనింగ్‌కు నేను ఎప్పటికీ వ్యతిరేకమే" అని రాసుకొచ్చారు.


## 34 వాహనాల్లో మానవబాంబులు బెదిరింపు మెసేజ్‌తో హైఅలర్ట్



**ముంబై:** ముంబైకి బాంబు బెదిరింపులు రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ట్రాఫిక్ పోలీస్ వాట్సాప్ నెంబర్‌కు ఈ బెదిరింపులు వచ్చాయి. 34 వాహనాల్లో 400 కిలోల ఆర్డీఎక్స్‌తో మానవబాంబులు నగరంలోకి ప్రవేశించాయని, నగరం మొత్తాన్ని పేలుళ్లతో కుదిపేయనున్నామని పేర్కొంటూ బెదిరింపు సందేశాలు వచ్చినట్టు పోలీసులు తెలిపారు. 'లష్కర్ ఏ జిహాదీ' అనే ఖాతా నుంచి ఈ బెదిరింపు వచ్చిందని, 14 మంది పాక్ ఉగ్రవాదులు ఇప్పటికే భారత్‌లోకి చొరబడినట్టు కూడా అందులో పేర్కొన్నారని వివరించారు కాగా, బెదిరింపు సమాచారంతో ముంబై పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీసు బలగాలను అప్రమత్తం చేశారు. అన్ని కోణాల నుంచి విచారణ జరుపుతున్నారు. నగరంలోని కీలక ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మరం చేశారు. బాంబు నిర్వీర్య బృందాలు, డాగ్ స్క్వాడ్‌లను మోహరించారు. అనుమానాస్పద వాహనాలను గుర్తిస్తే తమకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి చేశారు.తప్పుడు బెదిరింపు కాల్‌మరో ఘటనలో, మహారాష్ట్రలోని థానే జిల్లాలో బాంబు బెదిరింపు చేసిన 43 ఏళ్ల వ్యక్తిని పోలీసులు సోమవారంనాడు అరెస్టు చేసారు. నిందితుడిని రూపేల్ మధుకర్‌గా గుర్తించినట్టు గవర్నమెంట్ రైల్వే పోలీసులుతెలిపారు. కల్వ రైల్వే స్టేషన్‌లో బాంబు పెట్టినట్టు ఆదివారం మధ్యాహ్నం 4 గంటలకు ఇతని నుంచి పోలీస్ హెల్ప్‌లైన్‌కు సమాచారం వచ్చింది. అయితే ఈ బెదిరింపు ఉత్తదే అని తేలింది.ఇస్కాన్ ఆలయానికి కూడా..గత నెలలో గిర్‌గావ్‌లోని ఇస్కాన్ ఆలయానికి కూడా ఇలాంటి బాంబు బెదిరింపే వచ్చింది. ఆలయం ఆవరణలో బాంబులు పెట్టినట్టు టెంపుల్ ఆఫీస్ ఈమెయిల్ ఐడీకి మెసేజ్ వచ్చింది. ఆలయ నిర్వాహకులు పోలీసులను అప్రమత్తం చేయడంతో బాంబు డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్ అర్ధరాత్రి సోదాలు జరిపింది. అయితే పేలుడు పదార్థాలు ఏవీ ఆవరణలో కనబడకపోవడంతో ఉత్తుత్తి బెదిరింపుగా తేలింది. గత మేలో కూడా మహారాష్ట్ర సెక్రటేరియట్‌కు బాంబు బెదిరింపు వచ్చింది. 48 గంటల్లో పేలుతుందంటూ హెచ్చరికలు రావడంతో గాలింపు చర్యలు చేపట్టగా ఎలాంటి అనుమానాస్పద వస్తువు కనిపించలేదు. ఇటీవల కాలంలో నకిలీ బెదిరింపు కాల్స్ ఎక్కువవుతున్నాయని పోలీసులు చెబుతున్నారు. స్కూళ్లు, విమానాశ్రయాలు, బహిరం గ ప్రదేశాల్లో బాంబులు పెట్టినట్టు మెయిల్స్ వస్తున్నాయి. అయితే ఈ బెదిరింపులు ఉత్తవే అని తేలుతున్నాయి. గత మేలో ముంబై ఛత్రపతి శివాజీ మహరాజ్ అంతర్జాతీయ విమానాశ్రయం, తాజ్ ప్యాలెస్‌హెూటల్‌కుసైతం బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి.

## లేదు లేదు ఆయన్ని నేనేం విమర్శించలేదు.

### - ఈపీఎస్?ను విమర్శించలేదు: ప్రేమలత



**చెన్నై:** అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి తనకు సోదరుడితో సమానమని, ఆయన్ని వ్యక్తిగతంగా విమర్శించలేదని, అయితే మీడియాలో తాను విమర్శించినట్లు వస్తున్న కథనాలు అవాస్తవమని డీఎండీకే ప్రధాన కార్యదర్శి ప్రేమలత పేర్కొన్నారు. ఇటీవల చెంగల్పట్టు జిల్లా మేల్‌మరువత్తూరులో జరిగిప ఓ వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రేమలత తమ పార్టీకి రాజ్యసభ సీటు కేటాయిస్తామని ఇచ్చిన హామీని ఈపీఎస్ నిలబెట్టుకోకుండా వెన్నుపోటు పొడిచారని విమర్శించినట్లు సోషల్ మీడియాలో ప్రత్యేక కథనాలు ప్రసారమయ్యాయి.ఈ కథనాలు వాస్తవం కాదని తన ప్రసంగాన్ని సోషల్ మీడియా వక్రీకరించి తప్పుడు ప్రచారం చేసిందని, ఇది ఖండించదగ్గదని గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన పత్రికలు వాస్తవ కథనాలను మాత్రమే ప్రజల్లో తీసుకెళ్లాలని, రెండు రాజకీయ పార్టీల నేతల మధ్య చిచ్చుపెట్టే విధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ప్రేమలత ఆగ్రహం వ్యక్తంచేశారు.ఈ కథనాలు వాస్తవం కాదని తన ప్రసంగాన్ని సోషల్ మీడియా వక్రీకరించి తప్పుడు ప్రచారం చేసిందని, ఇది ఖండించదగ్గదని గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశ oలో ఆమె పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన పత్రికలు వాస్తవ కథనాలను మాత్రమే ప్రజల్లో తీసుకెళ్లాలని, రెండు రాజకీయ పార్టీల నేతల మధ్య చిచ్చుపెట్టే విధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ప్రేమలత ఆగ్రహం వ్యక్తంచేశారు.

## నకిలీ ఐఏఎస్ అధికారి గుట్టురట్టు పలు లగ్జరీ కార్లతో బిల్డప్



**లక్నో:** నకిలీ ఐఏఎస్ అధికారి గుట్టురట్టయ్యింది.పలు లగ్జరీ కార్లతో అతడు బిల్డప్ ఇచ్చాడు. కార్లపై నీలి బీకాన్లు అమర్చాడు. నకిలీ పాసులతో సచివాలయంలోకి ప్రవేశించేవాడు. ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడంతోపాటు సీనియర్ అధికారులతో సమావేశాలు కూడా నిర్వహించాడు. బీజేపీ పాలిత ఉత్తరప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. గౌతమ్ బుద్ధ నగర్‌కు చెందిన 36 ఏళ్ల సౌరభ్ త్రిపాఠి కంప్యూటర్ సైన్స్‌లో బీటెక్ పూర్తి చేశాడు. ఒక ఎన్జీవో సంస్థను ఏర్పాటు చేశాడు. దీని కోసం చాలా మంది సీనియర్ అధికారులు, నాయకులను కలిశాడు. ఈ సందర్భంగా అధికారుల తీరు, వారి ప్రవర్తనను నిశితంగా గమనించాడు.కాగా, ప్రభుత్వ యంత్రాంగం, వ్యవస్థలు ఎలా పనిచేస్తాయో అన్నది సౌరభ్ త్రిపాఠి తెలుసుకున్నాడు. దీంతో నకిలీ ఐఏఎస్ అధికారిగా నటించడం ప్రారంభించాడు. సీనియర్ అధికారిగా బిల్డప్ ఇచ్చేందుకు మూడు ఇన్నోవాలతోపాటు రేంజ్ రోవర్ డిఫెండర్, మెర్సిడెస్ బెంజ్, టయోటా ఫార్చ్యూనర్ వంటి సూపర్ లగ్జరీ కార్లను కాన్వాయ్‌లో వినియోగించాడు. కార్లపై నీలి బీకాన్లు అమర్చాడు. 'ఉత్తర ప్రదేశ్ విధాన సభ, విధాన పరిషత్, సెక్రటేరియట్, భారత ప్రభుత్వం' అని ఉన్న స్టిక్కర్లు వినియోగించేవాడు. 'సౌరభ్‌బిఐఏఏఎస్' పేరుతో సోషల్ మీడియా ఖాతాలు నిర్వహించాడు.మరోవైపు సౌరభ్ త్రిపాఠి ఈ నకిలీ పాసులతో సచివాలయంలోకి ప్రవేశించేవాడు. ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనేవాడు. అలాగే సీనియర్ అధికారులతో సమావేశాలు నిర్వహించేవాడు. వారికి సూచనలతోపాటు ఆదేశాలు కూడా ఇచ్చేవాడు. అయితే అతడు నకిలీ ఐఏఎస్ అధికారి అన్నది ఎవరూ గుర్తించలేదు.ఇటీవల లక్నోలోని కార్గిల్ షహీద్ పార్క్ సమీపంలో వాహనాలను పోలీసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సౌరభ్ త్రిపాఠి నకిలీ ఐఏఎస్ ట్యాగ్‌ను పోలీస్ అధికారులకు చూపించాడు. తన వాహనం ఆపడంపై ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తానని బెదిరించాడు. సౌరభ్ తీరు, ప్రవర్తనపై పోలీసులకు అనుమానం కలిగింది. అతడు వినియోగించిన లగ్జరీ వాహనాలు పలువురి వ్యక్తుల పేర్లతో రిజిస్టరైనట్లు పోలీస్ అధికారులు గుర్తించారు. అతడి వద్ద ఉన్న పత్రాలు, కార్లపై ఉన్న పాసులను పరిశీలించగా అవి నకిలీ అని తేలింది.కాగా, నకిలీ ఐఏఎస్ అధికారి సౌరభ్ త్రిపాఠిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడ్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి ప్రశ్నించగా అసలు విషయం చెప్పాడు. దీంతో ఖరీదైన కార్లు, నకిలీ పత్రాలు, పాసులు, నీలి బీకాన్లు, ల్యాప్‌టాప్‌లు. మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నకిలీ గుర్తింపు పత్రాలతో పలు రాష్ట్రాలు, జిల్లాల్లో ప్రజలను అతడు మోసం చేసినట్లు పోలీసులు అనుమానించారు. ఈ నేపథ్యంలో దర్యాప్తు కోసం అతడి బ్యాంకు ఖాతాలు, లావాదేవీలను పరిశీలిస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

## బీడీ, బిహార్ బితోనే మొదలవుతాయి కాంగ్రెస్ పోస్ట్‌పై వివాదం



**న్యూఢిల్లీ:** అసెంబ్లీ ఎన్నికలకు బిహార్ సిద్ధమవుతున్న వేళ సిగరెట్, పొగాకు, బీడీలపై కేంద్రం నిర్ణయించిన జీఎస్టీ లను విమర్శిస్తూ కాంగ్రెస్ పార్టీ పెట్టిన ఒక పోస్టు వివాదమైంది. బీడీ, బిహార్ 'బి'తోనే మొదలవుతాయని, వాటిని ఇకపై పాపంగా పరిగణించాల్సిన అవసరం లేదని కేరళ కాంగ్రెస్ యూనిట్ శుక్రవారంనాడు పెట్టిన పోస్టు ఈ వివాదానికి కారణమైంది.కేంద్రం ఇటీవల తీసుకువచ్చిన జీఎస్టీ శ్లాబుల్లో భాగంగా సిగరెట్, పొగాకుపై ఉన్న 28 శాతం పన్ను 40 శాతానికి పెంచింది. బీడీలపై పన్నును 28 నుంచి 18 శాతానికి తగ్గించింది. దీన్ని విమర్శిస్తూనే కేరళ కాంగ్రెస్ యూనిట్ పోస్ట్ పెట్టింది. దీనిపై జేడీయూ, బీజేపీ విమర్శలు గుప్పించింది. బిహార్ ఉప ముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరి ఈ పోస్ట్‌పై సామాజిక మాధ్యమం ఎక్స్‌లో స్పందించారు. ఇది మొత్తం బిహార్ రాష్ట్రానికే అవమానమని, కాంగ్రెస్ నిజస్వరూపం ఏమిటో మరోసారి దేశప్రజానీకానికి తేటతెల్లమైందని అన్నారు. జేడీయూ నేత సంజయ్ కుమార్ ఝా సైతం 'కాంగ్రెస్ సిగ్గుమాలిన చర్య'గా దీనిని పేర్కొన్నారు. 'బీ అంటే కేవలం బీడీనే కాదు, బుద్ధి కూడా. అది మీకు లేదు' అని ఝా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అన్నిహద్దులు అతిక్రమించిందిబీజేపీ అధికార ప్రతినిధి షెహబాజ్ పునావాలా కాంగ్రెస్‌పై ఎక్స్‌లో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ మరోసారి అన్ని హద్దులు అతిక్రమించిందని, ఈ వ్యాఖ్యలను ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ ఆమోదిస్తారా అని ప్రశ్నించారు. మొదట ప్రధాన మంత్రి, ఆయన తల్లిని టార్గెట్ చేసుకుని అవమానించారని, ఇప్పుడు బీహార్ మొత్తాన్ని అవమానించారని అన్నారు.పోస్ట్ తొలగించిన కాంగ్రెస్బీడీ-బిహార్ పోస్టుపై వివాదం రేగడంతో కేరళ కాంగ్రెస్ ఆ పోస్టును తొలగించింది. మోదీ ఎన్నికల జిమ్మిక్ అయిన జీఎస్టీ రేట్లను ఉద్దేశిస్తూ చేసిన పోస్టు తమ దృష్టికి వచ్చిందని, ఇది మిమ్మల్ని బాధపడితే క్షమించండని కాంగ్రెస్ తమ అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది.

## చైనాతో ఆ వివాదం భారత్‌కు అతిపెద్ద సవాల్: జనరల్ అనిల్ చౌహాన్



**ఉత్తరప్రదేశ్ :** ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ మాట్లాడుతూ.. చైనాను భారత్ ఎదుర్కొంటున్న 'అతిపెద్ద సవాలు' అని అభివర్ణించారు.జనరల్ అనిల్ చౌహాన్ చైనాను భారతదేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలుగా, పాకిస్తాన్ ప్రాక్సీ యుద్ధాన్ని రెండవ ప్రధాన సవాలుగా అభివర్ణించారు. ప్రాంతీయ అస్థిరత, సైబర్ యుద్ధం వంటి నూతన సవాళ్లను కూడా ఆయన గుర్తించారు. ఆపరేషన్ సిందూర్ దేశ సహనానికి గీసిన ఎరుపు గీత అని, బహుళ-డొమైన్ ఆపరేషన్‌లో సమన్వయం అత్యవసరమని ఆయన వివరించారు. అది అలాగే కొనసాగుతుందని కూడా తెలిపారు. పాకిస్తాన్ చేస్తున్న ప్రాక్సీ యుద్ధాన్ని భారత్ ఎదుర్కొంటున్న 'రెండవ ప్రధాన సవాలు'గా అభివర్ణించారు. అదే సమయంలో ఒక దేశం ముందున్న సవాళు క్షణికమైనవి కావు, అవి వివిధ రూపాల్లో ఉంటాయని ఆయన పేర్కొన్నారు.చైనాతో సరిహద్దు వివాదం భారతదేశానికి అతిపెద్ద సవాలు అని నేను భావిస్తున్నాను, అది అలాగే కొనసాగుతుంది. రెండవ ప్రధాన సవాలు భారత్‌పై పాకిస్తాన్ పరోక్ష యుద్ధం. జనరల్ చౌహాన్ ప్రాంతీయ అస్థిరతను కూడా ఆందోళనకరంగా అభివర్ణించారు, భారత్‌ను ముక్కలు చేసి ఖలిస్థాన్‌ను ఏర్పాటు చేయాలంటూ గుంటర్ అంతకుముందు పోస్టు పెట్టిన విషయం తెలిసిందే. భారత ప్రధానిని రష్యా మనిషి అంటూ ఆయన వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీనిపై జనాలు నెట్టింట మండిపడ్డారు. ఉక్రెయిన్, కొసోవో, బోస్నియా, ఆస్ట్రియా దేశాల నాటో సభ్యత్వ పరిశీలనకు ఉద్దేశించిన ఓ కమిటీకి ఫెలింగర్ అధ్యక్షుడిగా ఉన్నారు. బాల్కన్ దేశాల ఆర్థిక రంగ ఏకీకరణకు ఉద్దేశించిన మరో యాక్షన్ గ్రూప్‌లో బోర్డు సభ్యుడిగా కూడా ఉన్నారు భారతదేశ పొరుగు దేశాలన్నీ సామాజిక, రాజకీయ లేదా ఆర్థిక అశాంతిని ఎదుర్కొంటున్నాయని ఆయన అన్నారు. మరొక సవాలు ఏమిటంటే యుద్ధ ప్రాంతాలు మారాయి. అందులో ఇప్పుడు సైబర్, అంతరిక్షం కూడా ఉన్నాయని ఆయన ఎత్తి చూపారు.మా ప్రత్యర్థులు ఇద్దరూ అణ్వాయుధ శక్తులు, మేం వారిపై ఎలాంటి ఆపరేషన్లు చేయాలనుకుంటున్నామో నిర్ణయించుకోవడం ఎల్లప్పుడూ ఒక సవాలుగానే ఉంటుంది అని జనరల్ చౌహాన్ అన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రణాళికలు వేయడం, లక్ష్యాలను ఎంచుకోవడం వంటి పూర్తి కార్యాచరణ స్వేచ్ఛ సాయుధ దళాలకు ఉందని జనరల్ చౌహాన్ అన్నారు. ఆపరేషన్ సిందూర్ లక్ష్యం 'ఉగ్రవాద దాడికి ప్రతీకారం తీర్చుకోవడం' కాదని, దేశ సహనానికి ఎరుపు గీత గీయడం అని ఆయన అన్నారు.ఇది సైబర్ వార్‌ఫేర్‌తో సహా బహుళ-డొమైన్ ఆపరేషన్. సైనిక విభాగాల మధ్య సమన్వయం, ఉమ్మడి సమీకరణ దానిలో కీలకమైన అంశం అని ఆయన అన్నారు. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఘోరమైన ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన విషయం తెలిసిందే.

# వ్యవసాయం సంస్కరణలు చేపట్టాలి

ఒక్కో రైతుది ఒక్కో బాధ..ఒక్కో గాథ.. కన్నీరు లేని రైతు కనిపించడు. ఏ పంట వేసినా కన్నీరు దిగమింగుకుని మనకు అన్నం పెడుతున్నాడు. అంటే ఒక్కొక్కరూ ఒక్కో పంటతో మన నోట్లో ముద్ద దిగడానికి, మనం భూమ్మీద బతకడానికి ఆసరాగా నిలబడుతున్నారు. మనకు ఆక్సిజన్ ఎక్కిస్తున్నారు. కానీ వారు మాత్రం ఎలాంటి ఆసరా లేకుండా సత్తువ తగ్గి పోతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా వారిని గుర్తించడం లేదు. మొన్నటి వర్షాలు, వరదలకు లక్షల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. వారిని ఎప్పటికి ఆదుకుంటమో తెలియదు. అరకొర సాయంతో వారిని మోసం చేయడం చూస్తున్నాం. రైతులకు గట్టిగా నిలబడి ఆదుకునే కార్యక్రమాలు చేపట్టాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలకు ప్రోత్సాహాలు పెరగాలి. బ్యాకులు ఇతోధికంగా వారికి రుణాలు ఇవ్వాలి. ఇకపోతే లక్షకోట్ల విలువైన వంటనూనెలు దిగుమతి చేసుకుంటున్నామని ప్రధాని మోడీ తాజాగా తెలిపారు. విదేశీ వస్తువుల కన్నా స్వదేశీ వస్తువులను వాడమని చెప్పారు. జిఎస్టీ సంస్కరణల గురించి గొప్పలు చెప్పటిన ప్రధాని మోడీ...మార్కెట్లో ఆషాడం సేల్ లాగా జిఎస్టీని తీసుకుని వచ్చారు. జిఎస్టీ పన్నుల మోత మోగించింది వారే. ఇప్పుడు తగ్గించి గొప్పలు చెప్పుకుంటున్నది వారే. నిజంగానే సంస్కరణలపై చిత్తశుద్ధివుంటే వ్యవసాయ సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. మనదేశంలో పండే పంటలను తిందామని పిలుపు ఇవ్వాలి. కార్యాచరణ చేపట్టాలి. మన నేలలన్నీ నూనెలు పండిస్తున్నాయి. కానీ ఇక్కడ నువ్వులు, వేరుశనగ, పొద్దుతిరుగుడు లాంటి నూనె గింజలు పండించినా ఆదుకునే దిక్కు లేకుండా పోతోంది. నూనెల దిగుమతి కోసం తగలేస్తున్న లక్షకోట్లు తక్కువేం కాదు. తలచుకుంటే ఈ దిగుమతులను ఆపలేని పనికాదు. కానీ మోడీ గత పదేళ్లుగా ఈ విషయంలో ఎందుకు ఆలోచన చేయడం లేదన్నదే ప్రశ్న. దేశీయంగా నూనె పంటలను ప్రోత్సహించడం పెద్ద పనేం కాదు. ఆరోగ్యానికి కూడా మంచిది. కానీ అలా చేయడానికి ప్రభుత్వాల వద్ద పథకాలు లేవు. ప్రోత్సహించా లన్న దమ్ము లేదు. అందుకే ఏ పంట వేసినా రైతులు అల్లకల్లోలం అవుతున్నారు. మొన్నటికి మొన్న మామిడి రైతు, అంతకుముందు వరి, జొన్న, మొక్కజొన్న రైతులు నానా యాతన పడ్డారు. ఇప్పుడు ఉల్లిరైతుల వంతు కూడా వచ్చింది. రిటైల్‌గా మనమంతా కిలో 25 పెట్టి కొంటున్న ఉల్లి రైతులకు మాత్రం పది రూపాయలకు కూడా గిట్టుబాటు చేయడం లేదు. ఉల్లి రైతులను నష్టాల ఘాటు ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. గత ఏడాదితో పోలిస్తే ధర భారీగా పతనమైంది. మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలు ఉల్లిని రూ. 1,200 చొప్పున కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ ధరకు ఇప్పటికే కొంత సరుకును కొనుగోలు చేసింది. అయితే, ఈ ధర తమకు ఏ మాత్రమూ గిట్టుబాటు- కాదని రైతులు చెప్తున్నారు. పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఉందని, తీవ్రంగా నష్టపోతున్నామని వాపోతున్నారు. ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించినా పెద్దగా ఫలితం రాలేదు. ఏలా ఇదో ప్రహసనంగా మారుతోంది. ఇటీవల వరకు వర్షాలు కురవడంతో పంట పాడవుతుందని రైతులు తీవ్ర ఆందోళన చెందారు. ఉల్లిని దాచుకోవడానికి, అమ్ముకోవడానికి ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం వర్షాలు తెరపివ్వడంతో వెంటనే విక్రయించుకుంటున్నారు. మళ్లీ వర్షాలు పడితే ఉల్లి కుళ్లిపోతుందనే భయం వారిని వెంటాడుతుండడంతో కోతలపై దృష్టి పెట్టారు. ఉల్లి రైతుల కష్టాలు, నష్టాలపై పత్రికల్లో వచ్చిన కథనాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలు రూ. 1,200 చొప్పున కొనుగోలు చేస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో సోమవారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్ కర్నూలు మార్కెట్ యార్డ్‌లో మార్క్‌ఫెడ్ ద్వారా ఉల్లి కొనుగోలును ప్రారంభించారు. సెప్టెంబర్ నెల మొత్తం ఈ సంస్థ ద్వారానే ఉల్లిని అదే ధరకు కొనుగోలు చేస్తామని ప్రకటించారు. ఎకరాకు 70 క్వింటాళ్ల ఉల్లి దిగుబడి వస్తోంది. క్వింటాలు రూ. 1,200 లెక్కన కొంటే రైతుకు రూ. 84 వేలు మాత్రమే లభిస్తుంది. ఎకరా ఒక్కంటికీ రూ. 66 వేల నష్టం



వస్తోంది. తమకు గిట్టుబాటు- ధర కల్పించాలని కోరుతున్నారు. సెప్టెంబర్ మధ్యలో ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు ఆపేసినా, అక్టోబర్‌లో కొనుగోలు చేయకపోయినా రైతుకు నష్టం మరింత పెరిగే అవకాశం ఉంది. మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు నిర్ణయం ఆలస్యం కావడంతో కొందరు రైతులు అప్పటికే తమ పంటను మరింత తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వచ్చింది. మెత్తబడిన, తడిసిన, కుళ్లిన ఉల్లిని వేరు చేసి తేవాలని మార్క్‌ఫెడ్ అధికారులు చెప్తున్నారు. రైతులు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ నంబరు, ఇ-పాస్ రిసిప్ట్ ఇస్తే సరుకును తీసుకొని రశీదు ఇస్తున్నారు. వారం రోజుల్లో డబ్బులు జమ అవుతాయని అధికారులు చెబుతున్నారు. సకాలంలో ప్రభుత్వం డబ్బులు జమ చేయకపోతే ధాన్యం బకాయిలులాగ ఉల్లి బకాయిలూ మిగిలిపోయే అవకాశం ఉందనే ఆందోళన రైతుల్లో ఉంది. సుంకాలు తగ్గించి ఎగుమతులు పెంచాలి. కనీసం రూ. 3 వేలకు ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరుకుంటున్నారు. ఇకపోతే నూనెల దిగుమతులు తగ్గించుకోవడం ద్వారా విదేశీ మారకాన్ని మిగిల్చవచ్చు. ఈ డబ్బును రైతులకు కేటాయిస్తే వారు బ్రహ్మాండగా అన్ని నూనె గింజలను పండించగలను మన భూముఉల కూడా అందుకు అనుగుణంగా ఉన్నాయి. ఈ క్రమంలో కేంద్రం నిర్ణయం తీసుకోవాలి. నూనె గింజల పంటలకు ప్రోత్సాహం ఇవ్వాలి. కేవలం పామాయిల్‌పై కాకుండా నువ్వులు, వేరుశనగ పంటలు పండించగి గానుగ నూనెలను ప్రాచుర్యంలోకి తీసుకుని రావాలి. యూరియా వంటి రసాయన ఎరువులకు చెక్ పెట్టాలి. సేంద్రియ వ్యవసాయంతో దేశాన్ని ఆరోగ్యకరంగా నిలపాలి. మన పంటలు మనం తిందామన్న నినాదం రావాలి. అప్పుడు రైతులకు,ప్రజలకు కూడా మేలు జరుగుతుంది. ఇకపోతే అమెరికా పన్నుల భారం రాష్ట్రంలోని ఆక్వా రంగంపై తీవ్ర ప్రభావం చూపనుంది. సముద్ర ఉత్పత్తిలోను, రైతులు పెంచే చెరువుల్లో ను రొయ్యలు ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించాయి. భారత్ నుండి 67 దేశాలకు ప్రధానంగా అమెరికాకు రొయ్యలు ఎగుమతి అవుతున్నాయి. దేశ ఉత్పత్తిలో 70 శాతం ఆంధ్రప్రదేశ్‌లోనే జరుగుతోంది. దేశ ఎగుమతుల్లో 60 శాతం ఆంధ్రా నుండే. ఇందులో 28 నుండి 30 శాతం అమెరికాకు వెళుతోంది. ఎపి రాష్ట్రంలో జరుగుతున్న రూ. 25,000 నుండి రూ. 30,000 కోట్ల విలువైన రొయ్యల ఉత్పత్తిలో సింహ భాగం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుండే. ఉమ్మడి తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, శ్రీకాకుళం జిల్లాలతోపాటు- ఇటీవల కాలంలో రాయలసీమ జిల్లాల్లో కూడా ఉత్పత్తి జరుగుతోంది. ఆంధ్రతోపాటు- తమిళనాడు, ఒరిస్సా, కేరళ తదితర రాష్ట్రాల్లోనూ ఉత్పత్తి ఉంది. దేశంలో 10 లక్షలకు పైగా ఆక్వా రైతులు వుండగా రాష్ట్రంలో 2.50 లక్షల రొయ్యల రైతులుంటారని అంచనా. మొత్తం ఆక్వా రంగంపై 30-40 లక్షల మంది ప్రత్యక్ష పరోక్ష ఉపాధి పొందుతున్నారని అంచనా. అమెరికా పన్నుల నేపథ్యంలో దేశ ఆక్వా రంగానికి అందునా ఆంధప్రదేశ్, గోదావరి జిల్లాలకు తీవ్ర నష్టం, కుదుపు ఉంటుంది. ఆక్వా రైతాంగం తీవ్ర ఆందోళన, ఆవేదన, ఆగ్రహంతో ఉన్నారు. అతి పెద్ద దేశమైన చైనా మాదిరిగా ఎదిరించే శక్తి, పన్నులకు ప్రతిగా పన్నులు వేసే ధైర్యం మన ప్రభుత్వానికి లేదు. ఆక్వా ఉత్పత్తులకు దేశీయంగా మార్కెట్ సౌకర్యం కల్పించాలి. వ్యవసాయ, ఆక్వా రంగ రైతాంగాన్ని ఆదుకునే ప్రయత్నాలు ముమ్మరం చేయాలి.

# ఇకపై తియాన్‌జిన్‌కు ముందు.. తర్వాత!




ప్రపంచ రాజకీయాలను బహుశా 'తియాన్‌జిన్‌కు ముందు, తర్వాత' అనే పద్ధతిలో గమనించవలసిన పరిస్థితి ఏర్పడవచ్చుననిపిస్తున్నది. చైనాలోని తియాన్‌జిన్ నగరంలో ఆగస్టు 31, సెప్టెంబర్ 1వ తేదీలలో జరిగిన షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సిఒ) సమావేశాల తీరుతెన్నులు అటువంటి అభిప్రాయాన్ని కలిగిస్తున్నాయి. ఆ సంస్థ ఏర్పడింది 2001లో. రష్యా, చైనాలతో పాటు మధ్య ఆసియాలోని నాలుగు చిన్నదేశాలతో. సంస్థ అజెండా తీవ్రవాదం, టెర్రరిజం, వేర్పాటువాద ధోరణులు. ఆ కాలంలో ఆ మూడూ కూడా ఆ దేశాలకు సంబంధించిన సమస్యలు. అందువల్ల ఆ సంస్థను తక్కిన ప్రపంచం పట్టించుకోలేదు. తర్వాతి సంవత్సరాలలో ఇండియా మొదలైన మరో నాలుగు దేశాలు చేరినా పరిస్థితి మారలేదు. అటువంటిది, సంస్థ ఏర్పాటైన 24 సంవత్సరాలకు ఇపుడు తియాన్‌జిన్‌లో జరిగిన శిఖరాగ్ర సమావేశం మొత్తం ప్రపంచం దృష్టిని ఎందుకు ఆకర్షించినట్లు? ఈ ప్రశ్నకు మరొక పరిణామాన్ని జోడించి చూడాలి.మొదటి 'బ్రిక్' పేరిట నాలుగు దేశాలతో ఒక సంస్థ ఏర్పడింది 2006లో. అది తర్వాత 'బ్రిక్స్' గా మారింది. ఆ సంస్థను 2006 నుంచి ఎవరూ పట్టించుకోలేదు. అటువంటిది 18ఏళ్ల తర్వాత నిరుడు 2024లో రష్యాలోని కజాన్ నగరంలో సమావేశమైనపుడు ప్రపంచమంతా అటు చూసింది. ఎందువల్ల? ఈ రెండు సమావేశాలు జరిగింది ఒకటి రష్యాలో కాగా, మరొకటి చైనాలో కావటం గమనించదగ్గది. భారతదేశానికి ఈ రెండింటిలోను సభ్యత్వం ఉంది. మరొక వైపు ఎస్‌సిఒ సభ్యత్వం ఇపుడు 10కి పెరిగి తియాన్‌జిన్‌లో మరొక 16 దేశాలు, అనేక అంతర్జాతీయ సంస్థలు పరిశీలకులుగా హాజరయ్యాయి. ఆ సంస్థ అ జెండా ఆర్థిక, రాజకీయ, వ్యూహాత్మక అంశాలకు విస్తరించింది. అదే విధంగా బ్రిక్స్‌లో కజాన్ తర్వాత మొన్నటి జులైలో రియో డి జనేరో(బ్రెజిల్) సమావేశాల కల్లా సభ్యత్వం డజనుకు పెరిగి, అనుబంధ దేశాలు మరొక డజను అయి, దరఖాస్తుదారులు ముప్పయి వరకు అయారు. ఈ విధంగా రెండు వర్ధమాన దేశాలలో కనిపిస్తున్న దేశాలు ఆసియా,ఆఫ్రికా, దక్షిణ అమెరికాలలో కలిసి 50కి దాటిపోయాయి. ఇవి అన్నీ అమెరికా శిబిరానికి బయటి దేశాలు కావటం విశేషం. కజాన్, రియో డి జనేరోల నుండి ముందుకు సాగి తియాన్‌జిన్‌కు చేరే సరికి ప్రపంచ ముఖచిత్రం 20 ఏళ్లలో ఏవిధంగా మారిందో, సమగ్రంగా కాకున్నా కనీసం ధోరణుల రీత్యా కనిపిస్తున్నదే. మన ప్రభావం ఏమిటో మన కన్న ఎక్కువగా ప్రత్యర్థికి అర్థమవుతుందంటారు. ఆ విధంగా చూసినపుడు ఈ పరిణామాల పట్ల అమెరికా శిబిరపు స్పందనలు, చర్యలు ఏవిధంగా ఉన్నాయో కూడా చూస్తున్నాదే.వర్ధమాన దేశాలపై వారి ఆగ్రహం, హెచ్చరికలు కజాన్‌తో మొదలై తియాన్‌జిన్ నాటికి తీవ్రరూపం తీసుకున్నాయి. చలిచీమలపై బలవంతమైన సర్పపు ఆగ్రహానికి కారణాలను ప్రత్యేకంగా వెతకనక్కరలేదు. అయితే ఇది పూర్తిగా వారు చేజేతులా చేసుకున్నది. వెనుకబడిన దేశాలను వందల సంవత్సరాల మెర్కంటైలిజం, మెర్కంటైల్ సామ్రాజ్యవాదం, వలసవాదం, నయావలసవాదం, ఆర్థిక సామ్రాజ్యవాద రూపాలలో దోచుకుని సంపన్న దేశాలుగా, సైనిక సామ్రాజ్యాలుగా మారిన వారికి ఈ మార్పులు ఎంతమాత్రం సరిపడవు. వలస పాలనలు 1940ల నుంచి ఆరంభించి ముగిసిన వెనుక ఏర్పడిన అలీనోద్యమాన్ని, సోషలిస్టు వ్యవస్థలను బలహీనపరిచి, తమ యథేచ్ఛాపూరితమైన పెట్టుబడిదారీ వ్యవస్థలకు, ఏకధ్రువ ప్రపంచానికి ఇపుడు కొత్తగా బ్రిక్స్, ఎస్‌సిఒ రూపంలో ముందుకు వస్తున్న సవాళ్లను వారు ఎంతమాత్రం సహించే పరిస్థితిలో లేరు.కాని వారి వత్తిళ్లకు, బెదిరింపులకు లొంగక ప్రత్నామ్నాయంగా బహుళ ధ్రువ ప్రపంచాన్ని, ప్రజాస్వామికమైన అంతర్జాతీయ వ్యవస్థలను ఆర్థికంగా, కరెన్సీ పరంగా కూడా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను సృష్టించుకునే దిశగా అడుగులు పడుతున్నాయి.కజాన్ రియో తియోన్‌జిన్‌లకు ముందువెనుకల గల పరిస్థితులు ఇవి. చరిత్రలో ఒక సామ్రాజ్యపు పతనం ఎప్పుడైనా తన లోపాలతోనే మొదలైంది. ఇటీవలి కాలానికి వస్తే అమెరికాకు ముందటి బ్రిటిష్, ఫ్రెంచ్, జార్, ఛింగ్ సామ్రాజ్యాలకు అదే అనుభవం ఎదురైంది. గత 35 సంవత్సరాలుగా ఏకైక ప్రపంచశక్తిగా ఆవిర్భవించిన అమెరికా, తన ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా ప్రపంచమంతటి నుంచి సహజ వనరులను, మార్కెట్లను వీలైనంతవరకు తన అధీనంలోకి తీసుకుంది.అనేక దేశాలలో రాజకీయ, సైనిక నాయకత్వాలను అదుపులో పెట్టుకుంది. అవసరమైనపుడు వాటిని కూలదోసింది. అంతగా తన తరహా సంస్కృతిని, విలువలను వ్యాపింపజేసింది. అంతర్జాతీయ స్థాయిలో తనకు ఉపయోగపడే వ్యవస్థలను సృష్టించింది. నాటో సైనిక కూటమిని మరింత శక్తివంతం చేసి విస్తరిస్తూ, సైనిక బలాన్ని పెంచుకుంటూ, ప్రపంచమంతటా సుమారు 700 సైనిక స్థావరాలను నెలకొల్పింది. దేశాల మధ్య వివాదాలు కల్పించి యుద్ధాలను రెచ్చగొట్టి ఊహించలేనంత స్థాయిలో ఆయుధ వ్యాపారాలు చేస్తున్నది. డాలర్‌ను అంతర్జాతీయ కరెన్సీగా మార్చి అన్ని దేశాల కరెన్సీ మారక వ్యవస్థలను గుప్పిటలో పెట్టుకోవటం ఒకటైతే, ఆధునిక శాస్త్ర సాంకేతికతల ఆధారంగా సర్వీస్ రంగాన్ని ఏకచ్ఛత్రాధిపత్యంగా ఏలుతుండటం మరొకటి.ఇదంతా ఇంతగా చెప్పుకోవటం ఎందుకంటే కజాన్ రియో తియన్‌జిన్‌లకు ముందటి పరిస్థితి ఏమిటో, ఆ పరిస్థితిని భంగపరిచేందుకు ఈ సంస్థలను కేంద్రం చేసుకుని జరుగుతున్న ప్రయత్నాలు ఏదో స్థూలంగా దృష్టికి వచ్చేందుకు. పైన చెప్పుకున్నట్లు అన్ని సామ్రాజ్యాలవలెనే అమెరికన్ సామ్రాజ్య పతనం కూడా తన బలహీనతలతోనే మొదలవుతున్నది. ఆ వివరాలన్నింటిలోకి ఇక్కడ వెళ్లలేముగాని, బ్రిక్స్, ఎస్‌సిఒలను సందర్భంగా తీసుకుని ఇటీవలి కాలాన్ని చూడాలి. అపుడు కనిపించే పరిణామాలలో ముఖ్యమైనవి కొన్నున్నాయి. మొదటిది, ఈ 21వ శతాబ్దారంభం నుంచి మొదలుకొని చైనా మహా వేగంగా బలపడటం. రెండవది, 1991లో సోవియెట్ యూనియన్ కుప్పకూలిన తర్వాత, సుమారు 2010నుంచి రష్యా తిరిగి పుంజకోవటం. మూడు, భారత దేశం, బ్రెజిల్, దక్షిణాఫ్రికా, ఇండోనేషియా, మలేషియా, ఇరాన్, సౌదీఅరేబియా, టర్కీ మొదలైనవి అమెరికా పరిధికి బయట ఎదుగుతూ బహుళ ధ్రువ ప్రపంచం క్రమంగా ఆవిష్కృతమవుతుండటం. నాలుగు, ఐక్యరాజ్యసమితి, ప్రపంచబ్యాంకు తదితర అంతర్జాతీయ సంస్థలను అమెరికా అదుపు నుండి సంస్కరణలు ద్వారా బయటకు తెచ్చి ప్రజాస్వామికీకరించాలని, వర్ధమాన దేశాలకు సమాన హక్కులు కల్పించాలనే డిమాండ్లు పెరుగుతుండటం. అయిదు, డాలర్ ఆధిపత్యం తొలగిపోయి వివిధ దేశాల మధ్య స్థానిక కరెన్సీలలో చెల్లింపులకోసం జరుగుతున్న ప్రయత్నాలు ఊపందుకోవటం. ఆరు, ప్రపంచవ్యాప్తంగా వర్ధమాన దేశాలలోని అన్నివర్గాల ప్రజలలో అమెరికన్ శిబిరపు ఆధిపత్యానికి వ్యతిరేకంగా చైతన్యాలు విస్తరిస్తుండటం. ఈ విధమైన పరిణామాల మూలంగా ఒకవైపు అమెరికన్ శిబిరం బలహీనపడుతూ మరొక వైపు బహుళ ధ్రువ ప్రపంచం బలపడుతున్న కారణంగానే రెండింటి మధ్య ఘర్షణ వాతావరణం తలెత్తింది.అమెరికా బలహీనతలలో ఒక ప్రధానమైనది ఆర్థికం గనుక, దానినుంచి బయట పడేందుకు సవ్యమైన వ్యూహం ఏదీ లేని కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆ వత్తిడిలో ఒక లెక్కా పత్రం లేని విధంగా ప్రపంచ దేశాలన్నింటిపై విపరీతంగా సుంకాలు పెంచటం, బలవంతపు వాణిజ్య ఒప్పందాలు మొదలుపెట్టారు. అందుకు గురైన దేశాలలో ఇండియా ఒకటి. ఇది తదనంతర పరిణామాలలో రెండు పక్షాలకు కీలకంగా మారింది. వర్ధమాన దేశాలలోని అగ్రరాజ్యాలలో ఒకటైన భారత్‌ను తమ వెంట ఉంచుకుని, చైనా రష్యాల నాయకత్వాన పుంజుకుంటున్న ప్రత్యామ్నాయ సంస్థలను దెబ్బతీయటం, అమెరికా వ్యూహం కాగా, భారతదేశాన్ని తమ వైపు తిప్పుకోగలగటం ఈ ప్రత్యామ్నాయ శక్తుల లక్ష్యం. చివరకు అమెరికా శిబిరపు వైఫల్యాలతో రెండవది జరుగుతున్నట్లు బ్రిక్స్, ఎస్‌సిఒ పరిణామాలు తెలియజేస్తున్నాయి.మోడీ నాయకత్వాన మొదట కొంత ఊగిసలాడిన భారత ప్రభుత్వం చివరకు, అమెరికా శిబిరంతో సంబంధాలను కొనసాగిస్తూనే అంతిమంగా దీర్ఘకాలంలో బహుళ ధ్రువ ప్రపంచమార్గంలోనే తన ప్రయోజనాలు నెరవేరి, స్థిరపడగలవనే నిర్ణయానికి వచ్చినట్లు కనిపిస్తున్నది.

# జనరల్ న్యూస్

## నిమజ్జనం ఘాట్ వద్ద జాగ్రత్త వహించాలి

**ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్**



**మరిపెడ :**గణేష్ నవరాత్రులు ముగిసిన అనంతరం నిమజ్జనం ఘాటు వద్దకు శోభాయాత్రగా వచ్చే వినాయక కమిటీలు అధికారులు సూచించిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేక. అన్నారు. శుక్రవారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మాకుల చెరువు కట్ట వద్ద ఏర్పాటు చేసిన నిమజ్జనం ఘాట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జన సమయంలో మద్యం సేవించిన వారు నీటిలోకి దిగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ రోడ్లు బాగుపడేదెప్పుడో పోలీసులు సూచించిన ట్రాఫిక్ నియమ నిబంధనలు అనుసరిస్తూ వాహనాలు క్రమ పద్ధతిలో ఘాటు వద్దకు చేరుకోవాలన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం కార్యక్రమం పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ విజయానంద్, సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ గౌడ్, ఎస్ హెచ్ ఓ బోలగాని సతీష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, నాయకులు జాటోతు సురేష్, రవికాంత్, మున్సిపల్ సిబ్బంది, గణేష్ భక్తులు.తదితరులు పాల్గొన్నారు.

## మేడారం ప్రాంతం కు ప్రత్యేక రైతు సహకార సొసైటీ ( PACS) ఏర్పాటు చేయాలి

**రైతులకు యూరియా ఇవ్వాలి**

**తుడుం దెబ్బ ములుగు డివిజన్ ప్రధాన కార్యదర్శి కొప్పుల జగన్నాథరావు డిమాండ్**




**ములుగు:**మేడారం ప్రాంతం కు ప్రత్యేక రైతు సహకార సొసైటీ ఏర్పాటు (PACS)చేయాలి అని రైతులందరికి యూరియా ఇవ్వాలి అని జాతీయ ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ములుగు డివిజన్ ప్రధాన కార్యదర్శి కొప్పుల జగన్నాథరావు డిమాండ్ చేశారు ఈరోజు మేడారం లో మాట్లాడుతూ మేడారం ప్రాంతం ఎలాగో భవిష్యత్తు లో ప్రత్యేక మండలం గా ఏర్పాటు అయే అవకాశం ఉంది కాబట్టి రైతు సహకార సంఘం(PACS ) ఏర్పాటు చేస్తే మేడారం, రెడ్డి గూడెం, ఊరట్టం, కొత్తూరు, కన్నెపల్లి, నార్లపూర్, బయక్క పేట కాల్వపల్లి, వెంగ్లాపూర్ గోనేపల్లి పడిగాపూర్ ఎల్బాక తక్కేలా గూడెం బసగూడెం తదితర 18 గ్రామాలలో రైతులకు ఉపయోగం గా ఉంటది అని రైతు లకు ప్రభుత్వం యూరియా ఇవ్వాలి అని డిమాండ్ చేశారు అన్నం పెట్టె రైతు కు సున్నం పెడుతున్నారు అని రైతులు పొలాలు వదిలేసి రోడ్ల మీదకు వస్తే మీ రాజకీయ నాయకులకు ముందు ముందు బుద్ధి చెప్తారు అని అన్నారు

## ఊట్కూరులో ఘనంగా గణేష్ నిమజ్జనం

**బహుమతులు ప్రధానం చేసిన ఎస్పీ**





**ఊట్కూర్ మండలం /** ఉట్కూర్ లో శుక్రవారం ఘనంగా వినాయక నిమజ్జనం భక్తులు నిర్వహించారు. ఉట్కూర్ లో 22 వినాయక మండపాలను భక్తులు ఏర్పాటు చేసి నవరాత్రులు భక్తిశ్రద్ధలతో పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఉత్సవాలు భాగంగా గురువారం రాత్రి వినాయకుల శోభాయాత్రను చేపట్టారు. యువతి యువకులు భజనలు కోలాటం నృత్యాలు చేస్తూ శోభాయాత్ర లో పాల్గొన్నారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వినాయక మంటపాలకు మమెంటోలను నారాయణపేట ఎస్పి యోగేష్ గౌతమ్ చేతుల మీదుగా అందించారు. శివాజీ నగర్ మంటపానికి మొదటి బహుమతి, శ్రీరాం నగర్ మంటపానికి ద్వితీయ బహుమతి అందించారు. గురువారం రాత్రి మంత్రి శ్రీహరి పాల్గొని వినాయకులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఉత్సవ సమితి అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి అరవింద్ కుమార్, ప్రధాన కార్యదర్శి గరిడి లక్ష్మారెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్, సూర్య ప్రకాష్ రెడ్డి, ఎంగలి రాములు, భరత్, వడ్ల మోనప్ప, భీమ్ రాజ్, వెంకట్ నారాయణ, జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు

## వినాయకుడి లడ్డూని వేలం పాటలో దక్కించుకున్న రవీందర్ రెడ్డి సురేఖ



**సెప్టెంబర్ 5 తలకొండపల్లి:**చంద్రధన గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో వినాయకుడి లడ్డూ వేలం పాటలో ఎన్నెట్లా జంగారెడ్డి సావిత్రమ్మ కుమారుడు రవీందర్ రెడ్డి సురేఖ ఒక లక్ష రూ,81వేల16 రూపాయలకి ప్రసాదాన్ని శుక్రవారం సొంతం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేశుడి ఆశీస్సులతో ఈసారి నా కల నెరవేరిందని లడ్డూను దక్కించుకోవడం తన అదృష్టమని రవీందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో రాఘవేందర్, కుమార్, శంకర్ రెడ్డి, ఉదయ్, అంజల్ రెడ్డి, మధు, రామకృష్ణ, దామోదర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సత్తయ్య, విష్ణు, చిత్తరంజన్ దాసు, ఉదయ్, సుధాకర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జామియా మస్జిద్ లో అసారే ముబారక్ కార్యక్రమం



**షాద్ నగర్ సెప్టెంబర్ 05:**షాద్ నగర్ లో మొహమ్మద్ ప్రవక్త జయంతిని పురస్కరించుకొని శుక్రవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపల్ ఫరూక్ నగర్ లోని జామే మస్జీదులు ఇమామ్ సయ్యద్ షాబుద్దీన్, సయ్యద్ అజరుద్దీన్ హాఫెజ్ ఆధ్వర్యంలో ఘనంగా ఆ సారే ముబారక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముస్లిం మత పెద్దలు సయ్యద్ రావుఫ్ అలీ హాఫెజ్, మునవర్ అలీ హాఫేస్,షఫీ హాఫెజ్,సయ్యద్ నదీమ్ హాఫెజ్, షోయబ్ అత్తరి హాఫిజ్, యాకూబ్, లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రావుఫ్ అలీ హాఫెజ్ మాట్లాడుతూ... మహమ్మద్ ప్రవక్త స్తుతించిన పవిత్ర జలం త్రాగితే అన్ని రోగాలు సయమవుతాయని అన్నారు. శాంతి సహనానికి సఖ్యతకు, మహమ్మద్ ప్రవక్త బోధనలు చిహ్నం అని అన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ ప్రవక్త వెంట్రుకలను ప్రదర్శించారు. వీటిని తిలకించేందుకు ముస్లింలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ సభ్యులు, యువకులు, పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం వెంటనే యూరియా కొరాతనూ తీర్చాలి

**సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ అల్వాల వీరయ్య డిమాండ్**

**-మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం స్థానిక ప్రజా సంఘాల భవనంలో విలేకరుల సమావేశంలో కామ్రేడ్ వీరయ్య పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి ఈ సంవత్సరం ఖరీఫ్ కాలానికి దాదాపు 11 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా, కేంద్రం కేవలం ఇప్పటివరకు 5:20 లక్షల మెట్రిక్ యూరియా మాత్రమే సరఫరా చేసిందని వివరించారు, తెలంగాణ రాష్ట్రంలో యూరియా విషయంలో ప్రతి జిల్లా, మండల కేంద్రల్లో రైతన్నలు పడిగాపులు కాస్తూ ఎదురుచూస్తున్న యూరియా దొరకడం లేదని వివరించారు, రైతన్నలు అర్ధాకలీ తో పిఎసిఎస్ లా దగ్గర రాత్రి 4:30 గంటల నుండి క్యూ లైన్ లో ఉంటున్నారని వివరించారు యూరియా విషయంలో ఉదాహరణకి గత ఐదు రోజుల కింద




మరిపెడ కేంద్రంలోని, వేల మందితో ధర్నా నిర్వహించామని, తెలిపారు, కేంద్రం ఇప్పటికైనా తక్షణమే స్పందించి యూరియా సరఫరా చేయాలనీ డిమాండ్ చేశారు, రాష్ట్రంలో రైతన్నలు పిఎసిఎస్ కేంద్రాల వద్ద మరియు ఎరువుల దుకాణాల వద్ద నైటు,పగులు పడిగా పలు కాస్తున్నారని తెలియజేశారు, యూరియా విషయంలో రాష్ట్ర ప్రభుత్వ చొరవ మరింత పెరగాలని చెప్పారు, రాష్ట్ర ప్రభుత్వం కేవలం కేంద్రం ఇవ్వడం లేదనే సాకుతో వాళ్ల మీద వదిలేస్తున్నారు తప్ప, గట్టి ప్రయత్నం చేయడం లేదని విమర్శించారు, మన రాష్ట్రంలో వరి ,పత్తి లక్షల హెక్టార్లలాల్లో సాగు అవుతుందని తెలంగాణ రాష్ట్రం దేశంలోనే వరి పండించడంలో మొదటి స్థానంలో ఉందని తెలియజేశారు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి యూరియానూ వెంటనే సరఫరా డిమాండ్ చేశారు లేకుంటే రాష్ట్రంలో యూరియా ఉద్యమం తప్పదని మరొకసారి హెచ్చరించారు ఈ కార్యక్రమం లో సిపిఐ ఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, మండల ఆర్గనైజర్ బాణాల రాజన్న మండల కమిటీ సభ్యులు బోడపట్ల రాజశేఖర్, కందాల రమేష్ తదితరులు పాల్గొన్నారు

## 28 సంవత్సరాల తర్వాత గురుపూజోత్సవం కార్యక్రమం

**పూర్వ విద్యార్థులు**

**-మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీ రాఘవ విద్యానికేతన్ హై స్కూల్ మరిపెడ బంగ్లా లో 1996-97 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఈరోజు సెప్టెంబర్ 5 గురుపూజోత్సవ కార్యక్రమంలో 28 సంవత్సరాల తర్వాత గురువులను ఘనంగా సన్మానించారు వివిధ ప్రాంతాలలో స్థిరపడిన విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అందరూ ఒకే వేదికగా కలుసుకొని చాలా సంతోషంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు ఆనాటి ఉపాధ్యాయులు విద్యార్థులు కలుసుకొని గతకాల స్మృతులను గుర్తుకు తెచ్చుకొని ఆనందంలో మునిగిపోయారు



విద్యార్థుల యొక్క ఈ గురుభక్తిని మెచ్చుకొని వీరు భావితరాలకు ఆదర్శంగా ఉండాలని ఈ బ్యాచ్ వారు ప్రతి సంవత్సరము మరిపెడ బంగ్లా లోని ఏదో ఒక సామాజిక కార్యక్రమంలో పాల్గొంటున్నారని గుర్తు చేసుకున్నారు మానవసేవయే మాధవసేవ కావున మీరు ప్రతి సంవత్సరము ఏదో ఒక కార్యక్రమం చేయాలని ఆకాంక్షించారు వారు వారి కుటుంబాలుక్షేమంగా ఉండాలని దీవించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీ కుదురుపాక అబ్బయ్య మరియు ఉపాధ్యాయులు కత్తి నాగన్న సిహెచ్ కోటిరెడ్డి నరేందర్ కుదురుపాక రాజేందర్ రేపాల యాదయ్య నాళ్ల వెంకటేశ్వర్లు వెంకోబా మరియు సాయి సందీపనీ కళాశాలల కరస్పాండెంట్ రాచకొండ రామచంద్రయ్యలు మరియు ఆనాటివిద్యార్థులు చలమల్ల సతీష్ రెడ్డి రత్నం భాస్కర్ తుత్కు ఉపేందర్ మరియు లైవ్ లో అందరూ విద్యార్థులు పాల్గొని వారి ఆనందాన్ని సంతోషాన్ని వ్యక్తం చేశారు

## ఉపాధ్యాయులు విద్యార్థులకే కాక తోటి ఉపాధ్యాయులకు ప్రేరణ కావాలి - కలెక్టర్ సిక్త పట్నాయక్

**నారాయణపేట్ జిల్లా** / జిల్లా కేంద్రంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీమతి సిక్త పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై, అంకితభావంతో బోధనలో ప్రతిభ కనబరిచిన 51 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులు. వారు పాఠ్యాంశాల బోధనకే పరిమితం కాకుండా, పిల్లల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, సమాజానికి ఉపయోగపడే గుణాలు నాటుతున్నారు. ఈ రోజు సత్కరించబడిన ఉపాధ్యాయులు కేవలం విద్యార్థులకు మాత్రమే కాకుండా, తోటి ఉపాధ్యాయులకు కూడా ఆదర్శంగా నిలవాలి" అన్నారు.ఆమె ఇంకా "ఇటీవలి పదవ తరగతి ఫలితాల్లో జిల్లా మెరుగైన స్థానం సాధించింది. ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ ఎల్ ఎన్) అమలులో మా జిల్లా జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందింది. ఇవన్నీ ఉపాధ్యాయుల కృషి వల్లే సాధ్యమయ్యాయి. ఇలాంటి స్ఫూర్తిని ఇకముందు కూడా కొనసాగించాలి" అని పిలుపునిచ్చారు.కలెక్టర్ ప్రత్యేకంగా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నరసింహ,పి యస్ ఎచ్ యం కున్సీలను ప్రస్తావిస్తూ %-% "జిల్లాకు ఇలాంటి గౌరవం తెచ్చిన ఉపాధ్యాయులు మిగతావారికి ఆదర్శంగా నిలుస్తారు" అని ప్రశంసించారు.అదనంగా ఈ సందర్భంగా స్కర్ట్ గుర్తించిన ఎనిమిది బెస్ట్ ప్రాక్టీస్ పాఠశాలలకు, మంచి పుస్తకం వారి సౌజన్యంతో ఆలోకి ఫౌండేషన్ నుండి పది వేల రూపాయల విలువైన"గిఫ్ట్-ఏ-లైబ్రరీ"ని అందించడం విశేషంగా నిలిచింది.





కలెక్టర్ మాట్లాడుతూ "విద్యా రంగం వేగంగా మారిపోతోంది. డిజిటల్ లెర్నింగ్, ప్రాజెక్ట్ ఆధారిత బోధన పద్ధతులు, సృజనాత్మక తరగతి గది కార్యక్రమాలు ఉపాధ్యాయులు తప్పనిసరిగా అమలు చేయాలి. ప్రభుత్వంచే అందిస్తున్న వనరులను సద్వినియోగం చేస్తే జిల్లాలో విద్యా ప్రమాణాలు మరింత ఉన్నత స్థాయికి చేరతాయి" అని సూచించారు.ఈ సందర్భంగా వేదికపై జీహెచెం భాగ్యలక్ష్మి, జీహెచెం శంకరయ్య ప్రసంగించి ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు.జిల్లా విద్యా అధికారి గోవిందరాజు మాట్లాడుతూ "ఉపాధ్యాయులు పిల్లల మనసుల్లో నిలిచిపోయేలా బోధన చేయాలి. బోధన విద్యార్థులకు జీవితాంతం గుర్తుండేలా, వారికి మార్గదర్శకత్వం చూపేలా ఉండాలి" అని అన్నారు.కార్యక్రమంలో జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి విద్యాసాగర్, సెక్టోరల్ అధికారులు నాగార్జున రెడ్డి, శ్రీనివాస్ యాదయ్య శెట్టి, సూపరింటెండెంట్ నరసింహ రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ "ఉపాధ్యాయుల సేవలకు లభించిన గుర్తింపు మాకు మరింత ఉత్సాహం, బాధ్యతను పెంచుతోంది" అని అభిప్రాయపడ్డారు. సత్కారం పొందిన ఉపాధ్యాయులు"ఈ గౌరవం మా కోసం ప్రేరణ. విద్యార్థుల అభ్యాస అభివృద్ధికే కాక, తోటి ఉపాధ్యాయులను కూడా ఉత్తేజపరిచేలా కృషి చేస్తాం" అని తెలిపారు.కార్యక్రమంలో ప్రసంగాలతో ఉపాధ్యాయుల పట్ల తమ కృతజ్ఞతను తెలియజేస్తూ, వేడుక వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు.చివరగా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ - "మీ కృషి వల్లనే రేపటి సమాజం జ్ఞాన సమాజంగా రూపుదిద్దుకుంటుంది" అని అన్నారు.

## కురవి పెద్ద చెరువు వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన డి.ఎస్.పి తిరుపతిరావు.

**కురవి ఎస్సై జి.సతీష్ ,ఆర్ ఐ నెల్లూరి రవి కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న పర్యవేక్షణ...**

**క్రేన్ సౌకర్యాన్ని కల్పించిన ఆర్ఐ రవికుమార్...**

**కురవి :** కురవి మండల కేంద్రంలో వినాయక నిమజ్జన కార్యక్రమంలో భాగంగా కురవి పెద్ద చెరువు వద్ద గజాననుని నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పెద్ద చెరువు చుట్టూ పక్కల చెరువును పరిశీలించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని సంపూర్ణంగా విజయవంతం చేయాలని మహబూబాబాద్ డిఎస్పి తిరుపతి రావు సిబ్బందిని కోరారు.
కురవి ఎస్సై గండ్రాతి సతీష్ మాట్లాడుతూ..



కురవి మండల కేంద్రంలో వినాయక నిమజ్జన కార్యక్రమానికి వచ్చే భక్తులు భక్తి శ్రద్దలతో పాల్గొనాలని, మరీ ముఖ్యంగా



యువత ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా,వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ముందుండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. నిమజ్జనం జరిగే ప్రదేశాలలో పారిశుద్ధ్య లోపాలు లేకుండా చూడాలని గ్రామ పంచాయతీ సిబ్బందిని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ఉన్నతాధికారులు ,వైద్యాధి కారులు,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు రిపోర్టుపై భగ్గుమన్న బీఆర్ఎస్




**కాంగ్రెస్ సర్కార్ కు వ్యతిరేకంగా భారీ నిరసన**

**రంగారెడ్డి: (దూసరి నరసింహ) -**

**కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు నివేదిక సమర్పించిందని ఆరోపిస్తూ**

**శంషాబాద్ మండలం:** రంగారెడ్డి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ నిరసన చేపట్టారు. మండల పార్టీ అధ్యక్షులు మంచర్ల మోహన్ రావు గారి పర్యవేక్షణలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది.ఈ నిరసన కార్యక్రమంలో సుమారు 150 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ మల్కారం, పీఏసీఎస్ చైర్మన్ బుర్క సతీష్, ఆర్బీ నగర్ కౌన్సిలర్ కనుమల్ల శ్రీనివాస్, త్రినేత్ర ఫౌండేషన్ చైర్మన్ మడపాటి పరమేశ్వరి, శంకర్ రెడ్డి, చక్రధర్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి గౌస్ పాషా, వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహేష్ యాదవ్, కొమ్మ గోపాల్, పరంధాములు, భాస్కర్, రమేష్, మురళి, అలాగే వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు ఈ నిరసనలో పాల్గొన్నారు.?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ప్రాజెక్టు వల్ల తెలంగాణకు జరిగిన ప్రయోజనాలను విస్మరించి, నిరాధారమైన ఆరోపణలతో తప్పుడు నివేదిక ఇచ్చిందని మండిపడ్డారు. తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమం ఉద్రిక్తంగా సాగింది.



## షాద్ నగర్ లో పలు విఘ్నేశ్వర స్వామి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్





**షాద్ నగర్ సెప్టెంబర్05:**షాద్ నగర్ మున్సిపాలిటీలోని 25 వ వార్డులో నవ భారత్ గణేష్ మండల్ వారి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుడు వద్ద షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదేవిధంగా 8వ, 22వ వార్డులో ప్రతిష్టించిన గణనాథుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం,అగ్గనూర్ బస్వం, శ్రీకాంత్ రెడ్డి,రఘుమ రెడ్డి, నల్లమోని శ్రీధర్,యాదిగిరి యాదవ్, జయ ప్రకాష్,శంకర్, అనిల్ కుమార్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ నిమజ్జనం



**ఊట్కూర్ మండలం /** ఉట్కూర్ లో శు క్రవారం ఘనంగా వినాయక నిమజ్జనం భక్తులు నిర్వహించారు.కొత్తపల్లి గ్రామంలో 7 వినాయక మండపాలను భక్తులు ఏర్పాటు చేసి నవరాత్రులు భక్తిశ్రద్ధలతో పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఉత్సవాలు భాగంగా గురు వారం రాత్రి వినాయకుల శోభాయాత్రను చేపట్టారు. యువతి యువకులు భజనలు కోలాటం నృత్యాలు చేస్తూ శోభాయాత్ర లో పాల్గొన్నారు. లడ్డు వేలంలో భాగంగా శ్రీరామ్ యూత్ అసోసియేషన్ గణనాథుని లడ్డు రూ.22000 వేలకు కుమ్మరి సురేష్ గణనథుని లడ్డు దక్కించుకున్నారు.కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు లడ్డును కుమ్మరి సురేష్ దంపతులకు అందజేశారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు,యువతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శంషాబాద్ కాముని చెరువులో నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన




**శంషాబాద్, సెప్టెంబర్ 5:**వినాయక నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో శంషాబాద్ మున్సిపల్ అధికారులు కాముని చెరువులో వినాయక నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మంగళవారం ఈ ఏర్పాట్లను మాజీ కౌన్సిలర్ అజయ్, యువ నాయకుడు తోకల మురళీకృష్ణ ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వినాయక నిమజ్జనం కోసం వచ్చే భక్తులంతా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా కరెంటు వైర్లకు తగలకుండా జాగ్రత్తలు పాటించాలని, శాంతియుత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలు పూర్తిచేయాలని కోరారు. మున్సిపల్ అధికారులు భక్తుల సౌకర్యం కోసం క్రేన్లు, లైటింగ్, భద్రతా చర్యలు వంటి అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేపట్టాలని సూచించారు.

## వినాయక మండపాన్ని సందర్శించిన సీపీఐ నాయకులు



**శంషాబాద్, సెప్టెంబర్ 5, 2025):** శంషాబాద్ మండల పరిధిలోని ప్రకాష్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని ఈరోజు సీపీఐ రాష్ట్ర సమితి నాయకులు పర్వతాలు, మాజీ కౌన్సిలర్ రేఖ గణేష్ గుప్తా, రంగారెడ్డి జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యుడు రాచమల్ల యాదగిరి, మండల కార్యదర్శి నర్రగిరి, బి.ఓ.సి. జిల్లా అధ్యక్షుడు అన్నకు ప్రభు సందర్శించారు. ఈ సందర్భంగా వారు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా నాయకులతో పాటు పలువురు స్థానిక ప్రజలు కూడా పాల్గొన్నారు.

## పోడూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బొలిశెట్టి భాను ప్రకాష్ నాయుడు

**రెండోసారి భాను ప్రకాష్ ను వరించిన అధ్యక్ష పదవి**
**భాను ప్రకాష్ కు పలువురు అభినందనలు**
**తన పదవి కారకులకు, అభినందించిన వారికి కృతజ్ఞతలు**



**పోడూరు, సెప్టెంబర్ 5 :** పోడూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బొలిశెట్టి భాను ప్రకాష్ నా నాయుడు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ఉత్తర్వులు అందాయని ఆయన తెలిపారు. భానుప్రకాష్ పోడూరు మండలంలోని వేడంగి స్వగ్రామం. ఆయన తండ్రి రామలింగేశ్వరస్వామి కాంగ్రెస్ నాయకుడు కావడంతో భానుప్రకాష్ కాంగ్రెస్ పార్టీ పట్ల చిన్నతనం నుంచి ఆసక్తి ఏర్పడింది. దీంతో ఓటు హక్కు పొందని వయస్సు నుండి కాంగ్రెస్ జెండా పట్టుకున్నారు. కాంగ్రెస్ లో చేరిన నాటినుండి ఆ పార్టీలోనే కొనసాగుతున్నారు. దీంతో రెండోసారి మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.పార్టీ ప్రతిష్ట కోసం నియోజకవర్గంలో జిల్లా నాయకులతో కలిసి తన వంతు కృషి చేస్తున్న భాను ప్రకాష్ కు పార్టీ అధికారంలో లేకపోయినా ఇతర పార్టీల వైపు చూడకుండా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తూ పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలను పాలకొల్లు నియోజకవర్గంలోనూ పోడూరు మండలంలోని అమలు చేయడంలో తన వంతు పాత్ర పోషిస్తున్న భాను ప్రకాష్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకరిగా గుర్తింపు పొందారు భాను ప్రకాష్ జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి పార్టీ సమావేశాలకు సైతం తప్పనిసరిగా హాజరవుతుంటారు.ఆ గుర్తింపుతో 2వ సారి ఆయన మండల పార్టీ అధ్యక్షులుగా నియమితు లయ్యారు. తనకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పని చేయడానికి అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డికి జిల్లా అధ్యక్షులు పాతపాటి హరికుమార్ రాజు కు తనకు మద్దతుగా నిలిచిన పాలకొల్లు నియోజకవర్గ నాయకులకు భాను ప్రకాష్ కృతజ్ఞతలు తెలిపారు.

## తుమ్మలపల్లికి విశిష్ట ప్రతిభా పురస్కార సన్మానం

**పాలకొల్లు పుట్టిన గడ్డపై జాతీయ తెలుగు సారస్వత పరిషత్తు 4వ అంతర్జాతీయ లఘు చలనచిత్ర పోటీలు**
**20 ఏళ్లలో 114 చిత్రాలు నిర్మించి.. ఆగస్టు 15న ఒకేసారి 15 చిత్రాలు ప్రారంభించిన ఘనుడు**

**పాలకొల్లు, సెప్టెంబర్ - 5 :**పుట్టేటప్పుడు నువ్వు ఎవరో ఈ ప్రపంచానికి తెలియకపోవచ్చు కానీ నువ్వు మరణించేటప్పటికి నువ్వు ఎవరో ఈ ప్రపంచానికి తెలియాలి. పాలకొల్లులో ఒక మధ్యతరగతి కుటుంబంలో పుట్టి ఒక శక్తిగా ఎదిగి ప్రపంచంలో ఎవరూ చేయలేని సాహసాలు చేశారు తుమ్మలపల్లి రామ సత్యనారాయణ.తెలుగు సినిమా చరిత్రలో 114 చిత్రాలు నిర్మించి ఆగస్టు 15న ఒకేసారి 15 సినిమాలను ప్రారంభించి 9 ప్రపంచ రికార్డుల్లో స్థానం సంపాదించుకున్నారు తుమ్మలపల్లి. ఆయన విద్యాభ్యాసం అంతా పాలకొల్లులోనే జరిగింది.కళలకు పుట్టినిలైన పాలకొల్లు నుంచే 75 మంది అతిరధమహరధులు సినిమా ప్రపంచంలో జెండా ఎగిరేసారు. దాసరి నారాయణరావు,కోడి రామకృష్ణ,పినిశెట్టి,అల్లు రామ లింగయ్య, చలం లాంటి ఎందరో మహానుభావులు ఉన్నారు. అలాంటి పాలకొల్లులో పుట్టడం నాకు గర్వకారణం తుమ్మలపల్లి చెప్పడం ప్రత్యేకం.2004లో సుమన్ హీరోగా నిర్మాతగా, ఎస్పీ సింహ చిత్రంతో తొలి సినిమా ప్రారంభించి ఒక ఏడాదిలో 13 చిత్రాలు నిర్మించి భారత్ వరల్డ్ రికార్డ్స్ స్థానం సంపాదించారు తుమ్మలపల్లి. 20 ఏళ్లలో 114 సినిమాలు నిర్మించి 2025 ఆగస్టు 15వ తేదీన ఒకే రోజు 15 చిత్రాలు ప్రారంభం చేయటం చాలా సాహసం తన పేరును ఇలాంటి అరుదైన 9 ప్రపంచ రికార్డులు నమోదు చేసుకున్న తుమ్మలపల్లి రామ సత్యనారాయణని ఈరోజు పాలకొల్లులో తెలుగు సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో లో అతి రధ మహారథుల సమక్షంలో జరుగుతున్న షార్ట్ ఫిలిమ్స్ కాంపిటేషన్ బహుమతి ప్రధానోత్సవంలో కేంద్ర మంత్రి చేతుల మీదుగా విశేష ప్రతిభ అవార్డు తీసుకోవడం మన పాలకొల్లుకే ఎంతో గర్వకారణం. ఏటా ప్రతిభావంతులైన ఎంతో మందికి అవార్డులతో ఘనంగా సత్కరించి పాలకొల్లు ఋణం తీర్చు తీర్చుకోవడమే అంటున్నారు రామ సత్యనారాయణ.నేను పుట్టిన గడ్డపై నాకు విశిష్ట ప్రతిభా పురస్కార సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసిన సందర్భంగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



## ఈనెల 26న జరిగే టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

**నేషనల్ కౌన్సిల్ సభ్యులు బి. దేవేందర్**

**, రాజేంద్రనగర్ డివిజన్ శంషాబాద్ :**ఈనెల 26న జరిగే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ యూనియన్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు బి. దేవేందర్ అన్నారు. మంగళవారం శంషాబాద్ సిద్ధాంతి లోని బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్లో టిడబ్ల్యూజేఎఫ్ రాజేంద్రనగర్ డివిజన్ స్థాయి సమావేశం డివిజన్ అధ్యక్షులు అలమనేటి గోపాల్ అధ్యక్షతన జరిగింది. యూనియన్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఇలిటం బుచ్చన్న గత సమావేశాల నుంచి నేటి వరకు జరిగిన కార్యక్రమాలపై కార్య దర్శి నివేదిక ప్రవేశపెట్టారు. సభ్యుల అందరి అభిప్రాయాలు తీసుకుని జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా జాతీయ కౌన్సిల్ సభ్యుడు బీ దేవేందర్ మాట్లాడుతూ ఫెడరేషన్ సభ్యులందరూ హోదాల తో సంబంధం లేకుండా మహాసభలను విజయవంతం చేయ దానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. యూనియన్ మూడవ మహాసభలు




మహేశ్వరం నియోజకవర్గంలో జరుగుతున్నాయని అన్నారు. జిల్లా కమిటీ సూచించిన విధంగా రాజేంద్రనగర్ డివిజన్ కమిటీ సభ్యులు ముందుకు కదలాలన్నారు. తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి జర్నలిస్టులకు ప్రభుత్వాలు చేసిన లబ్ధి ఏమీ లేదన్నారు. ఇండ్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజు రాయితీ, ఉద్యోగ భద్రత వృత్తి గౌరవాన్ని పెంపొందించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాల్సిన అవసరం ఉందన్నారు. బుచ్చన్న మాట్లాడుతూ జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపులను తూచా తప్పకుండా అమలు చేస్తామని




తెలిపారు. డివిజన్ అధ్యక్షులు ఏ. గోపాల్ మాట్లాడుతూ చర్చించిన అంశాలను వెంటనే అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సలహాదారు కె. యాదయ్య, కోశాధికారి భానుమూర్తి, , ఉపాధ్యక్షులు పి. నర్సింహ యాదవ్ , సహాయ కార్యదర్శులు యాదగిరి, మద్దూరి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి రాచమల్ల జ్ఞానేశ్వర్, పి. విక్రమ్ కుమార్ , విజయ్ కుమార్, పి. శ్రీకాంత్ గౌడ్ , సుధీర్ కుమార్, కిట్టు ప్రసాద్, హరీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది

**రైతులకు రెండు లక్షల రూపాయల రుణ మాఫీ చేసింది ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ**

**ములుగు:** రైతన్నలు వరి వేస్తే ఉరే అని అన్నది మీ నాయకుడు కేసీఆర్ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ 10 ఏండ్లు అధికారంలో ఉంది , కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉంది కానీ రైతులను పట్టించుకున్న దాఖాలు లేవు నేడు స్థానిక సంస్థ ఎన్నికలు ఉన్నందున ముందస్తుగా బీఆర్ఎస్ , బిజేపీ పార్టీ నాయకులు కుమ్మక్కై రైతులను పంట నష్ట పరిహారం పేరున తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మేడారం జాతర సందర్భంగా అదే పార్టీకి చెందిన తాడ్వాయి మండల పార్టీ అధ్యక్షుడికి సంబం ధించిన 5 ఎకరాల భూమిని లాక్కొని మానవత్వము లేకుండా కనీసం వారి ఇంట్లో ఒక్కరికి కూడ ఉద్యోగం కేటాయించదు అంతేకాకుండా జిల్లా అధ్యక్షులు కానీ పార్టీ నాయకులు కానీ అతనికి సహకరించిన సందర్భం లేదు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆత్మ పరిశీలనచేసుకొని మాట్లాడాలనిఅన్నారు. మేడారం , మరియు




చుట్టు పక్కల గ్రామాల రైతులకు నష్టం జరుగుతున్నది వాస్తవమే కానీ గత పదేండ్ల కాలంలో మన ములుగు జిల్లాకు జెడ్పీ చైర్మన్ , జెడ్పీ వైస్ చైర్మన్ , జెడ్పీటీసీలు ,ఎంపీటీసీలు , ఎంపీపీలు , సర్పంచులు ప్రజాప్రతినిధులు ఇంత మంది ఉన్నా కూడా అప్పుడు ఈ నాయకులకు రైతులు ఎందు కు గుర్తుకు రాలేదు అప్పుడు పంట నష్ట పరిహారం చెల్లించాలని సోయి లేదా అంటే రైతులంటే చిన్న చూపు కాబట్టి స్థానిక ఎన్నికలలో లబ్ధి పొందడం కోసమే బీఆర్ఎస్ , బీజేపీ కుట్రలు చేస్తుంది రైతులందరూ గమనించాలి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్చుకోలేక ఇలా రైతులను పంట నష్ట పరిహారం అనే పేరుతో రైతుల సమయాన్ని వృధా చేస్తూ వారి లబ్ధి కోసం పూట గడుపుతున్నారు పూటకో పార్టీని మార్చుకుంటూ పూట గడుపుతున్నా నాయకుల మాటలు రైతన్నలు నమ్మి మోసపోవద్దు .ఈసారి ఖచ్చితంగా రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క గారి దృష్టికి తీసుకువెళ్ళి రైతులకు జరిగే పంట నష్టం గురించి వివరించి , ప్రతి ఒక్క రైతన్నకు భూమి పట్టా ఉన్నవారికి , లేని వారికి కూడ కలెక్టర్ గారితో పరిశీలన చేయించి పంట నష్ట పరిహారం కింద న్యాయం జరిగేలా తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన రైతన్నలందరికి , అండగా ఉంటుందని తెలిపారు ఇర్ప సునీల్ దొర తాడ్వాయి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొలేం కృష్ణ దొర సిద్దబోయిన రానా రమేష్ , బొప్ప వినోద్ , చర్ప నేతాజీ చర్ప రవి

## గురువు అంటే మార్గదర్శకుడు, నిపుణుడు లేదా ఉపాధ్యాయుడు

**ఘనంగా ఉపాధ్యాయ(గురువు) దినోత్సవ వేడుకలు**
**ఉపాధ్యాయ దినోత్సవం సందర్బంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు**
**తమ కుంగ్ ఫు గురువు మాస్టర్ అహ్మద్ ఖాన్ ను ఘనంగా సన్మానించిన కుంగ్ ఫు విద్యార్థులు**

**షాద్ నగర్ సెప్టెంబర్05:**గురువు అంటే మార్గదర్శి, నిపుణుడు, ఉపాధ్యాయుడు అని, సాంప్రదాయకంగా, గురువు శిష్యుడికి లేదా విద్యార్థికి గౌరవప్రదమైన వ్యక్తి అని, గురువు శిష్యునికి జీవిత విలువలను నేర్పించే బోధకుడు, సాహిత్య జ్ఞానంతో పాటు, తన అనుభవ జ్ఞానాన్ని పంచేవాడు, విద్యార్థి జీవితంలో ఒక ఆదర్శ వ్యక్తి, స్ఫూర్తిదాయకమైన వ్యక్తి అని న్యూ పవర్ కుంగ్ ఫు శిక్షకుడు మాస్టర్ అహ్మద్ ఖాన్ అభిప్రాయపడ్డారు. నేడు సెప్టెంబర్ 5వ తేదీ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పరిగి రోడ్డు లోని రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయం ఎదురుగా కల గ్రౌండ్లో తన శిక్షణ విద్యార్థులతో కలిసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరిపించారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేయించి మరి తన విద్యార్థులకు వినిపించారు. ఉపాధ్యాయ

దినోత్సవ సందర్భంగా న్యూ పవర్ కుంఫు అకాడమీ విద్యార్థులు తమ గురువైన మాస్టర్ అహ్మద్ ఖాన్ ను శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు. మా కొరకై నిరంతరం శ్రమిస్తూ, యుద్ధ విద్యలలో విద్యార్థులు అందరినీ అపురూపంగా తీర్చిదిద్దుతున్న, కొత్త కొత్త టెక్నిక్స్ తో కుంగ్ ఫు, కరాటే యుద్ధ విద్యల్లో విద్యార్థులకు మంచి ప్రావీణ్యం సంపాదింపజేస్తున్న శిక్షకుడు అహ్మద్ ఖాన్ ను విద్యార్థులందరూ సన్మానించి, సత్కరించడం



పట్ల ఒక మంచి గురువు పై విద్యార్థుల భావనకు ప్రతీకమని శిక్షకుడు అహ్మద్ ఖాన్ సంతోషం వ్యక్తం చేశారు. ఆయన శిష్యులకై నిరంతరం పరితపించి, తమ జ్ఞాన బోధనలను, జ్ఞాన సంపత్తిని పంచి పెడుతున్న ప్రతి ఒక్క గురువుకు ప్రత్యేక శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శిక్షకుడు అహ్మద్ ఖాన్ తో పాటు పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సుల్తాన్ పల్లి లో భారీగా పలికిన లడ్డువేలం పాట

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 05.** మండల పరిధిలోని సుల్తాన్ పల్లి గ్రామంలో గణపయ్య వేల పాటలో 1,60,000కు యాటకారి హరి హరిచందన్ గణపయ్య లడ్డును వేలంపాటలో దక్కించుకున్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని సుల్తాన్ పల్లి గ్రామంలో శుక్రవారం ప్రగతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుని నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిమజ్జనం రోజు ఏర్పాటు చేసిన వేలంపాటలు ఒక లక్ష అరవై వేలకు యాటకార హరిచందన్ ముదిరాజ్ తండ్రి వేటకారి శ్రీరాములు ముదిరాజ్ దక్కించుకున్నారని తెలిపారు. వారికి భగవంతుడు యొక్క ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని ప్రగతి యూత్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.



## సున్నిమర్కజీ మీలాద్ కమిటీ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు అందజేత





**కరీంనగర్, సెప్టెంబర్ 05:-**సున్ని మర్కజి మీలాద్ కమిటీ కరీంనగర్ ఆధ్వర్యంలో గత ఆదివారం నిర్వహించిన సీరత్ ఇస్లామిక్ టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు అందజేశారు. గురువారం రాజీవ్ చౌక్ లో నిర్వహించిన చివరి ఆధ్యాత్మిక సదస్సులో ముంబై నుండి వచ్చిన ప్రముఖ ఇస్లామీయ ధార్మిక పండితుడు మౌలానా సాదిక్ రజ్వి చేతుల మీదుగా, సున్నీ మీలాద్ కమిటీ అధ్యక్షుడు హాఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ఆజం జ్యూవెల్లర్స్ యజమాని అబ్దుల్ కరీం జాహెద్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు నగదు తో పాటు పది తులాల సిల్వర్ మెడల్స్ ను అందజేశారు. మొత్తంలో 26 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా అందులోంచి డ్రా పద్ధతిలో విజేతలను ఎంపిక చేశారు. మొదటి బహుమతి 10వేల నగదు, 10తులాల వెండి మెడల్, రెండవ బహుమతి 5వేల నగదు, 10తులాల వెండి మెడల్, మూడవ బహుమతి 3వేల 10తులాల వెండి మెడల్, మిగతా 23మందికి సైతం 10తులాల వెండి మెడల్స్ ను అందజేశారు. అంతిమ ప్రవక్త అయినా మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని భవిష్యత్తు తరాలకు తెలియజేయడమే లక్ష్యంగా సున్నీ మర్కజీ మీలాద్ కమిటీ ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. విద్యార్థుల్లో మహమ్మద్ ప్రవక్త గొప్పతనాన్ని చిన్నప్పటి నుంచే వివరిస్తే వారి జీవితం ఆధ్యాత్మికంగా విద్యాపరంగా అహింసా పద్ధతిలో వాళ్ళ జీవితం సుఖశాంతులతో కొనసాగుతుందని ఇహ పరలోకాలలో సాపల్యత పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. ఇదే అంశాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రవక్త జీవిత చరిత్రపై ఇస్లామిక్ టాలెంట్ టెస్ట్ నిర్వహించామని రాబోయే సంవత్సరంలో మరింత మెలకువలతో విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడం కోసం పకడ్బందీగా పరీక్షను నిర్వహిస్తామని హాఫీజ్ యూసుఫ్ పేర్కొన్నారు.

## ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్ ను ఆవిష్కరించిన కేంద్రమంత్రి బండి సంజయ్





**కరీంనగర్, సెప్టెంబర్ 05:-**కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్లో ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్ ను ఆవిష్కరించారు. కరీంనగర్ జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్, సలహాదారులు సొల్లు అజయ్ వర్మ ల ఆధ్వర్యంలో ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఫోటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్స్ కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను, వివిధ అభివృద్ధి చర్యలను కేంద్ర హోం శాఖ మంత్రికి వివరించినట్లు తెలిపారు. కరీంనగర్ జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ హైదరాబాద్‌లో జరగబోయే ఫోటో ట్రేడ్ ఎక్స్‌పోలో దేశవ్యాప్తంగా ఉన్న ఫోటో, వీడియో టెక్నాలజీ కంపెనీలు, నూతన పరికరాలు, సాఫ్ట్‌వేర్లు, ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లు ప్రదర్శించబడతాయని, ఇది తెలంగాణ ఫోటోగ్రాఫర్లకు ఒక గొప్ప అవకాశమని తెలిపారు.ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ, ఫోటోగ్రఫీ రంగం ఆధునిక టెక్నాలజీతో ముందుకు వెళ్తోందని,ఫోటోగ్రాఫర్లకు అవసరమైన సహకారం అందిస్తామని చెప్పారు..అలాగే ఈ ఎక్స్‌పో విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవీందర్,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తుమ్మ చందు ,జిల్లా కోశాధికారి బొంగోని మధుసూదన్,జాయింట్ సెక్రెటరీ ఎండి కాజా ,నిషానిశంకర్ ,బొల్లం శ్రీకాంత్ ,బైరి శేఖర్, సాగర్, రాజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నెల తరవాత.. దేవుడి హుండీ సొమ్మును తిరిగి అక్కడే ఉంచిన దొంగలు




**అనంతపురం :** అనంతపురం జిల్లాలో ఈ ఆసక్తికర సంఘటన చోటుచేసుకుందినెల క్రితం ఆలయంలోని హుండీని ఎత్తుకెళ్లిన దొంగలు.. అందులోని డబ్బును తిరిగి తెచ్చి అక్కడే పెట్టి వెళ్లారుబుక్కరాయసముద్రం దగ్గర చెరువు కట్ట వద్ద వున్న ముసలమ్మ ఆలయం లో హుండీ ని ఎట్టుకెళ్లిన దొంగలు. హుండీలోని డబ్బు తో పాటు, దొంగలు ఒక లేఖ కూడా అక్కడ వదిలి వెళ్లారు. హుండీ లోని 1,86, 486 రూపాయల డబ్బు ను గుడిలో పెట్టారుడబ్బులు దొంగలించిన తర్వాత తమ పిల్లల ఆరోగ్యం బాగాలేదని అందుకే డబ్బును తిరిగి గుడిలో పెడుతున్నామని లేఖ లో పేర్కొన్న దొంగలు

## అనంతపురంలో వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ప్రెస్ మీట్




**అనంతపురం :**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం చేసే కుట్రలు జరుగుతున్నాయి రాష్ట్ర వ్యాప్తంగా 10 మెడికల్ కాలేజీలను ప్రైవేటు కు అప్పగించటం దుర్మార్గం మెడికల్ కాలేజీల ను మంత్రి నారాయణ కు అప్పగించే కుట్రలువైఎస్ జగన్ మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టారు ఇవి పూర్తి అయితే అదనంగా 2500 మెడికల్ సీట్లు వచ్చేవి ఆరోగ్యశ్రీ పథకాన్ని చంద్రబాబు సర్కార్ నిర్వీర్యం చేస్తోందిఆరోగ్యశ్రీ స్థానం లో ఇన్సూరెన్స్ విధానం తీసుకురావడం దారుణం చంద్రబాబు సర్కార్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తామని అన్నారు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

## ఎల్లార్తి గ్రామంలోసర్పంచ్ కురువ చాముండేశ్వరి ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడం జరిగింది



**హొళగుందా :**ఎల్లార్తి గ్రామంలో గ్రామ సర్పంచ్ కురువ చామండీశ్వరి ఆధ్వర్యం లో గ్రామం లో విద్యుత్ దీపాలు ప్రతి స్థంభంనికి వేయడం జరిగింది జిల్లా ఉపాధ్యాక్షుడు యస్ కె గిరి మాట్లాడుతూ గ్రామం లో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తాం ఎల్లార్తి హజరత్ షేక్షవలి సాహెబ్ హాజరత్ షాషావలి సాహెబ్ ఊరుసు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తాం అన్నారు ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ షాపి స్వచ్ఛ అంబ్సెండర్ ఈరన్న శేష ఫల్గొన్నారు

# పుస్తకం మస్తిష్క వికాస సాధనం

### (06 సెప్టెంబర్ : "జాతీయ పుస్తక పఠన దినోత్సవం" సందర్భంగా)

పుస్తకం విజ్ఞాన భాండాగారం. పుస్తకం హస్తభూషనమే కాదు మస్తిష్క వికాస సాధనం. సరస్వతి కొలువైన దేవాలయం గ్రంథాలయమే. విజ్ఞాన సమపార్జనకు మూల సూత్రం పుస్తక పఠనం. జ్ఞాన వితరణ మాద్యమం పుస్తకమే. పుస్తకాన్ని నమ్మిన వాడు మహాజ్ఞాని అవుతాడు. పుస్తకాన్ని వ్యతిరేకించిన వాడు నిక్కంగా అపర అజ్ఞాని అవుతాడు. ఒక పుస్తకం వేల మెదళ్లను వెలిగించే జ్ఞానదీపం. పుస్తకాలు కొలువుదీరి సరస్వతీ నిలయాలు గ్రంథాలయం మాత్రమే. గ్రంథాలయంలో పుస్తక దర్శనంతో మనో విస్తృతి విస్తరిస్తుంది, ప్రపంచం కళ్ల ముందు కదలాడుతుంది. పుస్తక పఠన ప్రాధాన్యాన్ని గుర్తించిన పౌర సమాజం ప్రతి ఏట 06 సెప్టెంబర్ రోజున ప్రపంచవ్యాప్తంగా "జాతీయ పుస్తక పఠన దినోత్సవం (నేషనల్ రీడ్ ఏ బుక్ డే)"ను నిర్వహించుట ఆనవాయితీగా మారింది. పుస్తకాలు చదవడం ఓ నిత్య అభిరుచిగా మారాలి. పుస్తకం చదవని రోజు మనసు కుదురుగా ఉండకూడదు. మనం చదువుకున్న రోజుల్లో పాఠ్య పుస్తకాలు చదువుతాం, ఉద్యోగ ఉపాధుల్లో మునిగినపుడు కూడా తీరిక సమయాల్లో పలు ఆసక్తికర పుస్తకాలను పఠించడం అనబడే అలవాటును కొనసాగించాలి. ఈ రోజున ప్రత్యేకంగా పిల్లలు లేదా సీనియర్ సిటిజన్స్ సమక్షంలో వారికి నచ్చిన కథలు లేదా ఆసక్తికర అంశాలకు సంబంధించిన పుస్తకాలను గట్టిగా చదివి వినిపించడం కూడా చేయవచ్చు. దీని వల్ల మనకే కాకుండా విన్న వారికి కూడా జ్ఞానం కొంత వరకైనా అబ్బుతుంది. పుస్తకాలు వెలకట్టలేని వినోదాలు, విజ్ఞానాన్ని అందించే ఉపకరణాలు, కాల యంత్రాలు కూడా. కామిక్ పుస్తకాలు, ఈ-పుస్తకాలు, ఆడియో పుస్తకాలు కూడా నేటి డిజిటల్ ప్రపంచంలో అందుబాటులోకి రావడం శుభపరిణామం. పిల్లలతో రోజు 10 నిమిషాలు కథల పుస్తకాలు చదవడంతో వారిలో ఆశావహ దృక్పథం క్రమంగా పెరుగుతుందని గమనించారు.

**లుక్ కల్చర్ వద్దు - బుక్ కల్చరే ముద్దు:**

డిజిటల్ అంతర్జాల వలలో విశ్వమే కుగ్రామం అయ్యింది. అరచేతిలో స్మార్ట్ వైకుంఠం తిష్ట వేసింది. గూగులమ్మ ఒడిలో పుస్తకాలు దాక్కుంటున్నాయి. బుక్ కల్చర్ మాయమై లుక్ కల్చర్ ప్రత్యక్షం అవుతున్నది. గ్రంధాలయాలు అనాధలు అయిపోతున్నాయి. పుస్తకాలు నిరాదరణతో చిన్నబోతున్నాయి. చందమామ కథలు, బాలమిత్ర చతురతలు అంతరించాయి. బామ్మ ఒడికి దూరమై గూగులమ్మ పంచన చేరుతున్నారు యువత. పిల్లలతో పాటు పెద్దలు సహితం పుస్తకపఠనాన్ని త్యాగం చేసి చరవాణి/ల్యాప్‌టాప్/ట్యాబ్‌లతో స్నేహం చేస్తున్న విచిత్ర ఏఐ యుగం నడుస్తున్నది. విశ్వ మానవాళిని పుస్తక పఠనం వైపు ఆకర్షించడానికి, గ్రంధాలయాల ప్రాధాన్యాలను ఏకరువు పెట్టడానికి జాతీయ పుస్తక పఠన దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించడం సముచితంగా ఉన్నది. ఈ దినోత్సవంలో భాగంగా మనకు నచ్చిన ఒక కొత్త పుస్తకాన్ని చదవడం, పుస్తక పాఠక ప్రేమికులను సన్మానించుకోవడం, పుస్తక పఠన ప్రయోజనాలు, రచయితలను గుర్తించడం, పుస్తక పఠనాన్ని నమ్మి ఉన్నత స్థితులకు ఎదిగిన మేధావులను సన్మానించుకోవడం, పుస్తక పఠనమే ప్రధాన అంశంగా విద్యాలయాల్లో పోటీలను నిర్వహించడం, పుస్తకాల విక్రయశాలల సందర్శన, పుస్తక ప్రదర్శనల నిర్వహణ, పుస్తకాలు కొని వ్యక్తిగత లైబ్రరీలను నెలకొల్పడం, పిల్లలచేత నీతి కథల పుస్తకాలను చదివించడం, పఠనాసక్తి కలిగిన యువతకు ప్రోత్సాహకాలు ఇవ్వడం లాంటి పలు కార్యక్రమాలను ఈ దినోత్సవ వేదికగా నిర్వహించవచ్చు.

**పుస్తక పఠన ప్రయోజనాలు:**

ఒకసారి పుస్తక పఠన సాగర ఈతను ప్రారంభిస్తే, విషయ పరిజ్ఞాన తీరాలకు చేరుతూ విజేతలుగా నిలవడానికి ప్రయత్నించాలి. పాఠ్యాంశాలతో పాటు జనరల్ నాలెడ్జ్ పెంచగల ఇతర పుస్తకాలు, మ్యాగజీన్సు, పత్రికలు నిత్యం చదవడం అలవాటు చేసుకోవాలి. పుస్తకాన్ని చదివిన వారిని జ్ఞాన సరస్వతి దీవిస్తూ, ఉజ్వల భవిష్యత్తు, సమాజ గుర్తింపులను అందజేస్తుంది. పుస్క పఠన అభిరుచితో ఓపిక, జ్ఞాన సంపన్నత, ఏకాగ్రత, విద్యావంతులుగా ఎదగడం, మేధో వికాసం ఫలించడం, మానసిక ఒత్తిడిని తగ్గడం సహజంగానే జరుగుతుంది. పుస్తక పఠనం మెదడుకు వ్యాయామంగా పని చేసి చురుకుగా మార్చుతుంది. పుస్తక ఫలవంతమైన ఓ ఉత్సవంగా వర్ధిల్లుతుంది. పఠనం భారం కాదు, పరమానంద భరితం. పుస్తకాలను ప్రేమించిన వారిని ప్రపంచం అక్కున చేర్చుకుంటుంది. పుసేతక పఠనాన్ని బాల్యం నుంచే అలవాటు చేయాలని తల్లితండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించాలి. కత్తిని పదును చేయడానికి ఆకురాయి కావాలి. మెదడు చురుకుదనం పెంచడానికి పుస్తక పఠనం తోడవ్వాలి. పుస్తక పఠనంతో విషయ పరిజ్ఞానం, పారిభాషిక పదకోశం, ఆత్మవిశ్వాసం, లోకజ్ఞానం, శాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్య వికాసనం, జనరల్ నాలెడ్జ్, ఆకర్షనీయ వేతనం, సమాజంలో ఉన్నత స్థానం, కుటుంబ సంక్షేమం, వ్యక్తిత్వ అభివృద్ధి, పేరు ప్రఖ్యాతులు అప్రయత్నంగా, సులభంగా పెరుగుతాయి.నేటి ఆధునిక యువత గ్రంధాలయ దర్శనం చేస్తూనో లేదా నిదానంగా ఓ మూలన కూర్చొని అవసరం అనుకున్న పుస్తకాన్ని కొనుక్కొని పఠన ప్రపంచంలో మునిగిపోతూనో, జ్ఞాన సాగరం ఈదుతూ, ఎవరెస్టు శిఖరమంత ఎదుగుతూ, రేపటి విజ్ఞాన వివేకవంతుల సమాజ స్థాపనకు బాటలు వేసి భవిష్యత్తుకు బాధ్యత కలిగిన జ్ఞాన సంపన్నులను దేశానికి అందజేద్దాం, పుస్తకాన్ని నిత్య నేస్తంగా అక్కున చేర్చుకుందాం, దానిలోని భావరసాన్ని మస్తిష్కంలో నింపుకుందాం.

డాక్టర్ : బుర్ర మధుసూదన్ రెడ్డి

# ప్రవక్త చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలి

### ముస్లిం సమాజానికి మౌలాన సాధిఖ్ రజ్వి పిలుపు
### రాజీవ్ చౌక్ లో సున్నీ మర్కజీ మీలాద్ కమిటీ ఆధ్యాత్మిక సదస్సు విజయవంతం







**కరీంనగర్, సెప్టెంబర్ 05-**మహమ్మద్ ప్రవక్త జీవితం యావత్తు మానవజాతికి అనుసరణీయమని, ప్రవక్త సూచించిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని ముంబై నుంచి వచ్చిన మౌలానా సాధిఖ్ రజ్వి, ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. నగరంలోని రాజీవ్ చౌక్ లో సున్నీ మర్కజి మిలాద్ కమిటీ అధ్యక్షుడు హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి అధ్యక్షతన జరిగిన ఈద్ మీలాదున్నబీ ఆధ్యాత్మిక సదస్సు విజయవంతమైంది. మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా రబివుల్ అవ్వల్ మాసం సందర్భంగా నిర్వహించిన ఆధ్యాత్మిక బహిరంగ సభలో మౌలానా సాధిక్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త కేవలం ముస్లింలకే ప్రవక్త కాదని యావత్తు మానవులందరికీ కోసం పంపబడ్డటువంటి మహోన్నతుడు అన్నారు. వారసత్వంగా మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని కుల మతాల కతీతంగా, భవిష్యత్తు తరాలకు చెప్పాల్సిన బాధ్యత ప్రతి ముస్లింపై ఉన్నదని చెప్పారు. నేటి కంప్యూటర్, స్మార్ట్ ఫోన్ యుగంలో యువత, విద్యార్థులు పెడదారిన పట్టకుండా, చెడు వ్యసనాల బారిన పడకుండా మహమ్మద్ ప్రవక్త జీవిత సూత్రాలు చెప్పారని, వాటిని కుల, మతాలకు అతీతంగా తెలియజేయాల్సిన అవసరం ఖచ్చితంగా ఉందన్నారు. ఈ ఆధ్యాత్మిక సదస్సుకు దాదాపు 2000కి పైచిలుకు ముస్లింలు హాజరై విజయవంతం చేశారు. సదస్సుకు హాజరై విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి హాఫీజ్ యూసుఫ్ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆధ్యాత్మిక సదస్సు వేదికను పరిశీలించారు ఒకటవ పట్టణ స్టేషన్ సీఐ రామ్ చంద్రావు ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, జామియా మస్జిద్ అధ్యక్షుడు సయ్యద్ షాయూసఫోద్దీన్ ఖాద్రి రియాజ్, మౌలానా ఖయ్యుం జియాయి, మౌలానా అబుల్ కలాం మిస్బాహి, అయ్యుబ్ ఖాన్, హాబీబ్ ఖాద్రి, అబ్బాస్, యూసుఫ్ బేగ్, సయ్యద్ మునీరుద్దీన్ ఖాద్రి, సలావుద్దీన్, సోహైల్ రజ్వి, ఉమర్ ఖాద్రి, యూసుఫోద్దీన్ ఖాద్రి, బిలాలొద్దీన్ ఖాద్రి, సలీముద్దీన్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ పన్నుల భారం తగ్గింపు పట్ల బిజెపి శ్రేణుల సంబరాలు

### జిల్లా వ్యాప్తంగా ప్రధాని మోదీకి చిత్రపటానికి పాలాభిషేకం...
### ప్రజలకు భారీ ఊరట కలిగించే నిర్ణయం మోడీ ప్రభుత్వం తీసుకుంది...
### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి....





**కరీంనగర్, సెప్టెంబర్ 05-**నరేంద్ర మోదీ ప్రభుత్వం జీఎస్టీని సులభతరం చేస్తూ, పేద, రైతు, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకోవడం పట్ల బిజెపి శ్రేణులు సంబరాలు చేపట్టారు. జిల్లావ్యాప్తంగా ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేక కార్య క్రమాలు చేపట్టి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియ జేశారు. హుజురాబాద్ బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో జరిగిన ప్రధాని మోదీ చిత్రపట పాలాభిషేకం కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తీసుకుని ముందుకెళ్తోందన్నారు.తాజాగా జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల ప్రతీ పేద, మధ్యతరగతి కుటుంబానికి నేరుగా లాభం చేకూరబోతుందని తెలిపారు. దినసరి అవసరాల వస్తువులు, గృహ వినియోగ వస్తువులపై ధరలు తగ్గడం వల్ల జీవన వ్యయం గణనీయంగా తగ్గనుందని, పండుగల సమయంలో పేద కుటుంబాలకు ఇది నిజమైన బహుమతి అన్నారు.కాంగ్రెస్ పాలనలో పెరిగిన ధరలు, పెరిగిన పన్నుల భారం వల్ల ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు మోదీ జీఎస్టీ సంస్కరణలు ఊరట కలిగిస్తున్నాయన్నారు.. ఇది కేవలం ఆర్థిక ఉపశమనం మాత్రమే కాదు, పేదల అభ్యున్నతి పట్ల మోదీ ప్రభుత్వ నిబద్ధతకు నిలువుటద్దం లాంటిదన్నారు.దసరా - బతుకమ్మ పండుగకు ముందే పేదలకు మోదీ గిఫ్ట్ ఇచ్చారని , పండుగలో పేద కుటుంబాలు కూడా సంతోషంగా కొనుగోలు చేయగలిగేలా జీఎస్టీ పన్నుల భారాన్ని తగ్గించడం హర్షనీయమన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తోందని , పేద కుటుంబాల రోజువారీ ఖర్చులు తగ్గించడమే లక్ష్యం గా పనిచేస్తుందన్నారు. ఇంటి కి అవసరమైన నూనె, పేస్టు, సబ్బు, షాంపూ, బేబీ డైపర్స్.. ఇలా అనేక నిత్యవసర వస్తువులన్నింటినీ 18 శాతంనుంచి కేవలం 5 శాతం కి తగ్గించడం శుభపరిణామం అన్నారు. దీంతో రోజువారీ అవసరాలపై ప్రజలకు భారీ ఉపశమనం లభించనుందన్నారు. సెప్టెంబర్ 22 నుంచి నూతన జీఎస్టీ అమల్లోకి రానుందన్నారు. రాబోయే దసరా దీపావళి పండుగకు మిఠాయిలు, బట్టలు, వాహనాలు, ఎలక్ట్రానిక్స్ ఇవన్నీ ఇక మరింత చౌకగా లభించనున్నాయని తెలిపారు. ప్రధాని మోదీ నిజాయితీ గల పాలన వల్లే ఇది సాధ్యమని, మహిళలు, రైతులు, విద్యార్థులు, వ్యాపారులు అందరికీ లాభం జరగనుందని తెలిపారు. ముఖ్యంగా ఆరోగ్యరంగానికి భారీ ఊరట లభించనుందని, ఆరోగ్య రంగంలో పేదలకు పెద్ద ఊరట కలిగించేలా జీఎస్టీ లో నిర్ణయాలు తీసుకున్నారని , హెల్త్ సెక్టార్ అవసరమయ్యే మందులు, పాలసీలు చాలా చౌక ధరలకే లభించనున్నాయన్నారు. ఇందులో ముఖ్యంగా హెల్త్ , లైఫ్ ఇన్స్యూరెన్స్ పై జీఎస్టీ 18 శాతం నుంచి నిల్ కి తీసుకువచ్చారని , ఇది గొప్ప పరిణామమన్నారు.రైతులకు ఎల్లప్పుడూ అండగా నిలిచేది మోదీ ప్రభుత్వమేనని, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రక నిర్ణయాలు రైతుల ఆదాయం రెట్టింపు అయ్యేలా అనేక సంక్షేమ పథకాల తో లబ్ది చేకూరేలా ఉన్నాయన్నారు. ఇప్పుడు వ్యవసాయ యంత్రాలు, కోత, విత్తనాల పరికరాలు ,ఇవన్నీ 12 శాతం నుంచి 5 శాతం కి తగించిందన్నారు. రైతు ఖర్చులు తగ్గి ఉత్పత్తి పెరిగేలా మోదీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. అలాగేపేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించే మోదీ ప్రభుత్వ సంకల్పం తో ముందుకు కొనసాగుతుందని తెలిపారు. మ్యాప్స్, పుస్తకాలు, నోట్‌బుక్స్, పెన్సిల్స్, ఎరైజర్స్.. ఇటువంటివన్నింటిపై జీఎస్టీ మినహాయింపు లభించిందని తెలిపారు.విద్యార్థులపై భారమయ్యే పన్నులు తగ్గించి, విద్య ఖర్చులు తక్కువ చేశారన్నారు. మధ్యతరగతి కుటుంబాల కలల వాహనాలు ఇప్పుడు మరింత అందుబాటులో ఉండేలా.. సామాన్యుడి కలల వాహనాలు ఇక మరింత తక్కువ ధరకు లభించనున్నాయన్నారు.పెట్రోల్, డీజిల్ హైబ్రిడ్ కార్లపై , త్రిచక్ర వాహనాలు , బైకులు , సరుకు వాహనాలు ల జీఎస్టీ 28 శాతం నుంచి 18 శాతం కు తగ్గించారనన్నారు. ఎలక్ట్రానిక్స్ వస్తువులు పరికరాలుమరింత చౌకగా లభించనున్నాయన్నారు.ఇంటి సదుపాయాలు తక్కువ ధరలో అందేలా మోదీ ప్రభుత్వం జీఎస్టీ లో పెనుమార్పులు మార్పులు చేసిందన్నారు. ప్రాసెస్ రిఫార్మ్స్-ఎం ఎస్ ఎం ఈ కి పెద్ద వరం లాంటిదని , ఆటోమేటిక్ రిజిస్ట్రేషన్ 3 రోజుల్లో జరగనుందని, సులభమైన రీఫండ్ సిస్టమ్, జీరో రేటెడ్ సప్లైలు జరిగి చిన్న వ్యాపారాలు, ఎం ఎస్ ఎం ఈ కి భారీగా ప్రయోజనం జరగనుందన్నారు. మోదీ పాలనలో ధరల భారం నుంచి ఉపశమనం ఉపశమనం లభించి అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారునీతి గల, నిజాయితీ గల మోదీ ప్రభుత్వంలో సామాన్య ప్రజలపై పన్నుల భారం భారీగా తగ్గిందని, వినియోగదారులకు ఉపశమనం కలిగించేలా నిర్ణయాలు తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీకి బిజెపి జిల్లా శాఖ పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా కాంగ్రెస్ పాలనలో భారమైన పన్నులతో ప్రజలు అల్లాడిపోతున్నారని తెలిపారు. అటు తెలంగాణలోనూ, ఇతర కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనూ ప్రజలపై ట్యాక్స్‌లు విపరీతంగా వేస్తున్నారన్నారు. విద్యుత్ చార్జీలు పెంపు, ఇంధన ధరలు పెంపు, మద్యం ధరలు పెంపు, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంపు, బస్సు చార్జీలు పెంపుఇలా అన్నీ సామాన్యుడి జీవితాన్ని మరింత కష్టతరంచేస్తున్నాయన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని, పెట్టుబడులు రావడం లేదనీ, పరిశ్రమలు కుదేలవుతున్నాయనీ, , రైతులు-ఉద్యోగులు నిరాశ చెందుతున్నారనీ ఘాటుగా విమర్శించారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజుగారు జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ తూముల శ్రీనివాస్ జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు పట్టణ మాజీ అధ్యక్షులు గంగిశెట్టిరాజు పట్టణ నాయకులు నల్ల సుమన్ కొల్లిపాక శ్రీనివాస్ ఎండి అజార్ సబ్బని రమేష్ యాంసాని శశిధర్ బోరగాలసారయ్య నరాల రాజశేఖర్ పడారి కొమరయ్య మండల నాయకులు కొండల్ రెడ్డి చైతన్య రెడ్డి మర్రి రవీందర్ చీదురాల శ్రీనివాస్ లక్ష్మి దేవరాజ్ పృథ్వీ ఒడ్నాల చంద్రిక మోతే తిరుపతి పోతులసంజీవ్ , నాంపల్లి సుమన్ కొడిమ్యాల పవన్ గుర్రం సంతోష్ కొలిపాక వెంకటేష్ రాపాక రాజు యాట రాజేష్ గుడిపాటి కొండల్ రెడ్డి ఆవుల సదయ్య భాస్కర్ యాదవ్ సొల్లుసాల్మోహన్ తాళ్లపల్లి దేవేంద్ర గరిగే శివకృష్ణ డోరిఐలయ్య క్యాస వెంకటేష్ నీలం రవీందర్ గంధం అనిల్ తూర్పాటి రాజశేఖర్ తూర్పాటి సురేష్ తూర్పాటి రాజ్ కుమార్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు ఆటగాళ్లు ఆడటంపై ఆందోళన




ఆసియా కప్ 2025 సెప్టెంబర్ 9న ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్ కోసం ఎనిమిది దేశాలు తమ జట్లను ప్రకటించాయి. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో ఈసారి టీమ్ ఇండియా ఆసియా కప్ ఆడనుంది. ఈ టోర్నమెంట్ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది, అయితే ఆసియా కప్‌కు ముందు టీమ్ ఇండియాలో ఉన్న ముగ్గురు ఆటగాళ్లు పెద్ద ఆందోళన కలిగిస్తున్నారు.సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీ భారత్‌కు అనుకూలంగా ఉంది. సూర్యకుమార్ కెప్టెన్సీలో టీమ్ ఇండియా 22 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడగా, 17 మ్యాచ్‌ల్లో గెలిచి, 4 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఒక మ్యాచ్ డ్రాగా ముగిసింది. అయితే, ఈ సమయంలో సూర్యకుమార్ యాదవ్ బ్యాట్‌తో పరుగులు సాధించలేకపోయారు. సూర్యకుమార్ యాదవ్ 22 మ్యాచ్‌ల్లో 26.57 సగటుతో 558 పరుగులు చేశాడు, ఇందులో ఒక సెంచరీ, నాలుగు అర్ధ సెంచరీలు ఉన్నాయి. సూర్యకుమార్ యాదవ్ టీమ్ ఇండియాకు కెప్టెన్‌గా లేనప్పుడు, టీ20 ఇంటర్నేషనల్‌లో అతని గణాంకాలు అద్భుతంగా ఉన్నాయి. సూర్యకుమార్ యాదవ్ 61 మ్యాచ్‌ల్లో 43.40 సగటుతో 2040 పరుగులు చేశాడు. కెప్టెన్సీకి ముందు సూర్య మూడు సెంచరీలు, 17 అర్ధ సెంచరీలు సాధించాడు. టీ20లలో సూర్యకుమార్ యాదవ్ సగటు 43.40 నుంచి 26.57కి తగ్గింది. ఆసియా కప్‌లో జట్టు విజయం సాధించాలంటే సూర్య బ్యాట్‌తోనూ అద్భుతాలు చేయాల్సి ఉంటుంది.రింకూ సింగ్ ఇప్పటివరకు టీమ్ ఇండియా తరపున 33 టీ20 మ్యాచ్‌లు ఆడగా, అందులో 24 సార్లు బ్యాటింగ్ చేసే అవకాశం వచ్చింది.. బ్యాటింగ్ చేస్తూ 11 సార్లు నాటౌట్‌గా నిలిచాడు. రింకూ టీ20 ఇంటర్నేషనల్ క్రికెట్‌లో ఇప్పటివరకు 42 సగటుతో 546 పరుగులు చేశాడు. కానీ రింకూ సింగ్ గత రెండు సిరీస్‌లలో పెద్దగా రాణించలేదు. దక్షిణాఫ్రికాతో జరిగిన నాలుగు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో రింకూకు రెండు మ్యాచ్‌ల్లో బ్యాటింగ్ చేసే అవకాశం లభించింది, అయితే రింకూ ఈ రెండు మ్యాచ్‌ల్లో కేవలం 17 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఆ తర్వాత ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో రింకూ రెండు మ్యాచ్‌ల్లో 39 పరుగులు చేశాడు. రింకూ బ్యాట్‌తో ఇప్పుడు ఉత్తరప్రదేశ్ టీ20 లీగ్ లో పరుగులు చేశాడు, అయితే ఇప్పుడు ఆసియా కప్‌లో ఈ ఆటగాడి ఫామ్‌పై అందరి దృష్టి ఉంది. సంజు శామ్సన్ కేరళ క్రికెట్ లీగ్ లో మంచి ఫామ్‌లో కనిపించాడు. సంజు టీ20లలో భారత్ తరపున ఓపెనింగ్ చేస్తున్నాడు, అయితే ఇప్పుడు ఆసియా కప్ కోసం టీ20 జట్టులోకి శుభ్‌మన్ గిల్ ఎంట్రీ ఇచ్చాడు. గిల్ ప్లేయింగ్ ఎలెవన్ లో భాగం కావచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో సంజు సామ్సన్ జట్టులో స్థానం సంపాదించడం కష్టం. కానీ శామ్సన్‌ను మిడిల్ ఆర్డర్‌లో జట్టులో చేర్చుకోవచ్చు.

# ఇంగ్లాండ్‌లో దక్షిణాఫ్రికా తొలి వన్డే సిరీస్ విజయం

**• 27 సంవత్సరాల తర్వాత తొలిసారిగా గెలుపు**

దక్షిణాఫ్రికా జట్టు ఇంగ్లాండ్ గడ్డపై చరిత్ర సృష్టించింది. 27 సంవత్సరాలలో తొలిసారిగా, దక్షిణాఫ్రికా ఇంగ్లాండ్ గడ్డపై వన్డే సిరీస్‌ను గెలుచుకుంది. టెంబా బావుమా కెప్టెన్సీలో దక్షిణాఫ్రికా జట్టు ఈ గొప్ప ఘనతను సాధించింది. లార్డ్స్‌లోని చారిత్రాత్మక మైదానంలో జరిగిన రెండవ వన్డే మ్యాచ్‌లో, దక్షిణాఫ్రికా ఇంగ్లాండ్‌ను 5 పరుగుల తేడాతో ఓడించి ఉత్కంఠభరితమైన విజయాన్ని నమోదు చేసింది. దీంతో, దక్షిణాఫ్రికా మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో ఉంది. లీడ్స్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన మొదటి వన్డే మ్యాచ్‌ను దక్షిణాఫ్రికా 7 వికెట్ల తేడాతో గెలుచుకుంది.1998 తర్వాత ఇంగ్లాండ్‌లో దక్షిణాఫ్రికా సాధించిన తొలి వన్డే సిరీస్ విజయం ఇది. 27 సంవత్సరాల తర్వాత తొలిసారిగా ఇంగ్లాండ్ గడ్డపై దక్షిణాఫ్రికా ద్వైపాక్షిక వన్డే సిరీస్‌ను గెలుచుకోవడానికి నాయకత్వం వహించిన కెప్టెన్‌గా టెంబా బావుమా ఇప్పుడు నిలిచాడు. దక్షిణాఫ్రికా చివరిసారిగా 1998లో ఆడమ్ హోలియోకే జట్టును 2-1 తేడాతో ఓడించి ఇంగ్లాండ్‌లో వన్డే సిరీస్‌ను గెలుచుకుంది. ఈ ప్రస్తుత విజయానికి ముందు ఆ జట్టు 2008, 2012, 2017, 2022లో ఇంగ్లాండ్ చేతిలో నాలుగు వన్డే సిరీస్‌లను కోల్పోయారు.మే 1998లో ఇంగ్లాండ్ గడ్డపై జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను ఇంగ్లాండ్ 2-



1 తేడాతో గెలుచుకుంది. ఆ సిరీస్‌లోని మొదటి రెండు మ్యాచ్‌లను దక్షిణాఫ్రికా గెలుచుకుంది. ఆ తర్వాత చివరి మ్యాచ్‌ను ఏడు వికెట్ల తేడాతో గెలుచుకోవడం ద్వారా ఇంగ్లాండ్ తన గౌరవాన్ని కాపాడుకుంది. ఇంగ్లాండ్ జట్టు మరోసారి దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌ను తన సొంత మైదానంలో కోల్పోయింది. ఇప్పుడు సిరీస్‌లోని మూడవ మ్యాచ్‌ను గెలవడం ద్వారా తన గౌరవాన్ని కాపాడుకునే అవకాశం ఉంది. సిరీస్‌లోని చివరి మ్యాచ్ సెప్టెంబర్ 7న సౌతాంప్టన్‌లో జరుగుతుంది.గురువారం రాత్రి లండన్‌లో ముగిసిన రెండో వన్డే మ్యాచ్ గురించి మాట్లాడుకుంటే, టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు వచ్చిన దక్షిణాఫ్రికా జట్టు 8 వికెట్ల నష్టానికి 330 పరుగులు చేసింది. ఐడెన్ మార్క్రామ్, ర్యాన్ రికెల్టన్ జట్టుకు గొప్ప ఆరంభాన్ని ఇచ్చారు. ఇద్దరు బ్యాట్స్‌మెన్‌ల మధ్య 13.1 ఓవర్లలో 73 పరుగుల భాగస్వామ్యం ఉంది. రికెల్టన్ 33 బంతుల్లో 35 పరుగులు చేసి పెవిలియన్‌కు తిరిగి వచ్చాడు. మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన కెప్టెన్ టెంబా బావుమా కేవలం నాలుగు పరుగులు చేసి ఔటయ్యాడు. ఐడెన్ మార్క్రామ్ 64 బంతుల్లో ఒక సిక్స్, ఆరు ఫోర్ల సహాయంతో 49 పరుగులు చేశాడు. గొప్ప ఆరంభం ఉన్నప్పటికీ, దక్షిణాఫ్రికా జట్టు 19 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 93 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఇక్కడి నుంచి మాథ్యూ బ్రీట్జ్కే ట్రిస్టన్ స్టబ్స్‌తో కలిసి నాల్గవ వికెట్‌కు 147 పరుగుల భాగస్వామ్యం ద్వారా జట్టును బలమైన స్థితిలో ఉంచాడు. బ్రీట్జ్కే 77 బంతుల్లో 85 పరుగులు చేసి ఔట్ అయ్యాడు. అతని ఇన్నింగ్స్‌లో మూడు సిక్సర్లు, ఏడు ఫోర్లు ఉన్నాయి. దీంతో పాటు, స్టబ్స్ 58 పరుగులు సాధించగా, డెవాల్డ్ బ్రెవిస్ 42 పరుగులు జట్టు ఖాతాలోకి చేర్చాడు. ఇంగ్లాండ్ తరపున జోఫ్రా ఆర్చర్ అత్యధికంగా నాలుగు వికెట్లు పడగొట్టగా, ఆదిల్ రషీద్ రెండు విజయాలు సాధించాడు. వీటితో పాటు, జాకబ్ బెథెల్ ఒక వికెట్ తీశాడు. దీనికి ప్రతిస్పందనగా, ఇంగ్లాండ్ జట్టు నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 325 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆతిథ్య జట్టు తరపున జోస్ బట్లర్, జో రూట్ 61-61 పరుగులు సాధించగా, జాకబ్ బెథెల్ 58 పరుగులు చేసి ఇంగ్లాండ్‌ను గెలిపించలేకపోయాడు. దక్షిణాఫ్రికా తరపున నాండ్రే బర్గర్ మూడు వికెట్లు పడగొట్టాడు. కేశవ్ మహారాజ్ రెండు విజయాలు సాధించాడు.

# పాకిస్తాన్ ఓపెనర్ ఫఖర్ జమాన్ భీకర ప్రదర్శన




ఆసియా కప్‌లో సల్మాన్ అఘా నేతృత్వంలోని పాకిస్తాన్ జట్టు సెప్టెంబర్ 12న ఓమన్‌తో తన ప్రచారాన్ని ప్రారంభిస్తుంది. ఆ తర్వాత భారత్‌తో తలపడనుంది. ఈ టోర్నమెంట్ ప్రారంభానికి ముందు, ఒక పాకిస్తాన్ బ్యాటర్ ప్రమాదకరమైన ఫామ్‌ను సాధించాడు. ఈ తుఫాన్ బ్యాటర్ ఇటీవల యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో తన తుఫాను బ్యాటింగ్‌తో సంచలనం సృష్టించాడు. 175 స్ట్రైక్ రేట్‌తో బౌలర్లను ఓడించడమే కాకుండా, ఒకే ఓవర్‌లో 5 ఫోర్లు కొట్టడం ద్వారా ప్రదర్శనను కూడా దోచుకున్నాడు.నిజానికి ఈ బ్యాట్స్‌మన్ పాకిస్తాన్ ఓపెనర్ ఫఖర్ జమాన్. యూఏఈలో ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, యూఏఈ మధ్య జరుగుతున్న టీ20 అంతర్జాతీయ ట్రై సిరీస్‌లో 5వ మ్యాచ్‌లో ఫఖర్ జమాన్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. మూడవ స్థానంలో బ్యాటింగ్ చేసిన ఫఖర్ జమాన్ 44 బంతుల్లో 77 పరుగులు చేశాడు. ఈ పాకిస్తాన్ ఓపెనర్ 175 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. ఇందులో 10 ఫోర్లు, 2 సిక్సర్లు ఉన్నాయి. గొప్ప విషయం ఏమిటంటే ఇన్నింగ్స్ చివరి వరకు, ఏ యూఏఈ బౌలర్ కూడా అతన్ని అవుట్ చేయలేకపోయాడు.ఫఖర్ జమాన్ ఒక బౌలర్‌ను వెంబడించి తన ఓవర్‌లో వరుసగా ఫోర్లు కొట్టాడు. నిజానికి, ఇది మొదటి ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో ముహమ్మద్ జావద్ ఉల్లా బౌలింగ్ చేస్తున్నప్పుడు జరిగింది. ఫఖర్ జమాన్ మొదటి బంతికి రెండు పరుగులు చేశాడు. ఆ తర్వాత, అతను వరుసగా 5 బంతుల్లో 5 ఫోర్లు కొట్టాడు. ఈ విధంగా, అతను ఈ చివరి ఓవర్‌లో 22 పరుగులు చేశాడు. దీని ఆధారంగా, పాకిస్తాన్ 5 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసి మ్యాచ్‌ను 31 పరుగుల తేడాతో గెలుచుకుంది. ఫఖర్ జమాన్ ఈ ఫామ్‌లో ఉండటం ఆసియా కప్ పరంగా పాకిస్తాన్‌కు శుభవార్త.ఆసియా కప్‌నకు పాకిస్తాన్ జట్టు: సల్మాన్ అఘా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, ఫహీమ్ అష్రఫ్, ఫఖర్ జమాన్, హరీస్ రవూఫ్, హసన్ అలీ, హసన్ నవాజ్, హుస్సేన్ తలాత్, ఖుష్దిల్ షా, మహ్మద్ హారీస్ (వికెట్ కీపర్), మహ్మద్ నవాజ్, మహ్మద్ షాహఫ్‌జాబ్, సలీమ్‌జాదా ఫర్హాన్, మహ్మద్ షాహఫ్జా ఫర్హాన్, సలీం సుఫియాన్ ముఖీమ్.

# చరిత్ర సృష్టించిన సబలెంకా

## ఫైనల్‌కు దూసుకెళ్లిన అరీనా సబలెంకా



ప్రతిష్టాత్మక టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ యూఎస్ ఓపెన్‌లో టాప్ సీడ్ బెలారస్ బ్యూటీ అరీనా సబలెంకా ఫైనల్‌కు దూసుకెళ్లింది. భారత కాలమానం ప్రకారం శుక్రవారం తెల్లవారు జామున జరిగిన మహిళల సింగిల్స్ తొలి సెమీఫైనల్లో టాప్ సీడ్ అరీనా సబలెంకా 4-6, 6-3, 6-4 తేడాతో నాలుగో సీడ్ జెస్సికా పెగులాను ఓడించింది. ఈ గెలుపుతో వరుసగా మూడు సార్లు యూఎస్ ఓపెన్ ఫైనల్ చేరిన ప్లేయర్‌గా సబలెంకా రికార్డ్ నమోదు చేసింది. 2023, 2024తో పాటు తాజా ఎడిషన్‌లోనూ సబలెంకా ఫైనల్ చేరింది. గతేడాది జరిగిన ఫైనల్లోనూ పెగులాను సబలెంకా చిత్తు చేసింది. మరోసారి పెగులాపై పై చేయి సాధించింది. ఫైనల్లో విజయం సాధిస్తే యూఎస్ ఓపెన్‌లో హ్యాట్రిక్ టైటిల్స్ గెలిచిన రెండో ప్లేయర్‌గా నిలుస్తుంది. 2012-2014 మధ్య అమెరికా స్టార్ సెరెనా విలియమ్స్ వరుసగా మూడు టైటిళ్లు గెలిచింది.పెగులాతో 2 గంటల 40 నిమిషాల పాటు సాగిన మ్యాచ్‌లో సబలెంకా తొలి సెట్‌ను కోల్పోయింది. ఈ సెట్‌లో సబలెంకా అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకుంది. రెండో సెట్‌లో పుంజుకున్న ఈ వరల్డ్ నెంబర్ 1 ప్లేయర్..తనకే సాధ్యమైన పవర్‌ఫుల్ గేమ్‌తో పెగులాను ఒత్తిడిలోకి నెట్టింది. చివరి వరకు ఆధిక్యం కాపాడుకొని సెట్‌ను సొంతం చేసుకుంది. ఆఖరి సెట్‌లో బ్రేక్ పాయింట్స్ సాధించిన సబలెంకా సునాయస విజయాన్నందుకొని ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఈ మ్యాచ్‌లో సబలెంకా 8 ఏస్‌లతో పాటు 43 విన్నర్లు కొట్టగా.. నాలుగు డబుల్ ఫాల్ట్స్ చేసింది. 7 బ్రేక్ పాయింట్స్ అవకాశాలు రాగా.. మూడింటిని ఖాతాలో వేసుకుంది. మరోవైపు పెగులా 3 ఏస్‌లతో పాటు 21 విన్నర్లు కొట్టింది. 4 డబుల్ ఫాల్ట్స్‌తో పాటు 32 అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకుంది. 7 బ్రేక్ పాయింట్స్ అవకాశాల్లో రెండింటిని మాత్రమే సొంతం చేసుకుంది. సబలెంకా మొత్తం 90 పాయింట్స్ రాబట్టగా.. పెగులా 88 పాయింట్స్‌కే పరిమితమైంది. సబలెంకా 16 గేమ్స్ గెలిస్తే.. పెగులా 13 గేమ్స్ గెలిచింది. ఆదివారం జరిగే ఫైనల్లో సబలెంకా.. అమెరికా స్టార్ అమాండా అనిసిమోవాతో తలపడనుంది.

# ప్రపంచకప్ 2027 నుంచి ఇంగ్లండ్ ఔట్..?



ఒకప్పుడు వన్డే క్రికెట్‌లో తిరుగులేని ఆధిపత్యం చూపించిన ఇంగ్లండ్ జట్టు ఇప్పుడు కష్టాల్లో పడింది. 2019లో వన్డే ప్రపంచకప్ గెలిచి చరిత్ర సృష్టించిన ఇంగ్లండ్, 2027లో జరగబోయే ప్రపంచకప్‌కు నేరుగా అర్హత సాధించలేని ప్రమాదంలో చిక్కుకుంది. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో దారుణంగా పడిపోవడమే దీనికి ప్రధాన కారణం.2023లో జరిగిన వన్డే ప్రపంచకప్‌లో ఇంగ్లండ్ ప్రదర్శన అందరినీ నిరాశపరిచింది. ఆ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ఇంగ్లండ్, లీగ్ దశలోనే నిష్క్రమించింది. ఆ తర్వాత కూడా వన్డే క్రికెట్‌లో చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేకపోయింది. దీని ఫలితంగా ఐసీసీ వార్షిక వన్డే ర్యాంకింగ్స్‌లో ఆ జట్టు ఎనిమిదో స్థానానికి పడిపోయింది. 2027 ప్రపంచకప్ ఆతిథ్య దేశాలైన దక్షిణాఫ్రికా, జింబాబ్వే ఆటోమేటిక్‌గా అర్హత సాధిస్తాయి. వాటితో పాటు ఐసీసీ ర్యాంకింగ్స్‌లో టాప్-8లో నిలిచిన జట్లు నేరుగా క్వాలిఫై అవుతాయి. ప్రస్తుతం ఇంగ్లండ్ ఎనిమిదో స్థానంలో ఉన్నప్పటికీ, జింబాబ్వే, దక్షిణాఫ్రికాకు ఆతిథ్యం హోదాలో స్థానం కల్పిస్తే, ఇంగ్లండ్ తొమ్మిదో స్థానానికి పడిపోతుంది. దీంతో నేరుగా ప్రపంచకప్‌కు అర్హత లభించదు.ఇంగ్లండ్ ఆటగాళ్లు టెస్టు, టీ20 ఫార్మాట్‌లకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నారని, వన్డే క్రికెట్‌పై దృష్టి పెట్టడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. గత ఒక సంవత్సరంలో ఇంగ్లండ్ కేవలం మూడు వన్డేలు మాత్రమే గెలిచి, పేలవమైన గెలుపు/ఓటమి నిష్పత్తిని నమోదు చేసుకుంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, ఇంగ్లండ్ 2027 ప్రపంచకప్‌లో చోటు కోసం క్వాలిఫయర్స్ ఆడాల్సి వస్తుంది.ప్రపంచ క్రికెట్‌లో ఒకప్పుడు నెంబర్ వన్ జట్టుగా వెలిగిన ఇంగ్లండ్ ఇప్పుడు ఎదుర్కొంటున్న ఈ సంక్షోభం, అభిమానులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. జట్టు యాజమాన్యం తక్షణమే చర్యలు తీసుకుని, ఆటగాళ్లలో వన్డే క్రికెట్‌పై ఆసక్తి పెంచడం అవసరం.

# రుతురాజ్ గైక్వాడ్ అద్భుతమైన ఇన్నింగ్స్



భారత క్రికెట్ జట్టులో చోటు సంపాదించడానికి చాలా మంది ఆటగాళ్ళు తరచుగా ఇబ్బంది పడుతుంటారు. జట్టులో చోటు సంపాదించాలంటే, ఆటగాళ్ళు దేశీయ, ఐపీఎల్‌లో సత్తా చాటాల్సి ఉంటుంది. తద్వారా వారు భారత జట్టులో చోటు సంపాదించగలరు. ఇంతలో, ఓ ఆటగాడు దులీప్ ట్రోఫీ 2025లో తన అద్భుతమైన ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నాడు. దేశీయ క్రికెట్‌లో నిలకడగా రాణించినప్పటికీ, ఈ ఆటగాడు భారత జట్టులో చోటు సంపాదించలేకపోతున్నాడు. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రౌండ్‌లో జరుగుతున్న 2025 దులీప్ ట్రోఫీ రెండవ సెమీఫైనల్లో వెస్ట్ జోన్ బ్యాట్స్‌మన్, చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఈ ఇన్నింగ్స్‌తో అతను వెస్ట్ జోన్ జట్టును క్లిష్ట పరిస్థితి నుంచి తిరిగి తీసుకువచ్చి బలమైన స్థితికి తీసుకువచ్చాడు. అతని ఇన్నింగ్స్ వెస్ట్ జోన్ జట్టును క్లిష్ట పరిస్థితి నుంచి రక్షించి బలమైన స్థితిలో ఉంచడానికి పనిచేసింది. ఈ సమయంలో రుతురాజ్ గైక్వాడ్ బౌండరీల వర్షం కురిపించాడు. కానీ, చివరికి అతనికి మ్యాచ్ మధ్యలో ఊహించని సంఘటన చోటు చేసుకోవడంతో అతని హృదయాన్ని ముక్కలు చేసేసింది.దులీప్ ట్రోఫీ సెమీ-ఫైనల్ మ్యాచ్‌లో, వెస్ట్ జోన్ టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకుంది. అయితే, జట్టుకు చాలా చెడ్డ ఆరంభం లభించింది. ఓపెనర్లు త్వరగా పెవిలియన్‌కు తిరిగి వచ్చారు. జట్టు స్కోరు రెండు వికెట్లు కోల్పోయి 10 పరుగులు మాత్రమే అయింది. జట్టు ఇబ్బందుల్లో ఉన్నట్లు కనిపించింది. ఇటువంటి పరిస్థితిలో, రుతురాజ్ గైక్వాడ్ క్రీజులోకి అడుగుపెట్టి తన బాధ్యతను చాలా చక్కగా నిర్వర్తించాడు. అతను మొదట వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ ఆర్య దేశాయ్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను నిర్వహించాడు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 82 పరుగుల ముఖ్యమైన భాగస్వామ్యం నెలకొల్పారు. దేశాయ్ 40 పరుగులు అందించగా, గైక్వాడ్ నిరంతరం పరుగులు చేస్తూ ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు. ఆ తర్వాత, గైక్వాడ్‌కు శ్రేయాస్ అయ్యర్ మద్దతు లభించింది. అయితే, అయ్యర్ ఎక్కువ ఇన్నింగ్స్ ఆడలేకపోయాడు. 28 బంతుల్లో 25 పరుగులు చేసిన తర్వాత అవుట్ అయ్యాడు. కానీ ఈలోగా, గైక్వాడ్ పరుగులు సాధించే వేగాన్ని కొనసాగించి తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు.



# పాలక్ అంద చందాలకు పరేషాన్

: ప్రముఖ టీవీ నటి శ్వేతా తివారీ నటవారసురాలు పాలక్ తివారీ పరిచయం అవసరం లేదు. సైఫ్ అలీఖాన్ నటవారసుడు ఇబ్రహీం అలీఖాన్ గాళ్ ఫ్రెండ్ గా ఈ అమ్మడి పేరు ఇటీవల ఎక్కువగా వార్తల్లో నిలిచింది. పాలక్ బిజ్లీ బిజ్లీ అనే మ్యూజిక్ వీడియోతో వెలుగులోకి వచ్చింది. అటుపై సల్మాన్ ఖాన్‌తో కలిసి %-%కిస్ కా భాయ్ కిసీ కి జాన్%-% (2023) చిత్రంతో తెరంగేట్రం చేసింది. హారర్ థ్రిల్లర్ చిత్రం %-%ద భూత్నీ%-% (2025), రోమియో %ఎ%3లలో కూడా నటించింది. స్టార్ కిడ్ అయినా పాలక్ తనకు తానుగా సినీ రంగంలో ఎదిగేందుకు ప్రయత్నిస్తున్నానని చెప్పింది. సుహానా ఖాన్, అనన్య పాండే వంటి సహనటీమణులతో పోలుస్తూ నేపో కిడ్ అనే ట్యాగ్ ని మోయాల్సి వస్తున్నా, తాను స్వయంకృషితో ఎదగాలనే పట్టుదలను కనబరుస్తోంది. కానీ ఇప్పటికీ పాలక్ ఆరంభ కష్టాలను ఎదుర్కొంటోంది. అయితే పాలక్ పేరు ఇటీవల ఇబ్రహీంతో డేటింగ్ వ్యవహారంపై ఎక్కువగా ప్రచారంలోకి రావడంతో తన తండ్రి (తల్లి నుంచి విడిపోయారు) రాజా చౌదరి కుమార్తెకు సూచిస్తూ.. డేటింగుల కంటే నటన, హార్డ్ వర్క్‌పై దృష్టి సారించాలని అన్నారు. మరోవైపు పాలక్ ఇతర నటీమణులతో పోటీపడుతూ సోషల్ మీడియా ల్లో వరుస ఫోటోషూట్లను షేర్ చేస్తోంది. తాజాగా పాలక్ షేర్ చేసిన ఓ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో హాట్ టాపిగ్గా మారింది. పాలక్ అందమైన నియాన్ గ్రీన్ ఫ్రాక్ లో ముచ్చటగా కనిపిస్తోంది. ఇది జీక్యూ ఇండియా కోసం ఫోటోషూట్ అంటూ పాలక్ వెల్లడించింది. దీనిలో హాఫ్ షోల్డర్ డ్రెస్ లో పాలక్ అందచందాల ఎలివేషన్ ప్రధానంగా హైలైట్ అయింది. అయితే ఇటీవలి వరుస ఫోటోషూట్లను పరిశీలిస్తే, పాలక్ పూర్తిగా నటనా కెరీర్ కంటే ఫోటోషూట్లపైనే ఫోకస్ చేస్తోందనే విమర్శలు కూడా వస్తున్నాయి. అయితే అన్నిటికీ చెక్ పెట్టే ఒక గ్రేట్ ఛాన్స్ కోసం పాలక్ ఎదురు చూస్తోంది. ఈ భామ కెమెరా ఎదుట అడుగుపెట్టడానికి ముందే యాంటిమ్: ది ఫైనల్ ట్రూత్‌లో అసిస్టెంట్ డైరెక్టర్‌గా కూడా పనిచేసింది. మునుముందు నటిగా పెద్ద స్థానం కోసం ప్రయత్నిస్తోంది. దానికి పరిస్థితులు సహకరించాల్సి ఉంది. తన జాతకాన్ని మార్చే ఆ ఒక్క ఛాన్స్ కోసమే ఈ వెయిటింగ్.




# ఆ పాటల కు రికార్డుల మోత ఖాయమట

మెగాస్టార్ చిరంజీవి ఏడు పదుల వయసులో కూడా కుర్ర హీరోలకు సమానంగా వరుస సినిమాలను లైన్ లో పెట్టి చాలా బిజీగా ఉన్నారు. ఆల్రెడీ విశ్వంభర షూటింగ్ ను పూర్తి చేసిన చిరు, ప్రస్తుతం అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. మన శంకరవరప్రసాద్ గారు టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాపై అందరికీ మంచి అంచనాలున్నాయి. టైటిల్ గ్లింప్స్ కు అదిరిపోయే రెస్పాన్స్ ఆ అంచనాలకు తగ్గట్టే అనిల్ ఈ సినిమాను తెరకెక్కిస్తుండగా, రీసెంట్ గా చిరూ బర్త్ డే సందర్భంగా మూవీ నుంచి రిలీజైన టైటిల్ గ్లింప్స్ అందరినీ ఎంతో ఆకట్టుకుంది. అనిల్ ఈ సినిమాను శరవేగంగా పూర్తి చేస్తుండగా, తాజాగా చిత్ర యూనిట్ మన శంకరవరప్రసాద్ గారుకి సంబంధించిన అప్డేట్ ను షేర్ చేస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ ను చేసింది. పండక్కి విజువల్ ట్రీట్ గ్యారెంటీ ఆల్రెడీ కేరళలో షూటింగ్ జరుపుకున్న ఈ మూవీ ఇప్పుడు కొత్త షెడ్యూల్ కు రెడీ అయింది. సెప్టెంబర్ 5 నుంచి 19 వరకు ఈ షెడ్యూల్ షూటింగ్ జరగనుందని, ఈ షెడ్యూల్ లో రెండు సాంగ్స్ ను షూట్ చేయనున్నారని, ఈ రెండు పాటలూ రికార్డుల పరంగా మోత మోగించడం ఖాయమని, 2026 సంక్రాంతికి మెగా ఫ్యాన్స్ కు విజువల్ ట్రీట్ తో పాటూ ఫుల్ మీల్స్ ఖాయమని టీమ్ పేర్కొంది. నెక్స్ట్ సమ్మర్ లో విశ్వంభర న్ అక్టోబర్ 5 నుంచి మొదలయ్యే షెడ్యూల్ లో వెంకటేష్ కూడా జాయిన్ కానున్నారని రీసెంట్ గా నిర్మాతల్లో ఒకరైన సాహు గారపాటి తెలిపారు. దీంతో పాటూ చిరూ నుంచి నెక్స్ట్ ఇయర్ విశ్వంభర కూడా రిలీజ్ కానుంది. బింబిసార డైరెక్టర్ వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సోషియో ఫాంటసీ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉండగా, నెక్స్ట్ ఇయర్ సమ్మర్ కు విశ్వంభరను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తానని చిరూ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ రెండు సినిమాల తర్వాత చిరంజీవి బాబీ దర్శకత్వంలో ఓ సినిమాను, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో మరో సినిమాను లైన్ లో పెట్టారు.

# 'అత్తరు సాయిబు'గా మంచు వారసుడు!

ఏడేళ్ల తర్వాత మంచు వారసుడు మనోజ్ కెరీర్ మళ్లీ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతుంది. వ్యక్తిగత కారణా లుగా ఇంతకాలం ఇండస్ట్రీకి దూరంగా ఉన్న మనోజ్ మళ్లీ గత వైభవాన్ని అందుకునే ప్రయత్నాలు చేస్తున్నాడు. ఇప్పటికే భైరవం సినిమాతో కంబ్యాక్ అయ్యాడు. ఫలితం సంగతి పక్కన బెడితే? మంచు వారబ్బాయి మళ్లీ వచ్చాడు? అన్న ఆనందాన్ని ఇండస్ట్రీకి కలిగించాడు. త్వరలో మిరాయ్ అనే పాన్ ఇండియా సినిమాతో అలరించడానికి రెడీ అవుతున్నాడు. తేజ సజ్జా హీరోగా నటించిన చిత్రంలో మనోజ్ విలన్ గా నటిస్తున్నాడు. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ప్రత్యేకించి మనోజ్ కూడా మంచి కంబ్యాక్ చిత్రంగా నిలుస్తుందని ఆశిస్తున్నాడు. ఈ విజయంతో తెలుగు ప్రేక్షకుల్లో మళ్లీ తలలో నాలుకలా మారుతాడని భావిస్తున్నాడు. అలాగే తానే హీరోగా వాట్ ద ఫిష్ అనే మరో చిత్రం కూడా చేస్తున్నాడు. వాస్తవానికి ఈ సినిమా ఇప్పటికే రిలీజ్ అవ్వాలి. కానీ షూటింగ్ డిలే కారణంగా ఇంకా సెట్స్ లోనే ఉంది. ఏదీ ఏమైనా ఏదాది ముగింపుకల్లా ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే అవకాశం ఉంది. ఈ రెండు గాక డేవిడ్ రెడ్డి%-, -%రక్షక్ అనే మరో రెండు చిత్రాలు కూడా కమిట్ అయినట్లు తెలుస్తోంది. వీటితో పాటు అత్తరు సాయిబు అనే మరో చిత్రం కూడా రెడీ అవుతుందని తాజాగా మనోజ్ తెలిపాడు. అత్తరు సాయిబు అన్నది క్యాచీ టైటిల్. తెలుగింట ఈ పేరు ఎంతో ఫేమస్. అత్తరు సాయిబు పాట ఎంత ఫేమస్ అన్నది చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటికీ ఆ పాట చాలా చోట్ల మార్మోగుతూనే ఉంటుంది. సరిగ్గా ఆ ఫేమస్ సాంగ్ నే మనోజ్ తన సినిమా టైటిల్ గా ఫిక్స్ చేయడం విశేషం. ఇలాంటి టైటిల్ తో సినిమా జనాల్లోకి సులభంగా వెళ్తుంది.





# కూతురి కోసం నవ్వుకునే చిత్రాలు : అలియా

బాలీవుడ్ హీరోయిన్ అలియా భట్ తన కెరీర్ విషయంలో ఓ ఆసక్తికరమైన నిర్ణయం తీసుకున్నారు. ఒకవైపు నటిగా బిజీగా ఉంటూనే, కుటుంబానికి కూడా అంతే ప్రాధాన్యత ఇచ్చే ఆమె, తన గారాల పట్టి రాహా కోసమే ఈ మార్పు చేసుకోబోతున్నట్లు వెల్లడించారు. భవిష్యత్తులో తాను నటించే సినిమాల జోనర్‌ను పూర్తిగా మార్చనున్నట్లు స్పష్టం చేశారు.ఇప్పటివరకు 'గంగూబాయి కతియావాడి', 'రాజీ' వంటి సీరియస్ చిత్రాలతో నటిగా ఎన్నో ప్రశంసలు అందుకున్న అలియా, ఇకపై తేలికపాటి కామెడీ కథలను ఎంచుకోవాలని భావిస్తున్నట్లు తెలిపారు. దీనికి ప్రధాన కారణం తన కుమార్తె రాహా అని ఆమె పేర్కొన్నారు. "ఇప్పటివరకు నా కూతురు రాహా చూసి ఆనందించే ఒక్క సినిమా కూడా నేను చేయలేదు. అందుకే భవిష్యత్తులో తను చూసి నవ్వుకునేలాంటి ఒక సినిమా ప్రపంచాన్ని సృష్టించాలనుకుంటున్నా.

# ఇకపై స్మార్ట్ స్క్రీన్ థియేటర్లు



సినిమాకి వెళ్లడం అంటే సింగిల్ స్క్రీన్ థియేటర్ లేదా మల్టీప్లెక్స్ స్క్రీన్ ని ఎంపిక చేసుకోవడం. కానీ ఈ రెండు రకాల వీక్షణ మాత్రమే కాదు. ఇకపై మూడో విధానం అమల్లోకి రానుంది. పివిఆర్ ఐనాక్స్ కొత్తగా స్మార్ట్ స్క్రీన్ సినిమాను ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. ఆ మేరకు తాజా ఇంటర్వ్యూలో పివిఆర్ ఐనాక్స్ గ్రోత్ %ఒ% ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోద్ అరోరా మాట్లాడుతూ, కంపెనీ తన స్మార్ట్ స్క్రీన్ సినిమా ఇనిషియేటివ్‌ను ప్రారంభించడానికి సిద్ధంగా ఉందని, ఈ ఫార్మాట్ టైర్-2 , టైర్-3 పట్టణాలకు క్వాలిటీ ఉన్న సినిమాను తీసుకురావడానికి రూపొందించినది అని తెలిపారు. నేటి సగటు మల్టీప్లెక్స్ టికెట్ ధర రూ. 254 స్థాయిలో ఉంది. దాదాపు 30-35 శాతం తక్కువ ధరకు స్మార్ట్ స్క్రీన్ సినిమా వీక్షణకు అవకాశం కల్పించాలనేది ప్లాన్. భారతదేశంలో సంవత్సరానికి 1,200 కంటే ఎక్కువ సినిమాలు తీస్తున్నారు. కానీ విడుదలకు సరిపడినన్ని స్క్రీన్ లు లేవ్. తగినంత స్క్రీన్లు లేనందున ప్రపంచ బాక్సాఫీస్ ఆదాయంలో ఇప్పటికీ ఏనిమిదవ స్థానంలో ఉంది. స్మార్ట్ స్క్రీన్‌లతో థియేట్రికల్ ఆదాయం భారీగా పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. మల్టీప్లెక్స్ లను తట్టుకోలేని ఆడియెన్ కోసం సినిమాను తీసుకురావడానికి అనుమతిస్తాయి! అని అన్నారు.